ఈనాడు విశాఖపట్నం

సిటీ | శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్


చిన్నారి బృందం అండమాన్‌లో సాహసాలు 2





కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటి చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనోప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి





మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

ఈనాడు విశాఖపట్నం

సిటీ శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

ఉసురు తీసిన వ్యసనాలు

- భార్యాపిల్లలతో కలిసి ఆత్మహత్య
- మృతుడు రాజేశ్వరరెడ్డి కనిగిరి వాసి



న్యూస్‌టుడే, ఆరిలోవ, కనిగిరి

రాజేశ్వర రెడ్డి, సౌమ్య (పాత చిత్రం)

అన్న కూతురినే కిడ్నాప్ చేసిన చరిత్ర అతడిది

ఆర్థిక ఇబ్బందులతో విషాదాంతం

పిల్లల్ని చంపేశాను... మేమూ చచ్చిపోతున్నాం! వివరాలు 4లో

ఉన్నత కుటుంబం... తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు... అన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు... ఆర్థికంగా కూడా ఫర్వాలేని స్థితి. ఇన్ని అనుకూలతలు ఉన్న ఆ కుటుంబంలో చిన్నకొడుకు దారి తప్పాడు. చెడువ్యసనాలకు లోనై జీవితాన్ని గుల్ల చేసుకున్నాడు. చివరకు భార్యాపిల్లలతో సహా విశాఖలో బలవన్మరణం చెందాడు. ఆరిలోవ ప్రాంతంలో నివసిస్తున్న దేవిరెడ్డి రాజేశ్వరరెడ్డి గురువారం రాత్రి భార్యతో సహా ఉరి వేసుకుని మృతి చెందాడు. అంతకుముందే తన పిల్లలిద్దరికీ విషమిచ్చి చంపినట్లు స్పష్టమవుతోంది. రాజేశ్వర రెడ్డి స్వస్థలం ...మిగతా 4లో



అన్న కుమార్తెను కిడ్నాప్ చేసిన సమయంలో పోలీసుల అదుపులో రాజేశ్వరరెడ్డి (మధ్యలో వ్యక్తి)

ముఖ్యమంత్రికి...

ఘన స్వాగతం



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు స్వాగతం పలుకుతున్న పోర్టు ట్రస్ట్ ఛైర్మన్ కృష్ణబాబు

వివరాలు 4లో



దయ లేని విధి

ఇరవై రెండేళ్ల కుర్రాడు.. బంధువులమ్మాయిని ఇష్టపడ్డాడు. ఇంట్లో వాళ్లని ఒప్పించాడు.

గత డిసెంబరు 7న ఆమెను ఎంతో ఆనందంగా ప్రేమ వివాహం చేసుకున్నాడు..

ఇంతలో విధి అడ్డం తిరిగింది. బుధవారం రాత్రి అతడిని రహదారి ప్రమాద రూపంలో వెంట తీసుకెళ్లిపోయింది. ఓ నవ వధువుని ఒంటరి చేసేసింది..

అక్కిరెడ్డిపాలేనికి చెందిన కాండూరి ప్రసన్నకుమార్ విషాదాంతం వివరాలు 4లో

పట్టించుకోకుంటే.. మంటే! మధ్యపేజీల్లో

పెందుర్తి

విద్యార్థులకు కంటివైద్య పరీక్షలు

వాడచీపురుపల్లి(పరవాడ) : జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం వాడచీపురుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉచితంగా కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. కంటివైద్యులు వెంకటేశ్వరరావు తదితర వైద్యసిబ్బంది 564 మంది విద్యార్థులకు కంటిపరీక్షలు చేశారు. వీరిలో 35 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. త్వరలోనే వీరికి కంటి అద్దాలు అందజేస్తామని వైద్యులు తెలిపారు. హెచ్.ఎం. కర్రి జగన్మోహన్‌నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటు

సబ్బవరం : సబ్బవరం మండలంలో ఉన్న 250 హైమాస్ట్ లైట్ల స్థానే ఎల్‌ఈడీ దీపాలను ఏర్పాటు చేయటానికి రూ. 25లక్షలు వెచ్చిస్తామని ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్ కొటాన అప్పారావు అన్నారు. ఆయన గురువారం సబ్బవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. ఇప్పటివరకు రూ.62లక్షలతో సబ్బవరం మెయిన్‌రోడ్డు పక్కన ఎల్‌ఈడీ దీపాలు వేశారని, సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు చేస్తామన్నారు. త్వరలో గొర్లెవానిపాలెం కూడలినుంచి దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం వరకు మరో రూ. 25లక్షలతో ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

ప్రజల సంతృప్తే... ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రజలందరూ సంతృప్తికర స్థాయిలో సంక్షేమ ఫలాలు అందుకోవాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని గొరపల్లి, జంగాలపాలెం పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. గొరపల్లి కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, సంయుక్త కలెక్టర్ సృజన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జేసీ సృజన మాట్లాడుతూ జన్మభూమి సభల్లో దరఖాస్తులు సమర్పించే వారు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కొత్త రేషనుకార్డుల కోసం 40వేల దరఖాస్తులు వచ్చినప్పటికీ 25 వేలే మంజూరయ్యాయన్నారు. గృహ నిర్మాణ పథకాల దరఖాస్తుల ప్రస్తుత స్థితిని తెలియజేసేందుకు కొందరు మీ సేవా కేంద్రం నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి మీ సేవా నిర్వాహకులపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జంగాలపాలెంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీనారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి పి.ప్రసన్నవాణి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, మాజీ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, సర్పంచిలు ముకుందరావు, గొరపల్లి సాంబ, ఎంపీటీసీలు సిరికి కృష్ణమ్మ, ఆకుల లక్ష్మీ, మండల తెదేపా అధ్యక్షుడు కరక దేముడు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరంలో మూడో రోజున గుల్లేపల్లి, మల్లునాయుడుపాలెం, వంగలి, నారపాడు గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వంగలి గ్రామాన్ని సందర్శించారు. వంగలి గ్రామ అవసరాలకు 40ఎకరాల భూమిని కేటాయించాల్సిందిగా తహసీల్దారు పి.రామారావుకు సూచించారు. ఈ గ్రామంలో వందలాది ఎకరాల్ని ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం తీసుకుంటున్న నేపథ్యంలో భవిష్యత్‌లో వంగలి గ్రామ అవసరాలకు భూమి దొరకని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గ్రామంలో హైస్కూలుకు 5 ఎకరాల భూమికూడా కేటాయించాలని సూచించారు. గ్రామంలో మారిటైం, పెట్రో, ఎంఐఎం, స్కిల్ డెవలెప్‌మెంటు వంటి విద్యా సంస్థల రాక వల్ల జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని అన్నారు. ఒకరిద్దరు స్థానికుల అభ్యంతరాల వల్ల పెట్రో యూనివర్సిటీ విషయంలో జాప్యం జరుగుతోందని, వెంటనే సంబంధీకులు కోర్టు కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. తహసీల్దారు పైల రామారావు, గ్రామ సర్పంచి వేపాడ శ్యామినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు ఎర్రా శ్రీనివాసరావు, పొట్నూరి అప్పారావు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పి.భోనంగి(పరవాడ): ప్రజాసమస్యలను పరిష్కరించి సంక్షేమ ఫలాలు అందించడానికి ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహిస్తుందని పరవాడ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు అన్నారు. గురువారం ఆయన పి.భోనంగి పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చంద్రన్నబీమా పథకంలో భాగంగా 58 మంది విద్యార్థులకు రూ.69600 ఉపకార వేతనాలు, 36 డ్వాక్రా సంఘాలకు రూ.3.67 లక్షల వడ్డీరాయితీ, ముగ్గురికి రేషన్ కార్డులు అందజేశారు. ఉప ఎంపీపీ చింతకాయల సుజాతముత్యాలు, మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్, సర్పంచి రాయవరపు పైడితల్లి. తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఈవో ఆర్డీ హేమసుందర్రావు పాల్గొన్నారు.


గొరపల్లిలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బండారు, జేసీ సృజన, తదితరులు

గొర్లెవానిపాలెంలో...

గొర్లెవానిపాలెం పంచాయతీలో జరిగిన గ్రామసభలో జడ్పీటీసీ పైలా పాల్గొన్నారు. 10 మందికి రేషన్‌కార్డులు, 31 డ్వాక్రా సంఘాలకు రూ.3.79 లక్షలు వడ్డీరాయితీ, 52 మంది విద్యార్థులకు రూ.62400 ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకులు అందజేశారు. సర్పంచి గొర్లె కనకారావు, ఎంపీటీసీ సభ్యుడు గొర్లె శ్రీనివాస్, ఎంపీడీవో కరుణకుమారి, డీటీ శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

వేపగుంట,న్యూస్‌టుడే : పేదల కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జోన్-6 ఇంఛార్జి కమిషనరు చుక్కాల సత్యనారాయణరావు అన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో గురువారం కష్టానగర్ కల్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మూడో రోజు అంశం స్వచ్ఛాంధ్రప్రదేశ్‌పై ప్రజలతో చర్చించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే... వెంటనే జోనల్ కార్యాలయం వద్దకు వచ్చి తనను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనరు డి.లక్ష్మి, ఆర్.ఐ శ్రీలక్ష్మి, యూసీడీ ఏపీడీ ప్రసాదరావు, టీపీవో బి.గోపన్న, తెదేపా నాయకులు లెక్కల నాయుడు, మామిడి దుర్గాప్రసాదు, చుక్క కృష్ణ, తేలసారి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.


వంగలిలో గర్భిణీల సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు


పి.భోనంగిలో రేషన్‌కార్డులు అందజేస్తున్న జడ్పీటీసీ పైలా

ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

వేపగుంట : మహిళలకు రక్షణగా ఉండే 498 చట్టంలో సవరణలు చేయవద్దని ఐద్వా ఆధ్వర్యంలో గురువారం వేపగుంట కూడలిలో నిరసన ప్రదర్శన, సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా ప్రతినిధులు బి.రమణి, బి.అనంతలక్ష్మి, లావణ్య మాట్లాడుతూ... ఈ చట్ట సవరణను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. ఇప్పటికే సమాజంలోని మహిళలకు పూర్తి స్థాయి రక్షణ లేదని, ఉన్న కొద్దిపాటి చట్టాలను మార్చడం సరికాదన్నారు. అనంతరం స్థానికుల నుంచి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు పాల్గొన్నారు.

పరవాడ : మహిళల జీవితాలకు రక్షణ కల్పిస్తున్న 498ఎ చట్టాన్ని సవరించకుండా యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో గురువారం పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ చేపట్టారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ఐద్వా మండల కార్యదర్శి పి.మాణిక్యం ప్రారంభించారు. మాణిక్యం మాట్లాడుతూ వరకట్నం వేధింపుల సమయంలో ఈ చట్టం మహిళలకు అండగా ఉంటుందని.. ఇటువంటి చట్టాన్ని సవరించడం సరికాదన్నారు. చట్టం సవరింపును మహిళా లోకమంతా సమష్టిగా ముందుకొచ్చి అడ్డుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే సంతకాల సేకరణ చేపట్టారు. మహిళా అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.


వేపగుంటలో నిరసన తెలుపుతున్న ఐద్వా ప్రతినిధులు

'రహదారుల దుస్థితిని పట్టించుకోని ఎమ్మెల్యే'

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో అనేక రహదారులకు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మురిపించటమే కాని, పనులు చేపట్టిన దాఖలాల్లేవని వైకాపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము విమర్శించారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక పక్క గుంతలు పడిన రోడ్డు బాగు చేయించకపోయినా పట్టించుకోని ఎమ్మెల్యే లారీల మీద టార్పాలు కప్పలేదంటూ లారీ డ్రైవర్లను నిలదీయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నేతలు ఎ.అజేయ్‌రాజు, తుంపాల అప్పారావు, కొటాన కోటయ్య, ఎల్.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల నిరసన

పెందుర్తి : విద్యుత్తు శాఖలో పనిచేస్తోన్న ఒప్పంద ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పునను సరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపీ విద్యుత్తు ఒప్పంద ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ ఎన్.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో పెందుర్తి డీఈ కార్యాలయం వద్ద గురువారం ఒప్పంద ఉద్యోగుల నిరసన తెలిపారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఉద్యోగులందరినీ సంస్థలో విలీనం చేసి నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా జేఏసీ ఉపాధ్యక్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని గద్దెనెక్కిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోకపోవడం దారుణమన్నారు. వై.శ్రీనివాస్, డి.పద్మజ, పి.కనకమహాలక్ష్మీ, శిరీష, టి.నాయుడు పాల్గొన్నారు.


వినతిపత్రం అందచేస్తున్న విద్యుత్తు ఒప్పంద ఉద్యోగులు

పాత నేరస్తుడి అరెస్ట్

పెందుర్తి, న్యూస్‌టుడే: చోరీ కేసుల్లో న్యాయస్థానం విచారణ ఎదుర్కొంటూ వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకుని తిరుగుతున్న పాత నేరస్తుడిని గురువారం అరెస్ట్ చేసినట్లు పెందుర్తి నేర విభాగం ఎస్ఐ జి.దేముడుబాబు తెలిపారు. చినముషిడివాడ ప్రాంతానికి చెందిన వాడపల్లి కోటేశ్వరరావు (20) 2015లో చోరీ కేసులో విచారణ ఎదుర్కొంటున్నాడు. న్యాయస్థానంలో వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతుండడంతో కోర్టు వ్యారెంట్ జారీ చేసింది. ఈ మేరకు పెందుర్తి నేర విభాగం ఎస్ఐ జీడీ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది శ్రీకాకుళంలో అతన్ని అరెస్ట్ చేశారు. గురువారం కోర్టులో ప్రవేశపెట్టినట్లు జీడీ బాబు తెలిపారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్యం

పెందుర్తి : ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖ జీవనం సాగించేందుకు స్వచ్ఛతయే శ్రీరామరక్షగా ఉంటుందని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం పలు విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీలు, సదస్సులు జరిగాయి. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.వినోద్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు బీఆర్టీఎస్ రహదారిలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీడీ వెంకటరావు, అధ్యాపకులు అరుణ్‌కుమార్, శ్రీనివాసరావు, త్రిమూర్తి, మహాలక్ష్మీ, పాల్గొన్నారు. ★ పెందుర్తి బాలాజీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో సరిపల్లిలో స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రిన్సిపల్ కోటా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు మరుగుదొడ్ల ఆవశ్యకతను గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో మిగిలివున్న పది శాతం మంది వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు.



సరిపల్లిలో అవగాహన కల్పిస్తున్న బాలాజీ కళాశాల విద్యార్థులు

పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **ఎంసీఏ**

స్క్రీన్ 2: **ఒక్కక్షణం**

పెందుర్తి

నేత్రపర్వంగా శ్రీవారి నిజరూప దర్శనం

చినముషిడివాడ (పెందుర్తి): నంద నందనుడి నిజరూప దర్శనాన్ని కనులారా తిలకించిన భక్తజనం ఆనందపరవశులయ్యారు. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని వేంకటాద్రిపై శ్రీవారు గురువారం నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

చంద్రన్న సంక్రాంతి కానుకులకు సర్వర్ కష్టాలు



పరవాడ డిపోలో సర్వర్ మొరాయించడంతో సరకులు కోసం వేచియున్న లబ్ధిదారులు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి ఉచిత కానుకుల పంపిణీకి పరవాడ మండలంలో సర్వర్ కష్టాలు వచ్చిపడ్డాయి. ప్రతి తెలుపు కార్డుదారునికి 6 రకాల సరకులను ప్రత్యేక సంచిలో పెట్టి ప్రభుత్వం ఈపాస్ యంత్రం ద్వారా అందిస్తోంది. అయితే ఈపాస్‌కు చెందిన సర్వర్ మూడు రోజులుగా తరచూ మొరాయించడంతో పాటు వేలిముద్రలు సరిగా పడకపోవడంతో కానుకులకోసం డిపోలకు వచ్చేవారు గంటల తరబడి పడిగాపులు కాస్తూ నిరాశతో వెనుదిరుగుతున్నారు. పనులు మానుకుని సరకులు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని లబోదిబోమంటున్నారు. మండల వ్యాప్తంగా 19447 మంది తెల్లకార్డుదారులు ఉన్నారని.. సర్వర్ ఈ మాదిరిగా పనిచేస్తే వీరికి సరకులు ఎప్పుడు అందుతాయో అర్థం కావడం లేదని డీలర్లు చెబుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సర్వర్‌లో లోపాలను సరిదిద్ది సంక్రాంతి కానుకులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుని కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

సబ్బవరం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రగతి

సబ్బవరం, న్యూస్‌టుడే: విశాఖపట్నం ఏవీఎన్ కళాశాలలో డిసెంబరు 30న నిర్వహించిన యువజనోత్సవాల్లో సబ్బవరం డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సంగీత పరికరాల వాయిద్యంలో కళాశాలకు చెందిన బి.ప్రవీణ్ కుమార్ ప్రథమ స్థానంలో నిలిచాడు. వ్యాసరచన పోటీల్లో బి.లక్ష్మి ద్వితీయ స్థానంలో నిలించింది. యూనివర్సిటీల స్థాయిలో ఈనెల 2న నిర్వహించిన పోటీల్లో కూడా ప్రవీణ్‌కుమార్ ప్రథమ స్థానంలో నిలిచాడని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎల్ సత్యప్రసాద్ తెలిపారు. ఈమేరకు స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డివైఎన్ వర్మ విజేతల్ని పుష్ప గుచ్ఛాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు ఎల్.సత్యప్రసాద్, షర్మిళా శ్రీ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డీవైఎన్ వర్మ

పండగ వేళ అప్రమత్తంగా మెలగండి

పెందుర్తి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రజలు చోరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి నేర విభాగం ఎస్ఐ జీడీ బాబు సూచించారు. పండగ సందర్భంగా నేరస్తులు చోరీలు, దోపిడీలకు పాల్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో పెందుర్తి నేర విభాగం పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం పెందుర్తి, చినముషిడివాడ, సుజాతనగర్, వేపగుంట, ప్రహ్లాదపురం, నాయుడుతోట, తదితర ప్రాంతాల్లో నేర అవగాహన సదస్సులు నిర్వహించారు. జీడీ బాబు మాట్లాడుతూ పండగలకు సొంత ఊళ్లకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే అపరిచితులు, అనుమానితుల గురించి తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏ సమయంలోనైనా నేరాలు, నేరస్తుల పట్ల సమాచారం ఇచ్చేందుకు 8331041618 నెంబరుకు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జీడీ బాబు, సిబ్బంది

బొగ్గులారీల రాకపోకలను తక్షణమే నిషేధించాలి

లంకెలపాలెం(పరవాడ) న్యూస్‌టుడే: ప్రజలను కాలుష్యానికి గురిచేస్తున్న పాలవలసలోని హిందుజా పవర్‌ప్లాంట్‌కు రాకపోకలు సాగించే బొగ్గులారీల రాకపోకలను లంకెలపాలెం పరవాడ తదితర గ్రామాల మీదుగా తక్షణమే నిషేధించాలని 56 వార్డు వైకాపా అధ్యక్షుడు పూర్ణానంద శర్మ డిమాండ్ చేశారు. గురువారం లంకెలపాలెంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గులారీల వలన రోడ్డు దెబ్బతినడంతో పాటు లారీల నుంచి బొగ్గురాలి పడి కాలుష్యమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఈనెల 21న లంకెలపాలెంకూడలిలో మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. పార్టీనేతలు ఇల్లపు ప్రసాద్, సుందరపు అప్పారావు, పచ్చికోరు రమణమూర్తి, గోవింద్, నూకేశ్వరరావు నర్సింగరావు పాల్గొన్నారు.

క్రీడల్లో ఇస్లాంపేట జడ్పీ విద్యార్థుల ప్రతిభ

ఇస్లాంపేట(పరవాడ) న్యూస్‌టుడే : జీవీఎంసీ 55 వార్డు పరిధి ఇస్లాంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు గతనెల 26 నుంచి 30 వరకు లంకెలపాలెం మైదానంలో జరిగిన ఎస్‌జిఎఫ్ జోన్-2 క్రీడాపోటీల్లో సత్తాచాటి పతకాలు సాధించారు. క్రికెట్ బాలుర జూనియర్ విభాగంలో (ప్రథమ), బాల్‌బ్యాడ్మింటన్ బాలుర సీనియర్ విభాగంలో (తృతీయ), షటిల్‌బ్యాడ్మింటన్ బాలికల జూనియర్ విభాగంలో (ద్వితీయ), డిస్కస్‌త్రో బాలుర సీనియర్ విభాగంలో డి.శ్రీను (తృతీయ), ట్రిపుల్‌జంప్ బాలికల సీనియర్ విభాగంలో షిరీన్ (తృతీయ), షాట్‌పుట్ బాలికల జూనియర్స్‌లో లీలా (ప్రథమ), డిస్కస్‌త్రో బాలికల జూనియర్స్‌లో లీలా (ద్వితీయ) స్థానం సాధించింది. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలతో పాటు పీడీ ఎస్.నరసింహమూర్తిని హెచ్.ఎం. అప్పలరాజు ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మాసిటీలోని రాంకీ ఫౌండేషన్ యాజమాన్యం తానాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్స్‌ను వితరణ చేసింది. రూ.5500 విలువచేసే వీటిని 46 మంది విద్యార్థులకు హెచ్.ఎం. కె.చిట్టిబాబు, రాంకీ ఫౌండేషన్ సీడీవో శ్రీకాంత్ చేతులమీదుగా అందజేశారు. స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వేపగుంట, న్యూస్‌టుడే : విద్యాశాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉపకరించేలా తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని వేపగుంట జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జానీ అన్నారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఎస్.పద్మావతి చొరవతో ఓ దాత ఆర్థిక సాయాన్ని అందించారని, ఆ నిధులతో విద్యార్థులందరికీ స్టడీమెటీరియల్‌ను కొనుగోలు చేశామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంగారమ్మపాలెం గ్రామంలో అప్పన్న రథం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బంగారమ్మపాలెం గ్రామానికి చేరుకున్న సింహాద్రి అప్పన్న రథానికి గ్రామస్తులు మేళతాళాలతో నీరాజనాలు ఇచ్చి స్వాగతించారు. సుమారు 100మంది భక్తులు దారి పొడవునా అప్పన్న నామ సంకీర్తనలు చేసుకుంటూ అప్పన్న దర్శనానికి పాద యాత్ర చేశారు. ఈకార్యక్రమంలో దాడి కన్నం నాయుడు, దొడ్డి రామకృష్ణ, గ్రామ సర్పంచి డి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాల పంపిణీ

పెందుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని దువ్వపాలెం గ్రామ పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో గురువారం పాడి రైతులకు పండగ బోనస్‌లు, వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. సంస్థ అధ్యక్షుడు గండ్రెడ్డి రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ ఎస్.శంకరరావు, సబ్బవరం సహాయ మేనేజర్ జి.భూలోకనాయుడు, సూపర్‌వైజర్ ఎంకే నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని 178 మంది రైతులకు రూ. 4.20 లక్షల బోనస్ పంపిణీ చేశారు. 42 మందికి ఒక్కొక్కరికీ రూ. 30వేలు చొప్పున రూ. 12.60 లక్షల వడ్డీ లేని రుణాలు అందించారు. కార్యక్రమంలో దువ్వపాలెం పాల ఉత్పత్తిదారుల సంస్థ కార్యదర్శి వై.మర్రిబాబు, సభ్యులు వై.సింహాచలం, జె.అప్పారావు, డి.అప్పారావు, వి.భాస్కరరావు, కె.వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



పాడి రైతులకు నగదు అందచేస్తున్న దృశ్యం

నకిలీ రంగుల తయారీ గుట్టు రట్టు

తలారివానిపాలెంలో పరిశ్రమకు సీజ్


నకిలీ రంగు డబ్బాలను పరిశీలిస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు

అగనంపూడి, న్యూస్‌టుడే : ఇన్నాళ్లు ఆహార పదార్థాలు, అలంకరణ వస్తువులు తదితరాల్లో కనిపించే నకిలీ బెడద ఇప్పుడు భవనాలకు వేసే రంగులకూ సోకింది. కొందరు అక్రమార్కులు నకిలీ రంగులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు. జీవీఎంసీ 57వ వార్డు పరిధి తలారివానిపాలెంలో కొంతకాలంగా నిర్వహిస్తున్న పరిశ్రమలో గురువారం అధికారులు తనిఖీలు నిర్వహించి, సీజ్ చేశారు. పోలీసుల వివరాల మేరకు సూర్యాపేట దరి కోదాడకు చెందిన తిప్పాన నరసింహారావు గతంలో ఆటోనగర్‌లో రంగుల తయారీ యూనిట్‌ను నెలకొల్పాడు. అల్ట్రా పెయింట్స్ పేరిట నకిలీ ట్రేడు మార్కుతో రంగులను తయారీ చేసేవాడు. ఆంగ్ల అక్షరాలు 'ఎ.ఎల్.టి.ఆర్.ఎ'కు బదులుగా 'ఎ.ఎల్.ఎల్.టి.ఆర్.ఎ' పేరిట నకిలీ డబ్బాలు తయారు చేసి విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేసేవాడు. దీనిపై అసలు ట్రేడు మార్కు సంస్థకు చెందిన ప్రతినిధులు ఆరు నెలల కిందట ఫిర్యాదు చేయడంతో గాజువాక పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో నరసింహారావు తన యూనిట్‌ను అగనంపూడి దరి తలారివానిపాలెంలోకి మార్చాడు. గ్రామంలోని ఓ రేకుల షెడ్‌ను అయిదు నెలల కిందటే అద్దెకు తీసుకుని రంగుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశాడు. ఈ నకిలీ రంగుల డబ్బాల తయారీపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు... చెన్నైలోని రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడు మార్కు కార్యాలయానికి లేఖ రాశారు. నకిలీ ఉత్పత్తుల తయారీ సంస్థకు ఎలాంటి అనుమతులు లేవని బదులు రావడంతో ఏసీపీ జె.రామ్మోహన్‌రావు నేతృత్వంలో సిబ్బంది తనిఖీలు చేశారు. సుమారు రూ. 5 లక్షల విలువైన రంగు డబ్బాలు, మరో రూ. 10 లక్షల విలువైన ముడిసరకు ఉన్నట్టు గుర్తించారు. సరకుతో సహా పరిశ్రమను సీజ్ చేశారు. గాజువాక సీఐ ఇమ్మానుయేల్ రాజు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఉసురు తీసిన వ్యసనాలు

(మొదటి పేజీ తరువాయి) కనిగిరి. స్థానిక కొత్తపేటలోని సొంత ఇంట్లో అతడి తల్లితండ్రులు, అన్న ఇక్కడే నివసిస్తున్నారు. ఉన్న డబ్బంతా కాజేసుకుని చివరికి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఊరు కాని ఊరిలో భార్యాపిల్లలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కనిగిరి కొత్తపేటకు చెందిన దేవిరెడ్డి అనంతరెడ్డి, మహాలక్ష్మమ్మల రెండో కుమారుడు రాజేశ్వరరెడ్డి కనిగిరిలో ఐటీఐ చదివాడు, తర్వాత అతడి తల్లితండ్రులు పట్టణంలోనే ఓ దుకాణం పెట్టించారు. నర్సరావుపేటకు చెందిన సౌమ్యనిచ్చి వివాహం చేశారు. కానీ రాజేశ్వరరెడ్డి బెట్టింగులు, జూదం ఇతర అలవాట్లకు బానిసై అప్పుల పాలయ్యాడు. క్రమంగా ఆర్థిక సమస్యలతో దుకాణం కూడా మూసేసి, విజయవాడకు మకాం మార్చాడు. అక్కడ ఓ ప్రయివేటు కంపెనీలో పని చేసేవాడు. అయినా చెడు అలవాట్లు మానుకోలేకపోయాడు. డబ్బు కోసం కుటుంబ సభ్యులతో ఘర్షణకు సిద్ధపడ్డాడు. తనకు ఆస్తి అంతా పంచలేదని, సోదరుడు శ్రీనివాసరెడ్డి (ప్రభుత్వ ఉపాధ్యాయుడు)కే ఇచ్చారని ఆరోపిస్తూ తరచూ తల్లితండ్రులతో గొడవ పడేవాడు. గతంలో డబ్బు కోసం విజయవాడకు చెందిన మిత్రుల సాయంతో తన అన్న శ్రీనివాసరెడ్డి కుమార్తె సహస్రను కిడ్నాప్ చేశాడు. అప్పట్లో పోలీసులు ఈ కేసును వెంటనే ఛేదించారు. ఆ బాలికను కాపాడి, రాజేశ్వరరెడ్డిని జైలుకు పంపారు. తర్వాత బెయిలుపై బయటికొచ్చిన రాజేశ్వరరెడ్డిని తల్లిదండ్రులు, అన్న దగ్గరకు రానివ్వలేదు. దీంతో అతడు భార్యాపిల్లలతో కలిసి విశాఖపట్నం వెళ్లిపోయాడు. అక్కడ కూడా ఆర్థికస్థితి కలిసి రాకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడి ఉంటారని బంధువులు భావిస్తున్నారు.

పిల్లల్ని చంపేశాను... మేమూ చచ్చిపోతున్నాం!

కన్నవారికి సమాచారం ఇచ్చిన సౌమ్య

పిల్లలిద్దరినీ చంపేశాం, మేమూ చచ్చిపోతున్నాం అంటూ చివరిసారిగా చెన్నైలో ఉన్న సౌమ్య కన్నవారితో ఫోన్‌లో ఏడుస్తూ మాట్లాడిన అనంతరం భార్యభర్తలు ఉరేసుకున్నారు. ఆరిలోవ ముస్తఫాకాలనీలో గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనతో ఈ ప్రాంతంలో విషాదం చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి ఇక్కడకు వచ్చిన వీరికి ఇరుగు పొరుగు వారితో పెద్దగా పరిచయం లేదు. భార్యాభర్తలు అన్యోన్యంగానే ఉన్నారని భావిస్తున్నామని.. ఎప్పుడూ గొడవపడిన దాఖలాలు లేవని చుట్టుపక్కల వారు చెప్పారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తే... రాజేష్ మద్యం తాగినట్లు ఆధారాలున్నాయి. పిల్లలిద్దర్నీ గొంతునులిమిగాని, విషమిచ్చిగాని చంపి ఉండవచ్చని తెలుస్తోంది. పిల్లలిద్దరు నిద్రలో ఉన్నట్లుగానే మంచంపై ఉన్నారు. వారు మృతి చెందినట్లు నిర్ధరించుకున్న తర్వాత సౌమ్య చెన్నైలోని తన కన్నవారికి ఫోన్ చేసింది. దీంతో కంగారుపడిన వారు ఆరిలోవ సి.ఐ. నెంబరుకు సమాచారం అందించారు. సుమారు రాత్రి ఏడున్నర ప్రాంతంలో పోలీసులు రంగంలోకి దిగారు. ఓ పట్టాన ఇల్లు కనుక్కోలేకపోయారు. ఎట్టకేలకు తొమ్మిది గంటల ప్రాంతంలో చిరునామా తెలుసుకుని తలుపులు పగులగొట్టారు. భార్యభర్తలు ఇద్దరు ఎదురెదురుగా ఫ్యాన్‌లకు చున్నీతో ఉరి వేసుకున్నారు. పక్కనే పిల్లలు మంచంపై పడిఉన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం సౌమ్య తన తండ్రిని ఉద్దేశించి రాసిన లేఖలో తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేసింది. ఓ కేసు కారణంగా ఇప్పటికీ నిందలు భరిస్తున్నానని.. నన్ను చాలామంది ఉపయోగించుకోవాలని ప్రయత్నించారని లేఖలో పేర్కొంది. నాన్నా నా కోసం నువ్వు చాలా చేశావు. కానీ నా జీవితం ఇలా అయిపోయింది. ఓ కేసు కారణంగా అందరూ నన్ను వేధిస్తున్నారు. వాళ్ల ఆగడాలు భరించలేకపోతున్నాను. నాకు బతకాలని లేదు. కేసు నన్ను మంచి అమ్మాయి నుంచి చెడ్డ అమ్మాయిగా మార్చేసింది. రెండేళ్లు గడిచిపోయినా ఇంకా అవే మాటలు, నిందలు పడుతున్నాను. నేను తప్పు చేయలేదు. నన్ను నమ్మండి... ఈ లోకంలో బతకడం చేత కావడం లేదంటూ తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేసింది.

రెడీమేడ్ వస్త్రాల బస్తాలు సీజ్

రైల్వేస్టేషన్‌లో వాణిజ్య పన్నుల అధికారుల తనిఖీ


విశాఖ రైల్వేస్టేషన్‌లో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న రెడిమేడ్ వస్త్రాల బేల్స్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విశాఖ రైల్వేస్టేషన్ పార్సిల్ కార్యాలయంపై వాణిజ్యపన్నుల అధికారులు మెరుపుదాడి చేశారు. షాలిమార్-నాగర్‌సోయిల్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక ప్రత్యేక పార్సిల్ బోగీలో విశాఖకు చేరుకున్న దాదాపు రూ. 20 లక్షల విలువ చేసే 100 రెడిమేడ్ వస్త్రాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్యాకెట్లకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నామని కమర్షియల్ ట్యాక్స్ అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన రైల్వేస్టేషన్లలో జరుగుతున్న తనిఖీల్లో భాగంగా విశాఖ స్టేషన్‌లోనూ సోదాలు నిర్వహించడంతో ఈ ప్యాకెట్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీటితో పాటు విశాఖ రైల్వేస్టేషన్ పార్సిల్ బుకింగ్ కేంద్రంలో కూడా కొన్ని అనధికార పార్సిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ తనిఖీల్లో కమర్షియల్ ట్యాక్స్ సహాయ కమిషనర్ మధుసూదన్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఓ ఫోన్.. పరుగులు పెట్టించింది

ఆరిలోవ, న్యూస్‌టుడే: కంట్రోల్ రూంకు వచ్చిన ఓ ఫోన్‌కాల్ పోలీసులను హైరానాకు గురి చేసి పరుగులు పెట్టించింది. చివరికి ఓ మందుబాబు చేష్టలుగా తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఓ వ్యక్తి తాను తాను జూ పార్కులోని పులుల ఎన్‌క్లోజరులో పడిపోయానని, రక్షించాలంటూ ఆరిలోవ పోలీసులకు ఫోన్ చేశాడు. దీంతో పోలీసులు పరుగులు తీశారు. జూ పార్కులోపలంతా కలియ తిరిగారు. వారికి జూ అధికారులు, సిబ్బంది సహకరించారు. మొత్తం పరిశీలించి జూ పార్కు లోపల ఇలాంటి సంఘటన జరగలేదని తేల్చారు. ఆరిలోవ సి.ఐ. షణ్ముఖరావు, ఎస్.ఐ. సంతోష్ ఫోన్ ఎక్కడ నుంచి వచ్చిందో ట్రేస్ చేయగా. . ఆ నెంబరు పి.ఎం.పాలెం స్టేడియం పరిసరాల్లో ఉన్నట్లుగా వస్తోంది. పోలీసులు తిరిగి ఫోన్ చేయగా ఆ వ్యక్తి మద్యం తాగి ఉన్నట్లు స్పష్టమయ్యింది. పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అనవసర కాల్‌తో జూ సిబ్బంది కూడా ఇబ్బంది పడ్డారు. ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు.

నూరేళ్ల బంధం.. 25 రోజుల్లో ఆవిరై

రోడ్డు ప్రమాదంలో నవ వరుడు మృతి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: పెళ్లైన 25 రోజులకే నవ వరుడి మరణంతో ఓ వధూవరుల ఇంట తీవ్ర విషాదం మిగిలింది. బంధువుల అమ్మాయిని ఇష్టపడ్డాడు. ఇంట్లో వాళ్లని ఒప్పించాడు. గతేడాది డిసెంబర్ 7న ప్రేమ వివాహం చేసుకున్నాడు. నెల రోజులు కూడా తిరగకుండానే ఆ నవ వరుడికి నూరేళ్లు నిండిపోయాయి. ఈ హృదయ విదారక ఘటనతో అక్కిరెడ్డిపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు, గాజువాక పోలీసుల వివరాల ప్రకారం.. అక్కిరెడ్డిపాలెంకు చెందిన కాండూరి ప్రసన్నకుమార్ (22) గాజువాకలోని ప్రైవేటు ఆటో కన్సల్టెన్సీలో మార్కెటింగ్ విభాగంలో పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి కడుపులో మంటగా ఉండడంతో షీలానగర్‌లోని కృషి ఆసుపత్రికి బైకుపై బయల్దేరాడు. నాతయ్యపాలెం సమీపంలో వెనుక నుంచి అదే మార్గంలో వస్తున్న రొయ్యలు రవాణా చేసే ట్రాలర్ వాహనం కుమార్‌ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కాలు పూర్తిగా నుజ్జవడంతోపాటు తలకు గాయమైంది. పోలీసులు హుటాహుటిన గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి నగరంలోని కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున కుమార్ మృతి చెందాడు. తన భర్త ప్రమాద వార్త విన్న ఝాన్సీలక్ష్మి (19) ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. నూరేళ్ల జీవితాన్ని దేవుడు బుగ్గిపాలు చేశాడని విలపించింది. ఈ సంఘటనను చూసి చలించిపోయిన స్థానికులు సైతం కన్నీరు పెట్టుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సతీశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈక్విటీల్లోకి ఐఆర్ఎఫ్‌సీ

ఈనాడు, విశాఖపట్నం: ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ఈక్విటీ మార్కెట్లోకి ప్రవేశించిందని, పెట్టుబడిదారులకు లాభించేలా మంచి డివిడెండ్‌లను సాధిస్తోందని ఆ సంస్థ ఎండీ ఎస్.కె.పట్టనాయక్ వెల్లడించారు. గురువారం విశాఖలోని రైల్వే అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మధ్యే 54ఈసీ నిబంధన కింద బాండ్ ప్రవేశపెట్టామని, ఇందులో పెట్టుబడి పెట్టినవారికి పన్ను మినహాయింపు కూడా వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే భారతీయ రైల్వేకి 2016-17లో రూ. 30 వేల కోట్ల నిధులిచ్చామని, 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ. 40 వేల కోట్ల వరకు ఇస్తున్నామని చెప్పారు. తాజాగా ప్రవేశపెట్టిన బాండ్‌కు ఏడాదికి 5.25 శాతం వడ్డీ వస్తుందని, దీన్ని మూడేళ్ల పాటు విధిగా ఉంచాల్సి ఉంటుందనీ వివరించారు. ఐఆర్ఎఫ్‌సీ ప్రస్తుతం వ్యాపారధోరణిలో రైల్వేతో కలిసి వెళ్తోందని చెప్పారు. తాను వాల్తేరు డివిజన్‌లో 1997 నుంచి 2001 వరకు సీనియర్ అకౌంట్ ఆఫీసర్‌గా (ఇప్పుడు ఈ పోస్టును సీనియర్ డీఎఫ్ఎం అంటున్నారు) పనిచేశానని తెలిపారు.


సీఎం చంద్రబాబు నాయుడికి స్వాగతం పలుకుతున్న నగర ప్రతినిధులు

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

ఈనాడు, విశాఖపట్నం: జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వెళ్లి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం రాత్రి విశాఖలోని పోర్టు అతిథిగృహంలో బస చేశారు. విశాఖ చేరుకున్న ఆయనకు పోర్టు ట్రస్ట్ ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ ఎం.వి.వి.ఎస్.మూర్తి, అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలతోపాటు పలువురు తెదేపా నాయకులు సీఎంకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. వీడియో కాన్ఫరెన్స్ సమయంలో ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులను లోపలికి అనుమతించలేదు.

ముఖ్యమంత్రి పర్యటన సాగేదిలా...

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం నగరం, జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

✦ శుక్రవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకూ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రత్యేక అధికారులతో టెలీకాన్ఫరెన్సు.

✦ ఉదయం 9 గంటలకు హెలికాప్టర్‌లో నర్సీపట్నం మండలం ధర్మసాగరం వెళ్తారు. జన్మభూమి-మావూరు గ్రామసభలో పాల్గొంటారు.

✦ మధ్యాహ్నం 1.20 గంటలకు విజయనగరం జిల్లా బొబ్బిలికి వెళ్లనున్నారు. సాయంత్రం విశాఖ చేరుకుని విజయవాడకు తిరుగుప్రయాణం కానున్నారు.

✦ నగరంలో స్మార్ట్ విశాఖ పనులతో సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు యంత్రాంగం ఏర్పాటు చేసినప్పటికీ జన్మభూమి కార్యక్రమాలు మినహా ఇంకేమీ నిర్వహించవద్దని సీఎంవో సూచించడంతో యంత్రాంగం చేసిన ఏర్పాట్లను ఉపసంహరించుకుంది.

17న మళ్లీ సీఎం రాక: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 17న మళ్లీ విశాఖకు వచ్చే అవకాశం ఉంది. ఆరోజు మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే. ఆమె పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవార్డులకు మన జిల్లాలనుంచి వివిధ కేటగిరీల్లో ఆరుగురు ఉపాధ్యాయినులు ఎంపికయ్యారు. దివ్యాంగులు, బాలికలు, చిన్నపిల్లలకు వివిధ కేటగిరిల వారీగా అర్థమయ్యే రీతిలో బోధించడంలో వీరు దిట్ట. వృత్తినే దైవంగా భావించి పాఠాల్ని వినూత్న రీతిలో బోధించడం, సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం, పిల్లల మనోవికాసానికి బాటలు వేయడంలో వీరంతా చక్కటి క్రమశిక్షణా యుత పద్ధతుల్ని అనుసరిస్తున్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలి పేరిట నెలకొల్పిన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారి కృషి, బాధ్యతల నిర్వహణ వంటి అంశాలివే...

బాలల భవితకు తపనతో సాగుతూ...

–పెదవాల్తేరు, న్యూస్‌టుడే

వృత్తే దైవంగా సాగుతున్న సావిత్రి బాయి పూలే అవార్డు గ్రహీతలు

ప్రత్యేక తరహా బోధనలో దిట్ట



ప్రత్యేక అవసరాల పిల్లలకు అనువుగా ప్రత్యేక తరహాలో బోధన చేయడంలో **లెక్కల లలిత భానుఉమ** దిట్ట. వారికి అనుకూలంగా చెప్పడంలో నేర్పరి. ఈమె సబ్బవరం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో తెలుగు ఉపాధ్యాయినిగా 2013 నుంచి విధులు నిర్వహిస్తున్నారు. కవితా ధోరణిలో పిల్లలకు పాఠాలు బోధిస్తుంటారు. బొమ్మలు చూపించి సులువుగా పిల్లలకు అర్థమయ్యేలా పాఠాలు చెబుతుంటారు. గుణింతాలు నేర్పించడం, వివిధ అంశాలను వారికి అర్థమయ్యే రీతిలో చెప్పే బాధ్యతను చక్కగా నిర్వర్తిసుంటారు. సావిత్రీబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు సాధించినందుకు ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంతవరకు తనకు ఎలాంటి అవార్డులు రాలేదని, తొలిసారిగా చదువుల తల్లి పూలే పేరున ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక కావడం గర్వంగా ఉందని అన్నారు.

బాలికల అభివృద్ధికి బాటలు



పద్మనాభం మండలం కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రత్యేక అధికారి **కుమారి గంగ** పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. బాధ్యతగా వ్యవహరించి బాలికల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఆమె ప్రత్యేక శ్రద్ధతో 2017లో ఓ బాలిక ట్రిపుల్ ఐటీ సాధించింది. జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఇక్కడి బాలికలు పలు పతకాలు సాధిస్తున్నారు. ఒలింపియాడ్‌లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందారు. గత ఏడాది పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధనకు గంగ ప్రత్యేకంగా కృషి చేశారు. పాఠశాల ఆవరణని పచ్చదనంతో చక్కటి వాతావరణంలో తీర్చిదిద్దుతున్నారు. ఎన్.టి.ఎస్ కార్యక్రమాలు, విద్యాపరమైన అన్ని రకాల కార్యక్రమాల్నీ చక్కటి క్రమశిక్షణతో నిర్వహిస్తుంటారు. సావిత్రీబాయి పూలే అవార్డుకు ఎంపిక కావడానికి పాఠశాల అభివృద్ధే కారణంగా నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.

శ్రమకు తగ్గ ఫలితం



రాంబిల్లి కేజీబీవీ పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న **డి.సరోజిని దేవి** విద్యార్థులకు క్లిష్టమైన సైన్సు పాఠ్యాంశాల్ని చక్కగా అర్థమయ్యే రీతిలో బోధించడంలో తన వంతు కృషిచేస్తున్నారు. ప్రధానంగా డిజిటల్ విధానంలో విద్యార్థులు రాణించే విధంగా నిరంతరం ఆమె ఏదో ఒక ప్రయత్నం చేస్తుంటారు. 2011 నుంచి ఆమె రాంబిల్లి కేజీబీవీలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా వ్యర్థాల్ని వినియోగంలోకి తీసుకొచ్చే ప్రాజెక్టు చేసి జిల్లా స్థాయి సైన్సుఫేర్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యేలా కృషి చేశారు. ఎన్.టి.ఎస్. ఈలో బాలికలకు కోచింగ్ ఇస్తుంటారు. యాక్టివ్ కిడ్స్ అనే ఆంగ్ల మేగ్జిన్‌ను నిర్వహిస్తూ విద్యార్థులకు స్ఫూర్తి కలిగిస్తున్నారు. తను 'కష్టే ఫలి' అన్న మాటను నమ్ముతానని, అవార్డు రావడాన్ని అలాగే స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా..



మహిళా అభ్యుదయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు ఎస్.రాయవరం ఎం.పి.యు.పి స్కూల్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయిని **యల్లాప్రగడ రమాదేవి.** పాఠాల బోధనకే పరిమితం కాకుండా బాలికల చదువు, బాలికల హక్కుల్ని కాపాడటం వంటి అంశాలపై నిరంతరం కృషి చేస్తుంటారు. ప్రధానంగా సావిత్రీబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహిస్తుంటారు. గ్రామీణ ప్రాంత బాలికలకు చదువుపై అవగాహన కల్పించడంతో పాటు వారికి చదువు చెప్పించే విధంగా తల్లిదండ్రుల్ని ఒప్పించడాన్ని ఆమె బాధ్యతగా నిర్వహిస్తుంటారు. 28 సంవత్సరాల సర్వీసులో ప్రభుత్వం గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

చిన్నపిల్లల్ని ఆకట్టుకొనేలా..



ప్రధానంగా చిన్న పిల్లలు పాఠశాలకు రావడానికి మారాం చేస్తారు.. వీరి కోసం ప్రత్యేకంగా ఆట పాటలతో మిళితమైన బోధనా సామగ్రిని తయారుచేసి పిల్లల్ని ఆకట్టుకొంటున్నారు ఎస్.ఆర్.పురం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయిని **ఎం.అనసూయ.** ఉద్యోగ విధుల్లో చేరిన నాటి నుంచి ఆమె ఏదో చేయాలన్న తపనతోనే ముందుకు సాగుతుంటారు. జిల్లా స్థాయి విజ్ఞాన సదస్సులో తాను తయారు చేసిన బోధనా సామగ్రిని ప్రదర్శనలో ఉంచి రెండో స్థానాన్ని సాధించారు. 'లో కాస్ట్.. నో కాస్ట్' పేరుతో బోధనా సామాగ్రిని తయారు చేస్తుంటారు. ఈ విషయాలే తనను సావిత్రీబాయి పూలే అవార్డుకు ఎంపిక చేశాయని ఆనందం వ్యక్తంచేశారు.



'అరుణ కిరణాలు (పద్యనాటకం)' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు డాక్టర్ కె.ఐ.వరప్రసాద్ రెడ్డి తదితరులు

తెలుగు భాషను ఇష్టంతో నేర్చుకోవాలి

సీతంపేట: తెలుగు భాషను మనం పరిరక్షించడం లేదని, తెలుగే మనల్ని పరిరక్షిస్తోందని శాంతా బయోటెక్నిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, డాక్టర్ కె.ఐ.వరప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ మీగడ రామలింగస్వామి రాసిన అరుణ కిరణాలు(పద్యనాటకం) పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. విశాఖ రసజ్ఞ వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ జి.రఘురామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషను ప్రభుత్వాలు పరిరక్షించలేవన్నారు. ఇంటి నుంచే పిల్లలకు తెలుగులో మాధుర్యాన్ని తెలియజేయాలన్నారు. తెలుగు భాషను ఇష్టంతో నేర్చుకోవాలన్నారు. ఇటీవలి కాలంలో తెలుగులో ఆంగ్ల పదాలు అధికంగా దొర్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతి చాలా గొప్పదని, పరాయి దేశాలను చూసి నేర్చుకోవలసిన అవసరం మనకు లేదన్నారు. తెలుగు పద్యాలు చదవడం, రాయడం ప్రతి పిల్లాడికీ తెలియాలన్నారు. పోటీ పరీక్షలకు వెళ్లే అభ్యర్థులు కవిత్రయం పేర్లు కూడా రాయలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కూడా ఆంగ్లం చదివితే ఉద్యోగాలు వస్తాయని చెబుతుండడం బాధాకరమన్నారు. ఆంగ్లం నేర్చుకుంటే గుమస్తా ఉద్యోగాలే వస్తాయని, అదే మన సంస్కృతి నేర్చుకుంటే విజ్ఞానవంతులవుతారని వరప్రసాద్ రెడ్డి అన్నారు. అరుణ కిరాణాలు పుస్తకంలో పద్యాలు ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. మీగడ రామలింగస్వామి పుస్తకాలు భావి తరాలకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాంభట్ల నృసింహశర్మ పుస్తక పరిచయం చేశారు.

ఐటిఐని సందర్శించిన ప్రత్యేక కార్యదర్శి

కంచరపాలెం: ప్రభుత్వ పాత ఐ.టి.ఐ.ను లేబర్ ఎంప్లాయిమెంటు ట్రైనింగ్ స్పెషల్ సెక్రటరీ నీరభ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఐటిఐలో జరుగుతున్న శిక్షణ తరగతులు, వివిధ ట్రేడ్‌లను పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఐ.టి.ఐ. ఆవరణలో ఓ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డిప్యూటీ డైరెక్టరు ఇన్‌ఛార్జి ఆర్.వి.రమణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ట్రైనింగ్ బి.కూర్మారావు, రీజనల్ ఎంప్లాయిమెంటు అధికారిణి ఉమాదేవి, జాబ్ డెవలప్‌మెంట్ డిప్యూటీ డైరెక్టరు మంజుల, వైస్ ప్రిన్సిపల్ ఎల్.గౌరుమణి పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న నీరభ్‌కుమార్

జన్మభూమితో ప్రజల వద్దకే ప్రభుత్వం : మంత్రి గంటా

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి సమస్యలను పరిష్కరిస్తుందని మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పీఎంపాలెంలో నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు.

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నాలుగో వార్డుకు సంబంధించి ఇంతవరకు రూ.19.5 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రూ.3 కోట్ల పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, రూ.17 కోట్ల పనులు ప్రతిపాదన దశలో ఉన్నాయన్నారు. రామాలయం ఎదురుగా ఉన్న 2 ఎకరాల ఖాళీ స్థలంలో అధునాత రైతుబజార్ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రత్యేక శిబిరంలో వివిధ పథకాలకు దరఖాస్తులు అందించేందుకు ప్రజలు పోటీ పడ్డారు. జీవీఎంసీ జోన్-1 కమిషనర్ పి.ఎం.సత్యవేణి అధ్యక్షతన జరిగిన సభలో రూరల్ తహసీల్దార్ భాస్కరరెడ్డి, మంత్రి గంటా ప్రతినిధి సీహెచ్.విజయబాబు, తెదేపా నాయకులు ఎం.సోంబాబు, బి.రమాదేవి, జి.ఆనందబాబు, టి.నాగేశ్వరరావు, ఎస్.కె.జహనార, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

★ జన్మభూమి కార్యక్రమం ద్వారా వార్డులోని సమస్యలను విన్నవించేందుకు వచ్చిన తమకు కనీస అవకాశం కల్పించకుండా, వేదిక నుంచి బయటకు పంపించారని నాలుగో వార్డు వైకాపా అధ్యక్షుడు జి.రోసిరెడ్డి, జి.మధు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. సమస్యలపై ప్రశ్నించేవారిని అణగదొక్కేందుకు అధికార పార్టీ నాయకులు, అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



పీఎంపాలెం జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

ఏయూలో ఆచార్యుల భర్తీకి త్వరలో ప్రకటన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆచార్యుల పోస్టుల భర్తీకి విశ్వవిద్యాలయ అధికారులు భారీ కసరత్తు చేస్తున్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. నియామక ప్రక్రియకు సంబంధించిన ప్రకటనలు విడుదల చేయడంలో జాప్యంపై ఇటీవల మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 6 నాటికి అన్ని విశ్వవిద్యాలయాలు నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదేశించారు. దీంతో ప్రకటనల జారీ ప్రక్రియ వేగవంతమైంది. ఏయూ 337 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఇందులో 321 సహాయ ఆచార్యులు, 16 అసోసియేట్ ఆచార్యుల పోస్టులు ఉండనున్నాయి. సహాయ ఆచార్యుల పోస్టుల్లో 217 తొలివిడత, 104 రెండో విడతలో భర్తీ చేస్తారు. ఇందులో ఆర్ట్సు విభాగంలో 125, సైన్స్‌లో 121, ఇంజినీరింగ్‌లో 75 పోస్టులు ఉన్నాయి. 16 అసోసియేట్ ఆచార్యుల పోస్టుల్లో ఆర్ట్స్‌లో 4, సైన్స్‌లో 9, ఇంజినీరింగ్‌లో 4 పోస్టులు భర్తీ కానున్నాయి. అందుబాటులో ఉన్న పాలకమండలి సభ్యులతో అనుమతులు పొందినట్లుగా సమాచారం. ఆయా సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు (రోస్టర్) కోసం సాంఘిక సంక్షేమశాఖకు దస్త్రాలు అందించామని ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే 22 ఆచార్యుల పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. 13 బ్యాక్‌లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలకాగా ఇందులో 9 అసోసియేట్, 4 అసిస్టెంట్ ఆచార్యుల పోస్టులు ఉన్నాయి.



సుమారు మూడు వారాల క్రితం సుజాతనగర్‌లోని కిశోర్ లేఅవుట్‌లో తాళం వేసిన ఇంట్లోకి పట్టపగలే చోరులు చొరబడి 17 తులాల బంగారు, 15 తులాల వెండి ఆభరణాలతో పాటుగా బీరువాలో ఉన్న రూ.లక్ష నగదును అపహరించుకుపోయారు. పనిమీద బయటకు వెళ్లొచ్చిన యజమాని అలజంగి వెంకటరావు తన ఇంట్లో చోరీ జరిగిందని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.

న్యూస్‌టుడే, పూర్ణామార్కెట్

నగర వ్యాప్తంగా పెరుగుతున్న దొంగతనాలు

చోరీలను... తెలివిగా ఎదుర్కొందాం!

ఒంటరిగా ఉన్న వృద్ధులనే లక్ష్యంగా చేసుకుంటున్న కేటుగాళ్లు

తాళాలను పగలగొట్టి సొమ్ము దోపిడీ

చిన్నపాటి జాగ్రత్తలతో చెక్ పెట్టవచ్చంటున్న పోలీసులు

మీకోసం

28 రోజుల క్రితం ఎంవీపీ కాలనీలో భారీ దోపిడీ జరిగింది. ఒంటరిగా ఉన్న వృద్ధురాలి చేతులు కట్టేసి 30 తులాల బంగారు ఆభరణాలు, రూ. లక్ష నగదును చేజిక్కించుకుని దొంగలు జారుకున్నారు. 70 ఏళ్ల ఆ వృద్ధురాలు ఒక్కరే ఇంట్లో ఉంటుండగా మరో పోర్షన్ ఖాళీ ఉండటంతో 'టు లెట్' బోర్డు పెట్టారు. అదే అదనుగా తీసుకున్న ఆగంతకులు ఆ ఇంటికి వెళ్లి, ఇల్లు అద్దెకు కావాలని చెప్పి, అనుపానులను కనిపెట్టి మరుసటి రోజు ఆమెను బంధించి సొత్తును దోచుకుపోయారు.

నగరంలో చోరీల దండయాత్రలకు సంబంధించి ఇవి చిన్న ఉదాహరణలు మాత్రమే. ఏ చిన్న అవకాశం దొరికినా తమ పని కానిచ్చేందుకు చోరులు ఎప్పుడూ కొత్త ఎత్తులు వేస్తూనే ఉంటారు. నగర ప్రజలు చేస్తోన్న చిన్నచిన్న తప్పులను తమకు అనుకూలంగా మలచుకుని భారీగా సొత్తును చేజిక్కించుకుంటున్నారు.

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించుకోండి..

పోలీసు ఉన్నతాధికారులు నగర పోలీసు యంత్రాంగం లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్ఎంఎస్)ను సమర్థంగా ఉపయోగించుకోవచ్చు. ఇది పోలీసులు తయారుచేసిన ఒక మొబైల్ యాప్. నగర వ్యాప్తంగా 1061 మంది దీన్ని డౌన్ లోడ్ చేసుకున్నారు. అందులో 115 మంది ఊళ్లకు వెళ్లే సమయంలో తమ ఇళ్లకు సంబంధించిన సమాచారాన్ని పోలీసు సిబ్బందికి అందించారు. దీంతో అప్రమత్తమై 105 ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను అమర్చామని నగర పోలీసు అధికారులు తెలిపారు.



రెక్కీతోటే మొదలయ్యే ప్రణాళికలు...

★ క్రిస్మస్-కొత్తసంవత్సరం-సంక్రాంతి.. వరుస పండగలు వచ్చే ఈ నెలలో జులు చోరులకు మంచి అవకాశం. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ్‌బంగ, బిహార్ తదితర రాష్ట్రాల నుంచి చోరులు విశాఖ వచ్చేస్తుంటారు. వీరంతా రైళ్లలో జనరల్ బోగీలు ఎక్కి నగరానికి చేరుకుంటూ ఉంటారు.

★ వీరిలో కొందరు ప్లాస్టిక్ బొమ్మలు, వస్తువులు, బుడగలు అమ్మేవారిలా నటిస్తూ పగలంతా వీధుల్లో తిరుగుతుంటారు. ఎక్కడెక్కడ తాళాలు వేసిన ఇళ్లు ఉన్నాయి.. ఎక్కడెక్కడ అద్దెకిచ్చే గృహాలున్నాయి.. ఒంటరి మహిళలు, వృద్ధులు జీవించే ఇళ్ల ఆనుపానులను గుర్తించి చోరీలకు ప్రణాళికలు వేసుకుంటున్నారు.

★ 2017లో కేవలం ఇళ్ల దొంగతనాలే 372 నమోదయ్యాయి. వీటిలో సుమారు 150 వరకూ 2016 డిసెంబరు 20 నుంచి 2017 జనవరి 20లోపు జరిగినవే కావడం విశేషం.

ఈ జాగ్రత్తలు తీసుకోండి...

తాళాలను సరైనవి వాడాలి. లావుగా ఉండేవి వాడడం వల్ల వాటిపై సుమారు 8 టన్నుల ఒత్తిడి పడినా పగలవు. వాటిని తెరిచే సమయంలో ఎక్కువ శబ్దాలు రావడం వల్ల పక్కవారికి తెలిసే అవకాశం ఉంటుంది.



రక్షణ చట్రాలను వేసుకునేటపుడు వాటిని గోడల్లోకి లోతుగా దించే ఏర్పాట్లు చేసుకోవాలి. అదికూడా బలమైన ఇనుప రాడ్లను ఉపయోగించి వాటిని తయారుచేసుకోవాలి.

ప్రతి ఇంటికీ, అపార్ట్‌మెంట్‌కు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

ఒంటరిగా జీవించే మహిళలు, వృద్ధులు పక్క వారితో సత్సంబంధాలు కలిగిఉండాలి. అలాగే బంధువుల ఫోన్‌నెంబర్లను 'ప్రయారిటీ' జాబితాల్లో ఉండేలా చూసుకోవాలి.



అప్రమత్తం చేస్తున్నాం...: ఇళ్లల్లో చోరీలకు చెక్ పెట్టడానికి పోలీసులు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారు. దీనికి ప్రజలు కూడా సహకరించాలి. యాప్‌లను ఉపయోగించుకోవడం, స్టేషన్‌లో సమాచారమివ్వడం, డయల్ 100కు ఫిర్యాదు చేయడం వంటి పక్కా వ్యవస్థలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు స్వీయ అవగాహన, రక్షణపై కూడా ప్రజలు దృష్టి పెట్టాలి. –ఎస్.వరదరాజు, నగర నేర విభాగపు ఏడీసీపీ

2017 జనవరి 1నుంచి డిసెంబరు 25 వరకూ జరిగిన చోరీల వివరాలు

పద్ధతులు	నమోదైన కేసులు	ఛేదించినవి
నగదు కోసం చేసిన హత్యలు	02	00
దోపిడీలు	43	01
పగటి సమయంలో ఇళ్ల చోరీలు	87	06
రాత్రి సమయంలో ఇళ్ల చోరీలు	285	08
గొలుసు దొంగతనాలు	117	02
నగదు సంబంధిత చోరీలు (ఆర్డనరీ చోరీలు)	559	18

2017లో చోరీలు... మన అజాగ్రత్తలు...

★ నగరంలో కొత్తగా నిర్మిస్తోన్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో హంగులపై దృష్టి పెడుతున్నారు కానీ రక్షణను అంతగా పట్టించుకోవడంలేదు.

28 ప్రధాన ద్వారానికి ఆనుకునే పెద్ద కిటికీని ఏర్పాటుచేస్తున్నారు. దానిపక్కనే గడియ పెడుతున్నారు. కిటికీ అద్దం పగలకొడితే గడియను తేలిగ్గా తీసేయవచ్చు. ఇలాంటి కేసులు నగరంలో 2017లో 28 నమోదయ్యాయి.

42 కొన్ని ఇళ్లకు రక్షణ గ్రిల్స్‌ను ఏర్పాటుచేసుకుంటున్నారు. ఇటీవలి కాలంలో 'లైట్ వెయిట్' అంటూ కొత్తరకం గ్రిల్స్ వస్తున్నాయి. వీటి ధరకూడా తక్కువగాఉంటోంది. చాలామంది వీటినే ఇళ్లకు వేస్తున్నారు. వీటివల్ల ఎలాంటి ఉపయోగం ఉండడం లేదు. ఆ గ్రిల్స్‌ను చోరులు తేలిగ్గా ఛేదించి ఇళ్లలోకి ప్రవేశిస్తున్నారు. ఇలాంటి కేసులు నగరంలో 42 నమోదయ్యాయి.

8 విశాఖలో అపార్టుమెంట్ సంస్కృతి బాగా పెరిగింది. కానీ ఎదుటి ఫ్లాట్‌లో ఎవరుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చాలామంది చేయడంలేదు. దీని వల్ల ఆ ఫ్లాట్‌లో యజమానులు ఉంటున్నారో లేక మరెవ్వరైనా చొరబడ్డారో కూడా తెలియని పరిస్థితి ఉంది. యజమానుల్లా చొరబడి సొమ్మును చుట్టేసిన ఘటనలు 8 వరకూ నమోదయ్యాయి.

31 ఇళ్ల ద్వారాలకు అమర్చే గొళ్లాలు కూడా బలంగా ఉండడం లేదు. బిల్డర్లు ఖర్చు తగ్గించుకోవడానికి తక్కువ ధర ఉన్నవి, మన్నిక లేని గొళ్లాలను ఇళ్లకు అమర్చుతున్నారు.

39 ఇళ్లకు వేసే తాళాలు కూడా నాసికరమైనవే ఉంటున్నాయని పోలీసుల పరిశీలనలో తేలింది. రూ. 50 లక్షలు పెట్టి ఇల్లు కొంటున్నా.. దానికి రెండు మూడు వేల ఖరీదైన తాళం కప్పను వేయడంలో మాత్రం అందరూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాసిరకమైనవి, డూప్లికేట్ తాళం కప్పలు వేయడం వల్ల అవి సులువుగా తెరుచుకుంటున్నాయి.

34 నిద్రించే సమయంలో మన అలవాట్లు కూడా చోరులకు వరమవుతున్నాయి. బీరువాలకు సంబంధించిన తాళాలను నిద్రించే సమయంలో ప్రధాన కప్‌బోర్డులో పెట్టడం, లేదా తలగడ కింద పెట్టడంతో దొంగలు నేరుగా ఆయా చోట్ల తడిమేసరికి అవి వారి చేత చిక్కుతున్నాయి. నగరంలో ఈ పద్ధతిలో చోరీలు 34 జరిగాయి.



నీటి సంపు నుంచి బహుళ అంతస్తుల భవనంలోని వివిధ భాగాలకు ఏర్పాటు చేసిన పైపులైను



పట్టించుకోకుంటే... మంటే

ఈనాడు, విశాఖపట్నం

అధ్యయనం

ఇటీవల ముంబయిలోని బహుళ అంతస్తుల భవనంలో ఓ పబ్‌లో అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మన నగరంలోనూ తరచూ బహుళ అంతస్థుల భవనాలు, వాణిజ్య సముదాయాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. విద్యుదాఘాతమో, నిర్లక్ష్యమో కారణమేదైనా మూల్యం భారీగా చెల్లించుకోవాల్సిన పరిస్థితి.

అగ్ని ప్రమాదాల నిరోధానికి ముందస్తు చర్యలు అవసరం

ఉపకరణాల వినియోగంపైనా అవగాహన కీలకం



సంపు నుంచి ప్రతి అంతస్తుకు ఏర్పాటు చేసిన పైపులైను వ్యవస్థ, ప్రతి అంతస్తులోని లోపలి భాగాలకు నీటిని పంప్ చేయడానికి సిద్ధంగా ఉంచిన హైడ్రాంట్ వ్యవస్థల ట్యూబులు, ప్రతి అంతస్తు నుంచి బయటకు రావడానికి వీలుగా ఏర్పాటు చేసిన అత్యవసర మెట్లు

నగరంలో వేల సంఖ్యలో బహుళ అంతస్థుల భవనాలున్నాయి. 18 మీటర్ల ఎత్తులోపు ఉన్న ఐదంతస్థుల అపార్ట్‌మెంట్లకు, 15 మీటర్లలోపు ఎత్తున్న వాణిజ్య భవనాలకు అగ్నిమాపకశాఖ అనుమతి అవసరం లేదు. దీంతో చాలా భవనాల్లో అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయడం లేదు. భవనాల్లో అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థలు, పరికరాల వినియోగంపై అందరికీ అవగాహన ఉంటే మంచిదని ఆ విభాగ అధికారులు సూచిస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు.

ఇటీవల కాలంలో నగరంలో 18 మీటర్లకు మించి నివాస భవనాలు, 15 మీటర్లకన్నా ఎక్కువ ఎత్తుతో వాణిజ్య సముదాయాల నిర్మాణాలు పెరిగాయి. వీటిల్లో అగ్నిప్రమాద నిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి పక్కాగా ఉన్నాయని అగ్నిమాపకశాఖ అధికారులు నిర్ధరించిన తరువాతే ఆయా భవనాల్లో నివసించడానికిగానీ, వ్యాపార కార్యకలాపాలు సాగించుకోవడానికిగానీ అనుమతులిస్తున్నారు.



ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన నీటిని బహుళ అంతస్తుల భవనంలోకి తరలించడానికి వీలుగా ఏర్పాటు చేసిన పైపులైను

నీటి అందుబాటే కీలకం......

★ భవనాల్లో అగ్ని ప్రమాదం సంభవించినపుడు మంటలను ఆర్పడానికి నీరు అత్యవసరం. భవనంలో ఏ మూల ప్రమాదం సంభవించినా అక్కడికి నీటిని తరలించేలా పైపులైను వ్యవస్థలుండాలి. ఇందుకోసం భారీ సంపులను నిర్మిస్తారు. ప్రమాదం సంభవించినపుడు ఆ సంపు నుంచి నీటిని పైపుల్లోకి పంపడానికి వీలుగా మోటారుకు అనుసంధానం చేసి ఉంచాలి.

★ ప్రతి అంతస్తులోని అన్ని ఫ్లాట్లలోకి వెళ్లడానికి వీలుగా నీటి ట్యూబులను సిద్ధంగా ఉంచుకోవాలి. అవసరమైన సందర్భాల్లో వాటిని వినియోగించుకోవడానికి రెడీమేడ్ హైడ్రాంట్ వ్యవస్థలుంటాయి. వీటితో సులభంగా నీటిని ఫ్లాట్లలోకి తీసుకెళ్లొచ్చు.

★ బయట నుంచి ట్యాంకర్లతో నీటిని తెచ్చినప్పుడు భవనంపై చల్లడానికి వీలుగా ఒక పైపును భవన సముదాయం ప్రహరీ వద్ద సిద్ధంగా ఉంచాలి.

★ నిర్ణీత సంఖ్యలో ఫైర్ ఎక్స్‌ట్వింగ్విషర్లను అందుబాటులో ఉంచాలి.

★ మంటలను ఆర్పడంలో మట్టితొట్టెలు కూడా కీలకపాత్ర పోషిస్తాయి. వాటిని కూడా సిద్ధంగా ఉంచుకోవాలి.

★ ఆసుపత్రులు, భారీ వాణిజ్య సముదాయాల్లో ప్రమాదం జరిగినప్పుడు మెట్ల మార్గానికి ప్రత్యామ్నాయంగా మరో అత్యవసర మెట్ల మార్గాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి.

★ అపార్ట్‌మెంట్‌పైన నిర్మించుకునే ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి అన్ని అంతస్తుల్లోకి నీరు పుష్కలంగా అందేలా పైపులైను వ్యవస్థ ఏర్పాటు చేసుకోవచ్చు.

★ భవనాల సెల్లార్లలో నీటి స్ప్రింక్లర్ల వ్యవస్థలు పకడ్బందీగా అమర్చుకోవచ్చు.

శిక్షణ మరో కీలక విషయం....: అగ్నిప్రమాద నిరోధక వ్యవస్థలు, ఉపకరణాల వినియోగంపై చాలామందికి అవగాహన లేదు. వాణిజ్య సముదాయం, అపార్ట్‌మెంట్ కమిటీల వారు కోరితే అగ్నిమాపకశాఖ అధికారులను అక్కడికి వచ్చి సమగ్ర శిక్షణ ఇస్తారు. ఏయే పరికరాలుండాలి? ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలో అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక వ్యవస్థలు పకడ్బందీగా పనిచేస్తున్నాయా? లేదా? అన్నదాన్ని మధ్యమధ్యలో పరిశీలిస్తుండాలి. మోటార్లు పనిచేస్తున్నాయో లేదో సరిచూసుకుంటుండాలి.

అందుబాటులోకి ముందస్తు హెచ్చరిక సెన్సర్లు....: అగ్ని ప్రమాదాలను సమర్థంగా నివారించే ప్రత్యేక సెన్సర్లు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. కాస్త పొగ రాగానే అవి క్షణాల్లో గుర్తించి భారీ శబ్దాలను మోగిస్తాయి. ఆ వెంటనే అప్రమత్తమై ప్రమాద ప్రాంతాన్ని గుర్తించి మంటలను ఆర్పేయొచ్చు.

★ ఆ సెన్సర్లను పైపులైను వ్యవస్థలకు అనుసంధానిస్తే.. అలారమ్ మోగగానే పొగ వస్తున్న ప్రదేశంలో ఉన్న స్ప్రింకర్లు నీటిని వాటంతటవే విడుదల చేసే వ్యవస్థలూ అందుబాటులో ఉన్నాయి.

వ్యక్తిగత జాగ్రత్తలు కీలకం....: ● వంటగ్యాస్ స్టౌవ్‌ల పైపును ఏడాదికోసారి మార్చుకోవడం మంచిది. అది ఐ.ఎస్.ఐ. నాణ్యత ప్రమాణాల మేరకు ఉందో లేదో చూసుకోవాలి. ● స్టవ్‌ను ఆన్ చేసి సిమ్‌లో ఉంచి ఇతర పనుల్లో నిమగ్నమవుతుంటారు. ఒక్కోసారి స్టవ్ ఆరిపోయి గ్యాస్ వ్యాపించినా సకాలంలో గుర్తించే పరిస్థితి ఉండదు. ఇది ప్రమాదాలకు దారి తీస్తుంది. ● ఇళ్లల్లో విద్యుత్తు వైరింగు అమర్చి పదేళ్లు దాటితే నిపుణులతో తనిఖీ చేయించడం మంచిది. ఎక్కడైనా లోపాలుంటే వెంటనే సరిచేసుకోవచ్చు.



సంపు నుంచి నీటిని వేగంగా వివిధ అంతస్తుల్లోకి పంపడానికి వీలుగా అందుబాటులో ఉంచిన మోటార్లు



మంటలను ఆర్పడానికి వీలుగా సిద్ధంగా ఉంచిన పైపులైన్లు, వాల్వులు, ట్యూబులు



ఉపకరణాల పనితీరుపై అవగాహన అవసరం: అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అందరికీ కనీస అవగాహన ఉండాలి. ఫైర్ ఎక్స్‌ట్వింగ్విషర్లను, హైడ్రాంట్ వ్యవస్థలను ఏ విధంగా ఉపయోగించాలి? ప్రమాదాల్లో ఉన్నవారిని ఏ విధంగా రక్షించాలన్న అంశంపై అవగాహన పెంచుకోవాలి. చాలా సందర్భాల్లో గందరగోళంతో తొక్కిసలాట జరిగి చనిపోతుంటారు. అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వారు ప్రతీ అంతస్తుకు నీటి సరఫరా ఉండేలా పైపులైను వ్యవస్థను సిద్ధంగా ఉంచుకోవాలి. – జి.వి.ఎస్.రామ్‌ప్రకాశ్, డి.ఎఫ్.ఒ.

క్లిక్... క్లిక్...

రుమాళ్లే సుమండీ..



నునులేత రంగుల్లో అందాలు చిందిస్తోన్న ఈ కుండీలు ఎంత బాగున్నాయో కదూ! కానీ ఇవి సిమెంటుతో చేసినవి మాత్రం కాదు. ఒంటిని తుడుచుకునే టర్కీ టవళ్లను చిక్కని సిమెంటులో ముంచి.. కుండీల ఆకారంలో ఉన్న పెట్టెలో సర్దారు. ఆ సిమెంటు బిగిసిపోయాక వాటికి రంగులు వేసేసరికి ఇలా తయారయ్యాయన్నమాట. వాటిలో పూలు వంటివి వేసుకుని ఇంటిముందు అలంకరణగా ఉంచారు.

ఫొటోలు: గోపి, ఈనాడు

బాల్‌బ్యాడ్మింటన్‌లో... మన వెలుగులు

క్రీడా మాణిక్యాలు

న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

మూడేళ్లుగా రాణిస్తున్న విశాఖ క్రీడాకారులు

శ్రీలంక టూర్‌కి ఎంపికైన దేవిక

బాల్‌బ్యాడ్మింటన్... ఒకప్పటి గ్రామీణ క్రీడ ఇది. ఇప్పుడు నగరాల్లో కొత్త వెలుగులు పూసుకుంది. ముఖ్యంగా విశాఖలో వెలుగులీనుతోంది. పాఠశాలల్లోనో.. ఇంటివద్దనో సరదాగా రాకెట్ పట్టి నేర్చుకున్న ఆట ఇప్పుడు జాతీయ వేదికలపై పతకాల పంట పండిస్తోంది. పదునైన సర్వ్‌లు.. తెలివైన డ్రాప్‌లు.. బోల్తా కొట్టించే డ్రైవ్‌లు.. సుదీర్ఘ ర్యాలీలతో అదరగొడుతున్నారు. నిన్నమొన్నటి దాకా జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించిన విశాఖ క్రీడాకారులు ఇటీవల జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఇప్పుడు అంతర్జాతీయ పోటీలకు సిద్ధమవుతున్నారు.



అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన దేవిక

బాల్‌బ్యాడ్మింటన్ క్రీడకు విశాఖలో ఆదరణ బాగా పెరుగుతోంది. వాల్తేరు, రైల్వే స్టేడియం, పోర్టు అకాడమీ (సాలిగ్రామపురం)లలో ఈ క్రీడను ప్రాక్టీస్ చేస్తూ వందలాది మంది పిల్లలు కనిపిస్తుంటారు. ఇక జిల్లాలోనైతే వాడచీపురుపల్లి, ఎలమంచిలి, కోటవురట్ల తదితర ప్రాంతాల్లో ఈ ఆటను ఆడుతున్నారు. డిసెంబరు 26 నుంచి 30వ తేదీ వరకూ ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన 37వ సబ్‌జూనియర్ జాతీయస్థాయి పోటీల్లో విశాఖ క్రీడాకారులు ఎ.పి.జట్టుకు ప్రాతినిథ్యం వహించి సత్తాచాటారు. ఆ టోర్నీలో బాలుర జట్టు స్వర్ణాలు కైవసం చేసుకోగా, బాలికల జట్టు రజతాలు కొల్లగొట్టింది.



జాతీయ సబ్‌జూనియర్ పోటీల్లో స్వర్ణ పతకాలు గెలుపొందిన ఎ.పి.బాలుర జట్టు

పునాదులు వేసిన పోలీసు అధికారి

పోలీసు అధికారి కౌముది నగర పోలీసు కమిషనరుగా పనిచేసే సమయంలోనే బాల్‌బ్యాడ్మింటన్‌కు నగరంలో మంచి పునాది వేశారు. అచ్యుతాపురం మండలం నునపర్తిలో 62 సెంట్ల పోరంబోకు భూమిని ఈ క్రీడ కోసం కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. అక్కడ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా సంఘం ఓ క్లబ్‌ను ఏర్పాటుచేసి, వాటిలో మూడు కోర్టులు నిర్మించారు. దీంతో అక్కడ రోజూ పదుల సంఖ్యలో క్రీడాకారులు సాధన చేస్తూ బాల్ బ్యాడ్మింటన్‌లో ఉన్నత స్థానాల వైపు సాగుతున్నారు.

శిక్షణ శిబిరాలు...

జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు నగరంలోని పోర్టు ఉన్నత పాఠశాల వద్ద గల బాల్‌బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. గత నెలలో సబ్ జూనియర్ నేషనల్స్ పోటీలకు వెళ్లే ఆంధ్ర జట్టుకు ఇక్కడే శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి క్రీడాకారులకు శిక్షణ అందించారు. 13 మంది చొప్పున బాలుర, బాలికల జట్టుకు ఉచిత వసతి సౌకర్యాలతో పాటు క్రీడా సామగ్రి, టీషర్టులు వంటివి ఇచ్చి వారిని మరింత ప్రోత్సాహించారు.

జాతీయస్థాయి పోటీల్లోనూ...

జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో విశాఖ క్రీడాకారులు సత్తాచాటుతున్నారు. ధనలక్ష్మి, శ్రీదేవి, కావ్యశ్రీ, ఆర్. వేణు, వీరుబాబు, గణేష్, జి. హేమంత్ తదితర క్రీడాకారులు జాతీయస్థాయి సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో తిరుగులేని క్రీడాకారులుగా తయారయ్యారు. భవిష్యత్‌లో వీరంతా అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

సత్తా చాటిన పదోతరగతి బాలిక

వాడచీపురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న బాలిక కె.దేవిక అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైంది. త్వరలో శ్రీలంకలో పర్యటించనున్న భారత జట్టుకు ఈమె ప్రాతినిధ్యం వహిస్తోంది. 2017లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన దేవిక అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని పీఈటీ నానాజీ, బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు తెలిపారు.



జిల్లాలో మరింత అభివృద్ధి దిశగా..: గ్రామీణ క్రీడగా ఉన్న బాల్‌బ్యాడ్మింటన్‌ను నగరానికి తీసుకొచ్చాం. ఇక్కడ శిక్షణకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఇప్పటి వరకూ విశాఖ నుంచి ఎంతో మంది క్రీడాకారులు పతకాలు గెలుపొందుతూ వస్తున్నారు. స్కూల్‌గేమ్స్‌లో కూడా మన క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. -సిహెచ్.వెంకట్రావు, కార్యదర్శి, జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం

యువత మక్కువ చూపుతున్నారు: బాల్‌బ్యాడ్మింటన్‌లో విశాఖ నుంచి అద్భుతమైన క్రీడాకారులు తయారవుతున్నారు. ఈ క్రీడపై యువత ఆసక్తి కనబరుస్తోంది. జూనియర్స్ అండర్-19 విభాగంలో జాతీయస్థాయి పోటీల్లో ఎనిమిదేళ్ల తరువాత ఎ.పి.జట్టుకు బాలురకు స్వర్ణాలు, బాలికలకు కాంస్యాలు వచ్చాయి. భవిష్యత్‌లో రాష్ట్రం నుంచి మంచి జట్లు తయారయ్యేందుకు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.



– ఆర్.వెంకట్రావు, ఏపీ బాల్‌బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి



CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Alphabets
Re-defining Technology
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Apartment Flats available for Sale at Sheelanagar Cost per Sft.: 2500/- Cont: 9494166863, 0891-2574666.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

2 BHK NEW FLATS FOR SALE



Luxury Finishing, Excellent Elevation, GF Reserved only for Parking, Ready to Occupy walking distance from Airport, 700 meters from NH.
www.abhiramhomes.com
Kakani Nagar, NAD Kotha Road,
9948350002/ 7799333442

AGRIBUSINESS

FOR SALE

బల్క్ కొబ్బరి మొక్కలు అమ్మకం 6-7 Fts. కొబ్బరి మొక్కలు అమ్మకమునకు కలవు విశాఖపట్నం కొంత్యాం Ph: 9000598666, 9493768777.

AUTOMOTIVE

VEHICLES WANTED

Wanted Tata Indica, Tata Indigo, Swift D-Zire for Dry Lease ✆ 9494467595, 7702011223.

BOOK YOUR CLASSIFIED
[illegible]
UPTO 5 LINES - 510/- + 5% GST
3 ADS SPL. PACKAGE - 1300/-
Please Call:
80085 97604, 80087 09365

BUSINESS SERVICES

BUSINESS OFFER

ICMAS - Abacus & Vedic Maths Franchisee for Rs.25K only, Ltd. Centers Available, Cont. 9290446775/ www.icmas.info

Wanted Independent Business Associates to do Part / Full Time work in wellness Industry to make Extra Income. Age 25+ ✆ 7842176975.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉండి ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారయ్యేవి కొంటాం, అగ్రిమెంట్. నవదీప్ ఎంటర్‌ప్రైజెస్. ✆ 84668 78284.

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్‌బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీ స్టాల్స్ కొరకు సంప్రదించండి. ★ అమలాపురం మరియు విశాఖపట్నం. Contact: 90141 42345.

CCTV

CC TV Sales & Services, Installation, AMC Wifi Cams Price- 3,000/- Best offers for Apartment ✆ 9393345689, 8686045689.

BUILDING & CONSTRUCTION

మీ విలువైన ఇంటి స్థలాలకు (Sites) లేఅవుట్‌లో స్థలాలకు ఫెన్సింగ్ పోల్స్ వేయబడును & ఇంటి స్థలాలకు బలమైన రాయితో పునాది కట్టబడును ✆ 8074433077.

COMPUTERS

కేవలం 2 Hoursలో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద IInd hand Laptop & Computers అమ్మబడును, కొనబడును. Cont: 9866321992.

EDUCATION

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Dwarka Nagar, Vizag. 0891-2543786, 80083 03655

SPOKEN ENGLISH

'Business English' for Working Professionals. Drafting, Spoken English Mails, Letter Writing. ✆ 0891-6674888/ 99591 29888.

HOME TUTIONS

"ACHIEVERS" HOME Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

JOB TRAINING

Medical Transcription Online & In House Training by Exp. Faculty, with Job Asst., Option to work from Home after Training at Vizag. Housewives, Rtd., Persons also welcome. Ph: 8367665511 / 9502112288.

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Sreams Eligible. ✆ 73964 94115, 91339 57644.

HEALTH CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి/ తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, స్టేషన్ రోడ్, ప్రతీనెల 5, 19 తేదీల్లో మందులు.

PILES

మూలవ్యాధి భగందరము ఫిషర్ (స్పెషలిస్ట్) రోగము ఎంత పాతదైనా గ్యారంటీ నివారణ Dr. ప్రేమ్‌కుమార్, B.Sc., BAMS, Dr. దీప్తి, Dip. సింగ్‌హోటల్ జం॥ వైజాగ్, న్యూగాజువాక, BC రోడ్ ✆ 9866070593, 8309200608.

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

చెదలు 5సం॥ వారెంటీతో నివారణ. వాసనరాని, మరకలు పడని కెమికల్స్. ఇల్లు విడిచి వెళ్లనవసరం లేదు. బొద్దింకలు జెల్‌తో 24 గం॥ల్లో నివారణ. టార్గెట్ పెస్ట్ కంట్రోల్స్ ✆ 9246416417

INDUSTRY

Earth Movers Hire Hydralic Roller available for Rent. Ph: 9000598666, 9966777773.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

దక్షిణ కెనరా ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ జ్యోతిష్య, వాస్తు నిపుణులు పండిట్ శ్రీ జె.డి. రావుగారు మీ యొక్క దీర్ఘకాలిక సమస్యలు, విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఆరోగ్య, ఆర్థిక సమస్యలు, భార్యభర్తల వివాదాలకు త్వరిత మరియు శాశ్వత పరిష్కారమును వెంటనే చెప్పగలరు. వివరాలకు వెంటనే సంప్రదించండి. ✆ 99486 23227.

PEOPLE CARE

OLD AGE HOME

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

3 BHK Flat 2270 Sft. N/F & S/F at Plot No.36 Doctors Colony, Seethammadhara. Ready to Start. Contact: 9866611179 / 9640755318.

2 BHK 1025 Sft 3rd Floor Gitam College Main Road, Lift, Car Parking, Yendada. ✆ 8099920300.

100% Bank Loan Buy New Apartment with 0% Down Payment & Registration Charges Free as special offer. ✆ 9703400023/ 27.

Dabagardens 2 BHK 960 Sft 10 Yrs Old. 100% Vastu Lift, Woodwork, C. Park @ Nellore Mess @ 40L. No Brokers. ✆ 9000796797, 9989681808.

Sft 2200/- only. 1600 SFt 3 BHK, 1st Floor Flat at Chinamushidiwada E/F ready to occupy. 5000/- Per Sq.Y. @ Pendurthi. ✆ 99512 44727, 94945 13707.

3 BHK (1200 Sft.) Bookings open for East & West facing at 100 Ft. Road Gajuwaka Good Vasthu & Price Ph: 9505210255.

3 BHK Flat for Sale 1490 Sft. E/F Flat No.107 2nd Floor Green- Meadows Near Ele. Sub Station, R&B Jn. Madhavadhara Vizag-18 ✆ 9949798460, 9949990191.

34 లక్షలు, 3 బెడ్ రూమ్ ఫ్లాట్, 1420 Sft, ఈస్ట్ ఫేసింగ్, సెకండ్ ఫ్లోర్, 2 కార్ పార్కింగ్, లిఫ్ట్, షీలా నగర్ దగ్గర, హైవేకి 1KM, రిజిస్ట్రేషన్ చార్జీలు ఫ్రీ. క్యాష్ పార్టీస్ స్పెషల్ డిస్కౌంట్ ✆ 9059119567

HOUSE FOR SALE

At Vizag House with VUDA LP No. Construction Cost Per Sft. Rs. 1499/- Plots Avl 90, 167, 180, 200, 267 Sq.Yds. (1) Near Vizag City at "Y" Jn., Near IIM Dorathota Bheemili Road (2) Atchutapuram (3) Pendurthi in Gated Community. 65% Bank Loan. Venugopal, Director, Diamond Home Projects. 7995881655.

Independent House 3 Floors 100 Sq.Yds North Facing at BVK College Backside Road, Dwarakanagar, Vizag. ✆ 7995106813.

800 SFt 2 BHK Flat E/F & 183 Sq.Y. VUDA Layout Bit for Sale @ Bheemunipatnam Bank Colony. Contact: ✆ 82971 30888.

పెందుర్తి BRTS రోడ్డుకు అతి దగ్గర్లో Opp. నవ్యవికాస్ స్కూల్ 145 గజాలు E/F అండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న 2 B/R డీలక్స్ ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం. 9985799178.

అనకాపల్లి ఆనందినిహోమ్స్‌లో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి. Cont: 9502839924, 9848039898.

ఆనందపురం హైవేకి 0.5KMలో ఇండివిడ్యువల్ హౌస్ 35 L (167 Sq.Y) 48 Acrs లో మెగా గేటెడ్ కమ్యూనిటీ ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్. ✆ 96403 00089.

నూతన సంవత్సర & సంక్రాంతి పండుగ బంపర్ ఆఫర్స్! 148 గ॥ ఇండిపెండెంట్ హౌస్ రూ॥ 23 లక్షలు 111 గ॥ ఇండిపెండెంట్ హౌస్ రూ॥ 16 లక్షలు మాత్రమే. ✆ 96032 67283/ 92476 34212.

LAND FOR SALE

3 Acres Land for Sale at Bheemili, Ready to Construct 267 Yds VUDA Plot for Sale at Satya Kalyani, Layout. ✆ 99894 58845.

పెందుర్తికి 12 KM దూరంలో గుల్లేపల్లి K. సంతపాలెంలో హైవేకు 2nd బిట్ సుమారు 2 Acr. అవుట్‌రేట్‌కు కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్ పార్టీస్ మాత్రమే. ✆ 81215 32500.

PLOT FOR SALE

Mega Township @ Anandapuram R.Tallavalasa VUDA Plots & 2 BHK Houses in Fully Developed & Residential Area. Spot. Reg. ✆ 97030 12206.

NH-16 Facing VUDA approved Gated Community Plots @ Tagarapuvalasa with 75% Loan available on Market Value. Ph: 7799322211.

VUDA Aprvd Plots INS Kalinga Behind Nr. Dorathota Road, Bheemili, Nidigattu, L.P. No. 42/17, All Faces & Spot Reg. Ct: ✆ 93983 09489.

Commercial Plot 450 Sq.Yds G+1 2 Floors Old House Sale. At Ramatalkies North 40' Road Size 51x80 Venugopal. ✆ 79958 81655.

PLOT FOR SALE
YENDADA Prime location
40x60: 267 sq yards,
East facing open plot for sale.
Contact Genuine buyers only.
+918374241999

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

గుంటూరు బస్టాండ్‌కు 3 KM దూరంలో 8 లైన్ల హైవే ప్రక్కన సర్వీస్ రోడ్డుకు దగ్గరలో తిరుమల గార్డెన్ 360 అపార్ట్‌మెంట్స్ ముందు ఉ॥ ఫేసింగ్ 496 గ॥లు, డెవలప్‌కు. ✆ 92908 05154.

చోడవరం కంటే ముందు 2 బస్సురోడ్లకు 2 ఊర్ల మధ్యన వెంటనే ఇళ్లు కట్టుకునేల కరెంటు, వాటర్, కాలువలు కట్టిన 200, 234 చ॥గ॥ 2 ప్లాట్లు కలవు. చ॥గ॥ రూ॥ 2500/- ✆ 9700477222.

సవరవిల్లి, భోగాపురం NH5కి 1 KM దగ్గరలో ఉడా ప్లాట్స్ LP నెం.తో అతి తక్కువ ధరలకే అమ్మకమునకు కలవు. స్పాట్ రిజి॥ 8790816762, 7981599300.

కొత్తవలస టౌన్ పరిధిలో తక్షణమే ఇల్లు కట్టుకొనే ఫెసిలిటీతో బిల్డింగ్‌లకు అనుకొని రైల్వేస్టేషన్ దగ్గర్లో 30 ఫీట్ రోడ్స్‌తో స్థలం చ॥గ॥ 2900/-కే ✆ 8121532500.

తగరపువలసకు 1KMలో అతితక్కువ ధరలో ఉడా ప్లాట్స్ కలవు. చ॥గ॥ 8,500/- మాత్రమే. Contact: 9618885533.

కొత్తవలసలో గోల్డ్‌స్టార్ జంక్షన్ దగ్గర ప్లాట్స్ అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. (ప్లాట్స్ రోడ్డుకు ఆనుకొని యున్నవి). Cont.: 6281962575, 6281950265 (No Mediators).

పెందుర్తికి అతి సమీపంలో పూర్తి డెవలప్‌మెంట్స్‌తో NH-5 6 లైన్ల రోడ్డు ఫేసింగ్ వుడా ప్లాట్స్ బ్యాంక్ లోన్‌తో కలవు. స్పా॥రి॥ ✆ 7993311229.

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggs TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేర్. (25 సం॥ల సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

TO-LET

WANTED

Wanted: 75 Hp Powerతో 2000 SFt పైన ఇండస్ట్రియల్ షెడ్ విశాఖ పరిధిలో కావలెను. ✆ 99495 38698, 99597 56291.

JOBS

Medical Coding Medlines Provides Training with Placement Guidance in just 45 days. ✆ 9866444667, 6646606. www.medlines.in

Grow- better sKills and better Jobs looking for a Job? We Offer training and employment with reputed Companies. Ph: 7337550603. @ Anakapalli.

Part/Fulltime Jobs Online Promotion for all Students, Employees, Housewifes for a Free Demo & Training. Tech Media. ✆ 72074 14075.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpin-fratech@yahoo.in.

Wanted: Urgent Office Staff 2 No's (Female only) Languages: Hindi & Telugu, Sal: 8000/- to 10,000/-+ T.A. Ph: 9706618915.

Experienced & Trained Lady Teachers to Teach English, Social Studies & Telugu for Mid School Candidates who have studied in English Medium Schools only need apply Olivet School, Ph: 2569859.

Req 50 (Nos) Promoters Q: 10th Sal: 12,000/- take Home P/M 2 (Nos) Supervisors Q: Degree Sal: 17,500/- + D.A+TA 120/- Take Home for PPMS Pvt Ltd Location: Tagarapuvalasa, Anandapuram, Sontyam, Devarapally, Achyuthapuram ✆ 7288878860/ 9963324449

Walk-in- Interview: 30 Yrs Success fully Completed Org Reqd "Managers" (M/F) Age: 30+, Any Degree. Salary+ Perk+ Allowances Negotiable at the Time of Interview on 5th & 6th Jan. Part Time Jobs also avble. ✆ 98493 47874.

Wanted Personal Assistant (M) for Male MBA Student for Motivation & Helpings at Seethammadhara. ✆ 8247429749, 9866914254.

Anu Marketing Service Reqs. (1) Telecallers-5 (2) Pickup Exe-5 (3) Marketing Exe-5 for Bank Sector. Salary:- 6,000/-- 20,000/- PM ✆ 87127 07429/ 70950 44579.

We Provide Good Opportunities to Earn Unlimited Legal Income for M/F, Degree (Pass/ Fail) No Age Bar. ✆ 91770 84813.

Free Home Management Training & Placement. Qlf: 10th to Degree (P/F) Age: 21 to 30 Yrs. Cont: IAHMT Maddilapalem, Vizag. 7799234584, 9912945144.

Urg Req ITI/ Diploma/ B.Tech (Fitters, Electrical, Mechanical) Loc: Vijayawada Sal: 8-12K Ph No: 98855 93300, 93987 02519.

An ISO Company Req. GM's / AGM's Age: 30+ Working / VRS / Retd. / Housewifes Packages Interview on 5th, 6th, 7th Sri Devi ✆ 8309310958, 9652358296.

Arogya Mitra Foundation Require (1) Office Incharge (M/F) Graduate Rtd./VRS. Govt. Empls: 17K (2) Office Asst. (F) Graduate & System knowl, S: 12K (3) Reception (F) Inter, S: 9K (4) Personel Secretary (M/F) Degree & System knowl. willing to Travel to AP for all Dist. S: 18K Age: 22 to 35 yrs. Send CV: hrarogyamitra@gmail.com ✆ 9493864099.

Car Driver (I20) with Experience at Waltair Salary+TA Provided Ph: 9052525255.

Jobs/ Part/Full India Leading Bank based Comp. Hiring M/F, Retired/ VRS/ State/ Central/ PVT/ Public Ltd Employes, Housewives, NRI's all other Financial Professionals. Sal: 3.6 PA, Incentive, PF, Medical Benefits etc. Age: 30-70 Yrs. ✆ 70327 54133.

Walk in Interview @ Gajuwaka & Siripuram (1) Beauty Therapist - 3 Nos. (2) Hair Stylist Men - 3 No's. (3) Spa Therapist - 2 No's. Good Salary According experience Contact: 8977223000, 0891-6900555.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ యొక్క MVP బ్రాంచికి AGM కావలెను. స్త్రీ/పు. వయస్సు:- 25 సం॥ పైబడి. రిటైర్డ్ కూడా అర్హులే. ఫుల్/ పార్ట్‌టైమ్. సెలెక్ట్ అయిన వారికి మంచి ప్యాకేజి కలదు. ✆ 92466 74326.

హెల్పర్స్ స్త్రీ/పు బేటా 300/- + భోజనం 10 To 10 ఎంపికైన వారిని నెల జీతానికి తిలక్ గార్మెంట్స్ ద్వారకానగర్, వైజాగ్. ✆ 7659961994.

SBCO గాజువాక ఆఫీస్‌లో జాబ్ చేయుటకు 10th, ఇంటర్ (పా/ఫె) కల్గిన 26 సం॥లోపు యువకులు కావలెను. ఎటువంటి అనుభవం అవసరం లేదు. Ph: 9133447272.

మంచి లీడింగ్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు ఏజెంట్స్ కావలెను. కమీషన్ గజంనకు 500/- ✆ 9849011203.

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

Airtel పోస్టుపెయిడ్ కోసం పనిచేయుటకు టెలికాలర్స్ (F) కావలెను. అర్హత: ఇంటర్ & above. మంచి జీతం+ ఇన్సెంటివ్. రైల్వే కాలనీ. ✆ 89788 32668, 70953 60313.

ఉచిత శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు Hardware & Retail కోర్సుల్లో ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశం. ✆ 96424 34570, 95733 44477.

ఫొటోషాప్ డిజైనర్స్ (M/F) (2) హెల్పర్స్ (M) ప్రింటింగ్ యూనిట్‌కు కావలెను. Nr. C.M.R. సెంట్రల్, రేసపువానిపాలెం. ✆ 90000 50000 (కాల్: 10 AM- 8PM) deccandigitals@gmail.com

సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. గాజువాక ఆటోనగర్‌లో పనిచేయుటకు. జీ:- 7000-10,000/-. వయస్సు: 25-45. ✆ 99666 82926/ 83280 86183.

అవకాశాలు కోసం ఎదురుచూస్తున్న వారికి ఒక కంపెనీలో పార్ట్/ఫుల్ టైం వర్క్ చేసుకునే అద్భుత అవకాశం Q: డిగ్రీ, ఏజ్: 24+ ✆ 9849170937

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం, విశాఖపట్నంలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్‌లు పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, విశాఖపట్నం ✆ 7995599940

కంప్లీట్ DTP, ఫొటోషాప్ డిజైనింగ్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చి వెంటనే మా ద్వారా ఖచ్చితమైన జాబ్ అసిస్టెన్స్ ఇవ్వబడును (M/F) శాలరీ: 10-15 వేలు. Q: 10th పాస్ / ఫెయిల్ ✆ 7286849692.

ఉద్యోగం లేదని చింతించకండి. Animation, డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్ వర్కింగ్, రిటైల్ సేల్స్‌ల్లో ఉచిత శిక్షణ, ఉచిత ఉపాధి కల్పించబడును. ✆ 9618812967, 7702877622.

SBI Lifeలో సేల్స్ ఆఫీసర్స్ M/F కావలెను. Q: 10th+ & Govt. & Pvt. Rtd. ఎంప్లాయిస్, H.వైఫ్స్, బిజినెస్ పర్సన్స్, Ex. సర్వీస్‌మెన్స్ పాన్‌కార్డుతో సం॥ P.M. 10-30K. ✆ 9347225447.

Grow సంస్థవారు దివ్యాంగులకు జాబ్స్ స్కిల్స్ నందు శిక్షణ ఇచ్చి గౌరవ వేతనంతో కూడిన జాబ్స్ కల్పిస్తాం అని భరోసా ఇస్తున్నాం. @ Murali Nagar Ph: 9177758751.

అర్జెంట్‌గా అనుభవం కాలిగిన Tipper Driverలు కావలెను మరియు Model LPK 2518 Tipper Enggageకు కావలెను. age limit-below 50 years. Ph: No: 8186840554.

Tally, Hardware & Networking కోర్సులు నేర్చుకొని మేము చూపించే సంస్థల్లో ఉద్యోగవకాశాలు పొందండి. దివ్యాంగులకు ఉచితం. అనుదీప్ అకాడమీ. Gpt. Ph: 7032352333

SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీషు నేర్పించి ఉద్యోగ అవకాశం కలదు. ఉచితంగా హాస్టల్ 7702855999, 7382766511.

"కస్టమర్‌కేర్ ఆఫీసర్"గా పనిచేయుటకు వయస్సు 30 సం॥ పైబడి డిగ్రీ కలిగిన స్త్రీ/పు॥ మరియు రిటైర్డ్/ VRS/ గృహిణులు కావలెను. నోఫీల్డ్ వర్క్. ఫుల్/ పార్ట్‌టైమ్ శిక్షణ ఇవ్వబడును. సెలెక్ట్ అయినవారికి ఆకర్షణీయమైన ప్యాకేజీ కలదు. ఇంటర్వ్యూలు:- ఈరోజు & రేపు జరుగును. ✆ 9492455254.

SBI లైఫ్‌లో పనిచేయుటకు అడ్వైజర్స్ P/F టైమ్ కొరకు Telecallers కావలెను. ✆ 7981007139.

వైజాగ్‌లోని ప్రముఖ కంపెనీకి Apartments Sales చేయుటకు Sales Managers కావలెను. Sal: Rs. 15K- 40K జీతంతోపాటు జీవితంలో స్థిరపడాలి అనుకునేవారు మాత్రమే ఫోన్ చేయండి. ✆ 97034 00018/47.

శ్రీరామ్‌లైఫ్‌లో పనిచేయుటకు యూనిట్ మేనేజర్స్ కావలెను. జీతం: 19,000 + Inc. Qlf: డిగ్రీ Age: 25పైన ఏదైనా మార్కెటింగ్‌లో 5 సం॥ అనుభవం. 9666331353, 9885361543.

ఏ బాదరబందీలేని పూర్తిగా వుండిపోయి కాలేజీలో వంట చేయుటకు వంట మనిషి/ రిసెప్షనిస్ట్/ టెలికాలర్స్ కావలెను ✆ 7416582345, 9703539999.

Parttime & Fulltime Jobs: కూర్మన్నపాలెంలో గల మా బ్రాంచ్‌కి పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ వర్క్ చేయుటకు Computer Operators (F) కావలెను. జీతం: 7,000/- నుండి ప్రారంభం. వయస్సు 25 సం॥లోపు ✆ 97034 00047/48.

వైజాగ్‌లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్స్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన & రిటైర్డ్ ఉద్యోగులు / గృహిణులు కావలెను. ✆ 8332003304, 7675955586.

SBI లైఫ్‌లో కన్సల్టెంట్స్, SO's కావలెను. పార్ట్‌టైమ్ కొరకు Rtd. VRS, హౌస్‌వైఫ్స్, బిజినెస్‌మెన్, టీచర్స్ ఆడిటర్స్. Age: 28-60 పాన్‌కార్డుతో సంప్ర: ✆ 88863 93888.

ఉద్యోగఅవకాశం ISO కంపెనీకి M/F 30+, Rtd. Govt స్టేట్/ సెంట్రల్ టీచర్స్, మార్కెటింగ్ వాళ్లు కావలెను. గృహిణులకు ప్రాధాన్యత నోఫీల్డ్‌వర్క్ అధిక ఆదాయం పొందండి. సం॥ 5, 6, 7 ✆ 99497 16877.

IOCL పెట్రోల్‌పంపులో పనిచేయుటకు అమ్మాయిలు/ అబ్బాయిలు కావలెను. పద్మశ్రీ హాస్పిటల్ ప్రక్కన, శాంతిపురం, వైజాగ్. సం॥ వేళలు 10 to 8 PM Ct: 78423 35592, 80748 01947.

MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpop-corn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

ACCOUNTING

అక్కౌంటెంట్ పనులను నేర్చుకోండి. (GST, TDS, ESI, PF, Tally, Business Accounts) ఇనిస్టిట్యూట్ ఫర్ అక్కౌంటెంట్స్, జడ్జికోర్టు బస్టాఫ్ దగ్గర. ✆ 93929 59527.

SECURITY GUARDS

పరవాడ, షీలానగర్, డాక్‌యార్డ్ పరిసర ప్రాంతంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గ్లోబ్ డిటెక్టివ్ ఏజెన్సీ ✆ 7799018456.

10వ తరగతి పాస్/ ఫెయిల్ నుండి డిగ్రీ చదివిన నిరుద్యోగులు విశాఖ సిటీ, రూరల్ ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, మంచి జీతంతో పాటు మాజీ పోలీసు/ డిఫెన్సు అధికారులచే ట్రైనింగ్ ఇవ్వబడును యూనిక్ సర్వీస్, సిరిపురం జంక్షన్, వైజాగ్ ✆ 7416441841, 7981379652.

ఎక్స్ సర్వీస్‌మెన్ గాజువాకలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు CRPF/ RPF ఎక్స్ సర్వీస్‌మెన్ కావలెను. జీతం రూ॥ 18000/- A.P. Secure సర్వీసెస్ ప్రై లిమిటెడ్ ✆ 9949788147.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

13రో॥ నేపాల్ ముక్తినాథ్ యాత్ర:- కాశీ, లుంబిని, జనక్‌పూర్, పోక్రా, పశుపతినాథ్: రైల్లో యాత్ర తేది: 11-3-2018 మనిషి ఒక్కరికి: 19,999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

శ్రీలంక శాంకరీదేవి యాత్ర * 23/1/18 * 8 రో॥ * కొలంబో * ట్రింకోమలి * జాఫ్నా * సీతాదేవి వనవాసం * ఆంజనేయస్వామి * సుబ్రహ్మణ్యంస్వామి * శ్రీ భువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ ✆ 98496 56525/ 81215 56525.

10 రో॥ బద్రీయాత్ర:- హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్ రైల్లో యాత్ర. తేది: 10-06-18, మనిషి ఒక్కరికి 11,999/-. Shree Rajesh Travels, Vizag. 9347559136, 9963186928.

భద్రాచలం- గోదావరినదిపై బోటుయాత్ర * 2 రో॥ * 15/01 రాత్రి * పాపికొండలు * పేరంటాలపల్లి * పోచారం * పర్ణశాల * ద్వారకాతిరుమల * మద్ది ఆంజనేయస్వామి * భువనేశ్వరి ట్రావెల్స్. ✆ 98496 56525/ 98669 55238.



వీసెజ్‌లో... ఏం జరుగుతోంది..?

న్యూస్‌టుడే, కూర్మన్నపాలెం

కంచే చేను మేస్తే... అన్న చందంగా కాపలా కాయాల్సిన అధికారులే అసాంఘిక కార్యకలాపాలకు సహాయ సహకారాలు అందిస్తుంటే... బాధితుల బాధ వినేదెవరు..? బాధితులు వెళ్లి అన్యాయం జరిగిందని భద్రతాధికారులను అడిగితే... సర్దుకుపొమ్మని చెప్పారంటే... భద్రత వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉందో తెలుస్తోంది.


వీసెజ్ ముఖద్వారం

- వసూళ్లపైనే దృష్టి పెడుతున్న రక్షణ సిబ్బంది
- నామమాత్రంగానే తనిఖీలు, భద్రతపై నీలినీడలు

దువ్వాడ ప్రత్యేక ఆర్థిక మండలి (వీఎస్ఈజెడ్)లో సుమారు 60 పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు, అధికారులకు భద్రత కల్పించాల్సిన రక్షణ వ్యవస్థ డొల్లబోయింది. ఇటీవల గిరిజన దివ్యాంగ బాలికపై జరిగిన అత్యాచారం వ్యవహారంలో అసిస్టెంటు సెక్యూరిటీ అధికారి మాటూరి సూర్యప్రకాశరావు అరెస్టు కావడంతో భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సెజ్ పరిధిలో ఉన్న రక్షణ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ... ప్రైవేటు సెక్యూరిటీపైనే ఆధారపడుతుండడమే దీనికి కారణం.

భద్రతకు భరోసా ఏదీ..?

సంస్థలో కార్మికుల భద్రతకు సరైన భరోసా లేకుండా పోయింది. కేవలం 8 మంది సిబ్బందితోనే సంస్థ సెక్యూరిటీ వ్యవస్థ నడుస్తోంది. ఒకరు అసిస్టెంటు సెక్యూరిటీ అధికారి కాగా, మిగిలిన ఏడుగురు గార్డులు. ఇటీవల ఘటన జరిగిన సమయంలో ఓ గార్డు మద్యం సేవించినట్లు గుర్తించిన అభివృద్ధి కమిషనర్... అతడిని విధుల నుంచి తాత్కాలికంగా తొలగించారు. దీనికి తోడు సెక్యూరిటీ అధికారి కూడా అరెస్టు కావడంతో... ప్రస్తుతం 6 గార్డులే ఉన్నారు.


ప్రధాన రహదారి పక్కన పనులు చేస్తున్న కూలీలు

ప్రధాన రహదారిలో రక్షణ కరవు..

సెజ్ పరిధిలోని 60 పరిశ్రమలకు వెళ్లేందుకు నిర్మించిన ప్రధాన రహదారిలో రక్షణ చర్యల్లేవు. దువ్వాడ ప్రధాన ముఖద్వారం మొదలుకుని సత్తివానిపాలెం వద్ద ఉన్న సంస్థ బయటి గేటు వరకు సుమారు 8-10 కిలోమీటర్ల పొడవున్న రహదారి నిర్మానుష్యంగా ఉంటోంది. ఎక్కడా సెక్యూరిటీ సిబ్బంది ఉండరు. ఇటీవల బాలికపై అత్యాచారం జరగడానికి ఇదీ ఓ కారణమే. ఈ రహదారి వెంబడి తోట పనులు చేసే మహిళలు, బాలికలే అక్కడక్కడ తారసపడతారు. రహదారికి ఇరువైపులా గుబురుగా పెరిగిన మొక్కలు ఉండటంతో పనులు చేసే వారు భయాందోళన చెందుతుంటారు.

సెక్యూరిటీ లోపభూయిష్టం..

వేలాది మంది కార్మికులు ప్రధాన ముఖద్వారం నుంచే లోపలకు వెళ్లాల్సి ఉంది. ఆ సమయంలో ప్రైవేటు రక్షణ సిబ్బంది తనిఖీలు చేస్తుంటారు. దాదాపు 26 మంది ప్రైవేటు రక్షణ సిబ్బంది పని చేస్తున్నట్లు దస్త్రాల్లో చూపిస్తున్నారు. పరిపాలనా విభాగంతో పాటు ఇతర పనులకు వీరినే వినియోగించడంతో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంస్థలోని ఉన్నతాధికారులు తమ సొంత అవసరాలకు సెక్యూరిటీ గార్డులను వినియోగించుకుంటున్నారని కార్మికుల ఆరోపణ.

సీసీ కెమెరాలు ఉన్నా..

సీసీ కెమెరాల్లో చిక్కిన అత్యాచార ఘటన ఫుటేజీలు ఏమయ్యాయన్నది ఇంకా తేలాల్సి ఉంది. ప్రధాన రహదారి వెంబడి మొత్తం 12 చోట్ల కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి సంబంధించిన పూర్తి వ్యవస్థ అసిస్టెంటు సెక్యూరిటీ అధికారి గదిలోనే ఉంది. ఆయా చిత్రాలను పరిశీలించిన తర్వాత... ఏం జరిగిందో పోలీసులు తెలపాల్సి ఉంది. అసలు ఆ కెమెరాలు పని చేస్తున్నాయా...? అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

యార్డులో కాసుల 'వేట'

సరకులు రవాణా చేసే వాహనాలు నిలిపి తనిఖీలు చేసే కేంద్రం... సెక్యూరిటీ గార్డులకు కాసుల వర్షం కురిపిస్తోంది. నిత్యం అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో సంస్థ ప్రధాన ముఖద్వారానికి సమీపంలోనే యార్డు నిర్మించారు. ఇక్కడకు ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలూ వస్తుంటాయి. సెక్యూరిటీ సిబ్బంది సదరు వాహనాల డ్రైవర్ల నుంచి నిత్యం వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



సరైన భద్రత లేదు

వేలాది మంది కార్మికులు పని చేస్తున్న సెజ్‌లో సరైన భద్రత చర్యలు లేవు. నామమాత్రపు రక్షణ చర్యల వల్లే అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నాయి. సెజ్ లోపల మహిళలకు భద్రత లేదనడానికి రెండు రోజుల కిందట గిరిజన బాలికపై జరిగిన అత్యాచారమే నిదర్శనం. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలి.

– బి.వెంకట్రావు, దళిత హక్కుల పోరాట సమితి

గిరిజన బాలికపై అత్యాచారం... అమానుషం



మాటలు రాని గిరిజన బాలికపై అత్యాచారం చేయడం దారుణమైన ఘటన. నిందితులను కఠినంగా శిక్షించి.. బాధితురాలికి న్యాయం చేయాలి. పొట్టకూటి కోసం నామమాత్రపు జీతాలకే పని చేస్తున్న మహిళలపై ఇలాంటి చర్యలకు పూనుకోవడం సరికాదు. మహిళలకు కనీస రక్షణ కల్పించడంలో సెజ్ అధికారులు విఫలమయ్యారు.

–ఎంబీ సత్యవతి. ఐద్వా నాయకురాలు

ఉక్కు కార్మిక సంఘాల ఆందోళన

ఉక్కునగరం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలో 2012లోనే 10 శాతం వాటాను ఉపసంహరించుకున్నామని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి విష్ణుదేవ్‌సాయి తెలపడంలో ఉక్కు వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కర్మాగారాన్ని కాపాడాలంటూ గురువారం కార్మిక సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. సిటూ ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం కూడలిలో ధర్నా చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఒప్పంద కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సంఘ జాతీయ సమితి సభ్యుడు బి.వెంకటరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కర్మాగారాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇటువంటి కుట్రలను ఎంతమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు. తెలుగునాడు స్టీల్ వర్కర్స్ యూనియన్ సంఘ ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు మాట్లాడారు. ఏఐటీయూ సీటీయూ నాయకులు సీహెచ్.సన్యాసిరావు, ఎన్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సిటూ నాయకులు

డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు సన్మానం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను విశాల విశాఖ మాదిగ సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ద్వారకానగర్‌లోని హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ చూపుతున్నారన్నారు. వుడా మాజీ వీసీ ఎస్ఏ రెహమాన్ మాట్లాడుతూ విశాఖ వంటి ప్రతిష్ఠాత్మక నగరానికి ఇన్‌ఛార్జిగా ముఖ్యమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను నియమించారని, ముఖ్యమంత్రికి ఉన్న నమ్మకంతోనే ఇది సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో మాదిగ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను సన్మానిస్తున్న రెహమాన్, మాదిగ సంఘాల నాయకులు

నేడు ఆరోగ్యమంత్రి కామినేని రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖల మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఈనెల 5వ తేదీ శుక్రవారం విశాఖకు రానున్నారు. ఆరోజు సాయంత్రం విజయవాడ నుంచి వచ్చే విమానంలో రాత్రి 7.40 గంటలకు విశాఖకు చేరుకుంటారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌లో మంత్రి పాల్గొని అదే రోజు రాత్రి 11.55 గంటల ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో తిరుగు ప్రయాణమవుతారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గా మీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీ సాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

సెనేట్ సభ్యురాలిగా డాక్టర్ దేవిమాధవి


బి.దేవిమాధవికి నియామకపత్రం అందచేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఆరోగ్యశాస్త్రాల విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యురాలిగా ఆంధ్ర వైద్యకళాశాల ఎస్‌పీఎం విభాగం ప్రొఫెసరు డాక్టర్ బి. దేవిమాధవి నియమితురాలయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జారీ చేసిన నియామక ఉత్తర్వులను ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.సుధాకర్ గురువారం డాక్టర్ దేవిమాధవికి అందించారు. అయిదుగురు ప్రొఫెసర్లతో ప్రభుత్వం కొత్తగా సెనేట్ కమిటీ ఏర్పాటు చేసింది. ఆంధ్ర వైద్య కళాశాల నుంచి డాక్టర్ దేవిమాధవికి అవకాశం కల్పించారు.

జెర్రిపోతులపాలెం బాధితులకు అండగా ఉంటాం

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ హామీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జెర్రిపోతులపాలెం ఘటనలో గాయపడ్డ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. ఆయన గురువారం గవర్నర్ బంగ్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి వినతులను స్వీకరించారు. తదుపరి జెర్రిపోతులపాలెం నుంచి వచ్చిన బాధిత కుటుంబాలను కలిశారు. ఘటనకు దారి తీసి పరిస్థితులు, ప్రభుత్వం నుంచి అందిన సహాయంపై ఆరా తీశారు. ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ డీడీ రమణమూర్తి, పోలీసు, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. బాధ్యులపై నమోదైన కేసులను అధికారులు కారెం శివాజీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దళిత సంఘాల నుంచి వినతులను స్వీకరించారు. శివాజీ మాట్లాడుతూ దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఇంతవరకు 261 వినతులందాయని, వాటిని పరిష్కరించాలని అధికారులకు అందించామన్నారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


గవర్నర్ బంగ్లాలో వినతులు స్వీకరిస్తున్న కారెం శివాజీ

బాలికకు పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దువ్వాడలోని సెజ్‌లో అత్యాచారానికి గురైన ఎస్టీ బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెంశివాజీ హామీ ఇచ్చారు. ఆయన గురువారం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధిత బాలికను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తక్షణమే రూ. 2.50 లక్షల చెక్కును అందజేశామన్నారు. ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. ఆసుపత్రికి వచ్చిన శివాజీ తొలుత సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి, ఆర్ఎంవోలు డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, డాక్టర్ బంగారయ్య తదితరులతో సమావేశమై బాలిక ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు పుష్పా శ్రీవాణి కూడా వీరి వెంట ఉన్నారు.



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2} nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1. \qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{V^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume, T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainty. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O}_2$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O}_2$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: Δ G° = –2.303 RTlog K_c

= –2.303 × 8.314 × 300 × log 10

= –2.303 × 8.314 × 300 × 1 = –5.744 K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

= [3 × (–393) + 81] – [9.7 + 3(–110)]

= –778 K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H^+]

pH = –log [5 × 10^{-2}] = –[log 5 + log 10^{-2}]

= –[0.6990 – 2] = 1.3010

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = –log[OH^-]= –log[1.1 × 10^{-7}] = 6.96

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH = –log[OH^-] = –log[10^{-1}] = –(–1) = 1

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration pH = –log [H^+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?



Writer:
G.Shashi Kumar
Subject Expert

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: $E > A = B \geq C \leq H > N$

Conclusions: I. $E > N$ II. $C < E$

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as $E > C$ is true, obviously $C < E$ also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: $E \geq V$, $K = V$, $K > P$, $W \leq P$, $W = X$.

Conclusions: (i) $X < V$ (ii) $W = K$

By combining the above statements, we get

$E \geq V = K > P \geq W = X$

From this as $V > X$ follows $\Rightarrow X < V$ also follows

As $K > W$ follows $W = K$ does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions $A \leq B$ and $B > C$ definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

From Choice (1) $A \leq B$ is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), $C \leq D = E < B \geq F \geq A$, from this $A \leq B$ as well as $B > C$ both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions $K < V$ and $Z \geq S$ definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), $K < V$ is true but $Z \geq S$ is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions $K < V$ and $Z \geq S$ are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions $X > S$ and $A \leq X$ are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

$T \geq S > V \geq X$, $S = L \leq D = A$

Combining the two statements

$X \leq V < S = L \leq D = A$

From this both the conclusions $X > S$ and $A \leq X$ are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

$N \geq O \geq M ? P \geq D < Q$

D ★ O means $D < O$, in order to make $D < O$ true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions $A > D$ and $F \leq B$ should be definitely false.

From (1), we have $A > D$ is true. So (1) cannot be the answer.

From (2), we have $A < D$ and $F > B$, hence the conclusions $A > D$ and $F \leq B$ definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

పదునెక్కుతున్న పోరాటాలు

ఉత్సాహంగా సాగుతున్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: పోరాటాలు పదునెక్కుతున్నాయి. చివరి బరిలో నిలిచేందుకు ఎవరికి వారే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇటు బంతితో.. అటు బ్యాట్‌తోనే కాదు.. మైదానంలో చురుగ్గా కదులుతూ ప్రత్యర్థి పరుగుల వాన సృష్టించకుండా ఫీల్డర్లు సైతం చెమటోడ్చుతున్నారు. నారాయణ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో జరుగుతోన్న 'స్ప్రైట్ ఈసీసీ కప్-2017' పోటీలు చివరి దశలో మరింత వేడిని పుట్టిస్తున్నాయి.

భీమిలి జీవీఎంసీ మిని గ్రౌండ్‌లో

జయహో 'చైతన్య'



చైతన్య ఇంజినీరింగ్ కళాశాల జట్టు 25 పరుగుల తేడాతో రఘు డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత చైతన్య జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 93 పరుగులు చేసింది. పి.శరన్‌తేజ 50 పరుగులు చేశాడు. తర్వాత రఘు జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 68 పరుగులే చేసి ఓటమి పాలైంది.

'వాకోవర్'తో సాయిగణపతి విజయం

మరో మ్యాచ్‌లో సాయిగణపతి ఇంజినీరింగ్ జట్టుకు వాకోవర్ విజయం లభించింది. ప్రత్యర్థి జట్టు సుజన కాలేజ్ ఆఫ్ ఫార్మశీ జట్టు గైర్హాజరైంది.



డాల్ఫిన్ స్పోర్ట్స్ గ్రౌండ్ నియర్ ఐఎన్ఎస్ శాతవాహన



ఉత్కంఠ పోరులో టి.ఎస్.ఆర్.టి.బి.కె. జట్టు గెలుపు

టి.ఎస్.ఆర్.అండ్ టి.బి.కె. డిగ్రీ జట్టు ఒక పరుగు తేడాతో అనిట్స్ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత టి.ఎస్.ఆర్ అండ్ టి.బి.కె. జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 81 పరుగులు చేసింది. అనంతరం అనిట్స్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 80 పరుగులు చేసి లక్ష్యం ముంగిట బోల్తా పడింది. సందీప్ 5 వికెట్లు తీశాడు.

విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు అలవోక విజయం

విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 7 వికెట్ల తేడాతో వెల్ఫేర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ జట్టుపై విజయం సాధించింది. తొలుత వెల్ఫేర్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లకు 79 పరుగులు చేసింది. అనంతరం విశాఖ టెక్నికల్ క్యాంపస్ జట్టు 9.1 ఓవర్లలో 3 వికెట్లకు 80 పరుగులు చేసి విజయాన్నందుకుంది.



కైలాసగిరి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో..

విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు ఘనవిజయం

విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 8 పరుగుల తేడాతో డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ జట్టుపై ఘనవిజయం సాధించింది. తొలుత విజ్ఞాన్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 92 పరుగులు చేసింది. వై.రాకేష్ 41 పరుగులతో రాణించాడు. అనంతరం డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 9 వికెట్లకు 84 పరుగులే చేసి ఓటమి పాలైంది.



గాయత్రి విద్యాపరిషత్ జట్టు గెలుపు



గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ జట్టు 46 పరుగుల తేడాతో వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టుపై గెలుపొందింది. తొలుత గాయత్రి జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లకు 101 పరుగులు చేసింది. తర్వాత విజ్ఞాన్ జట్టు 9.5 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది.

ప్రిజమ్ జట్టు భారీ విజయం



ప్రిజమ్ డిగ్రీ, పీజీ కళాశాల జట్టు 61 పరుగుల తేడాతో విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ జట్టుపై భారీ విజయం నమోదుచేసింది. తొలుత ప్రిజమ్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 109 పరుగులు చేసింది. సోమేష్‌కుమార్ 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం విశ్వనాథ జట్టు 8.3 ఓవర్లలో 48 పరుగులకే అంతా అవుటయ్యారు.

05-01-2018 శుక్రవారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి Vs గాయత్రి విద్యాపరిషద్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ

ఉదయం 10.30 గంటలకు: సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది

మధ్యాహ్నం 12.30 గంటలకు: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, దువ్వాడ Vs టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక

06-01-2018 శనివారం మ్యాచ్‌లు

కైలాసగిరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్, విశాఖపట్నం

ఉదయం 8.30 గంటలకు: ప్రిజమ్ డిగ్రీ & పీజీ కాలేజి (or) గాయత్రి విద్యాపరిషద్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, మధురవాడ Vs సాయిగణపతి ఇంజినీరింగ్ కాలేజి, గిడిజాల Vs చైతన్య ఇంజినీరింగ్ కాలేజి, కొమ్మాది

ఉదయం 10.30 గంటలకు: విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ Vs విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, దువ్వాడ (or) టి.ఎస్.ఆర్. & టి.బి.కె. డిగ్రీ కాలేజి, శ్రీనగర్, గాజువాక

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

క్రీడాకారులకు అందుబాటులో వైద్య సేవలు

విశాఖ క్రీడలు: క్రీడాకారులు గాయాల బారిన పడినా, అనారోగ్యానికి గురైనా వారికి తక్షణమే వైద్యసేవలు అందించేందుకు 'ఈనాడు' వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచింది. భీమిలి మైదానం వద్ద టి.సుబ్బరామిరెడ్డి సేవా పీఠం అంబులెన్స్‌ను, కైలాసగిరి పోలీసు పరేడ్ గ్రౌండ్ వద్ద కళాఆసుపత్రి అంబులెన్స్, శాతవాహన డాల్ఫిన్ స్పోర్ట్స్ కాంప్లెక్సు గ్రౌండ్ వద్ద డాక్టర్ కూటికుప్పల సూర్యారావు ఆసుపత్రి అంబులెన్స్‌లు, వైద్యసేవలు అందించారు.



చదరంగంలో ఎత్తులు వేస్తున్న క్రీడాకారులు

చెస్ విజేత విశాఖ ఓడరేవు జట్టు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అఖిల భారత ప్రధాన ఓడరేవుల ఉద్యోగుల క్రీడలు రెండో రోజు గురువారం పోర్టు స్టేడియంలో ఉత్సాహంగా కొనసాగాయి. టేబుల్‌టెన్నిస్, చదరంగం, క్యారమ్స్‌లలో పలు పోర్టులకు చెందిన క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. చదరంగం పోటీల్లో విశాఖ పోర్టు జట్టు విజేతగా నిలిచింది. ముంబయి, చెన్నై పోర్టు జట్లు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. టేబుల్ టెన్నిస్ పోటీల్లో విశాఖ జట్టు తృతీయస్థానంతో సరిపెట్టుకోగా, క్యారమ్స్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. క్యారమ్స్‌లో చెన్నై పోర్టు ప్రథమ, ముంబయి ద్వితీయ, జేఎన్‌పీటీ పోర్టు తృతీయ స్థానాల్లో నిలిచాయి. టీం ఈవెంటు టేబుల్‌టెన్నిస్‌లో ముంబయి, కోల్‌కతా పోర్టు జట్లు ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి.

ఉత్సాహంగా అంతర్ వర్సిటీ క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: దక్షిణ భారత అంతర్ వర్సిటీ క్రికెట్ పోటీలు గురువారం ఉత్సాహంగా కొనసాగాయి. గీతం, విజయనగరం, పోర్టు, రైల్వే తదితర మైదానాల్లో పోటీలు జరిగాయి. ఆయా వేదికల వద్ద జరిగిన మ్యాచ్‌లలో విక్రమ సింహపురి వర్సిటీ జట్టు 53 పరుగుల తేడాతో ధార్వాడ్ వర్సిటీ జట్టుపై, ఏఎన్‌యూ గుంటూరు జట్టు 167 పరుగుల తేడాతో తమిళనాడు సెంట్రల్ వర్సిటీ జట్టుపై, శాతవాహన వర్సిటీ జట్టు 52 పరుగుల తేడాతో కారుణ్య వర్సిటీ జట్టుపై, అమృత విశ్వవిద్యాపీఠ్ జట్టు 18 పరుగుల తేడాతో గాంధీగ్రామ్ వర్సిటీ జట్టుపై, ఎం.జి. వర్సిటీ జట్టు 116 పరుగుల తేడాతో వీఐటీ వర్సిటీ జట్టుపై, అగ్రికల్చరల్ వర్సిటీ జట్టు 3 వికెట్ల తేడాతో కొచ్చిన్ వర్సిటీ జట్టుపై, అన్నా వర్సిటీ జట్టు 144 పరుగుల తేడాతో కేరళ సెంట్రల్ వర్సిటీ జట్టుపై, కాలికట్ వర్సిటీ జట్టు 6 వికెట్ల తేడాతో తమిళనాడు వర్సిటీ జట్టుపై విజయాలు నమోదు చేశాయి.



వావ్.. వలడర్

సందడి చేసిన మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా నగరంలో సందడి చేశారు. ఈ ఏడాది మిస్ వరల్డ్ ఆస్ట్రేలియాగా ఎన్నికైన ఎస్మా వలడర్ కాకినాడలో ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తూ గురువారం విశాఖ వచ్చారు. ఎంవీపీకాలనీ సెక్టారు-11లోని చెరుకూరి రంగనాథ్ నివాసానికి వచ్చి, ఆ కుటుంబసభ్యులతో కొద్దిసేపు గడిపారు. ఫ్యాషన్‌డిజైనింగ్‌లో రాణిస్తున్న రంగనాథ్ కుమార్తెలు సంపత్ భవ్య, సౌమ్యారావు రూపొందించిన 8 రకాల డిజైనింగ్ డ్రెస్‌లను ఎస్మా వలడర్ ధరించి సందడి చేశారు. దీనికోసం ప్రత్యేకంగా ఫోటోషూట్‌ను ఏర్పాటు చేశారు. సృజనాత్మకతతో సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా దుస్తులను రూపొందించారని ఎస్మా వలడర్ భవ్య, సౌమ్యలను అభినందించారు. అవకాశాల కోసం ఎదురుచూడకుండా, వాటిని సృష్టించుకునే పనిలో యువత నిమగ్నమైందని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం ఆమె కాకినాడకు రోడ్డు మార్గంలో వెళ్లారు.



సంపత్ భవ్య, సౌమ్యారావులతో మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా ఎస్మా వలడర్

'లైట్' తీసుకుంటున్నారు

ఇష్టానుసారంగా యువత జోరు

సందర్శకులకు, పర్యాటకులకు వుడా పార్కు దరి లైట్‌హౌస్ పైనుంచి నగరాన్ని సందర్శించేందుకు అనుమతులు ఇస్తున్నారు. లోపల నుంచి మెట్ల మార్గంలో పైభాగం వరకు చేరుకోవచ్చు. లోపల అంతస్తుల వద్ద కిటికీలు సైతం ఉన్నాయి. అయితే పైకి ఎక్కిన యువత ఫోటోల కోసమంటూ చివర భాగం వరకు వచ్చి గెంతులువేయటం, కిటికీల వద్ద కూర్చొని అసభ్యకరంగా ప్రవర్తించటం చేస్తున్నారు.

ఏపాటి నిర్లక్ష్యంగా ఉన్నా, పట్టుతప్పినా కిందకు పడిపోయే ప్రమాదం ఉంది. వద్దని అక్కడి సిబ్బంది చెప్తున్నా పట్టించుకోవడం లేదు.

న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

ఫోటో: గోపి



ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: పైపై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 క్రిరాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్. విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్‌డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్‌డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్‌డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లికార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI: **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO: ఉదయం: 06-00 ది నేక్స్ట్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, మధ్యాహ్నం: 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్నాక్స్: ది గ్రేటర్ గుడ్.

నేటి నుంచి చేతివృత్తుల ఉత్పత్తుల ప్రదర్శన

సీతంపేట: స్వదేశీ వస్తువులు, చేతి వృత్తుల ఉత్పత్తుల ప్రదర్శనను ఈ నెల ఐదు నుంచి 8 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు సి.బి.ఎం.డి కన్వీనర్ ఎం.ఎం.ఎన్.పరశురామ రాజు చెప్పారు. గురువారం రామాటాకీస్ దరి సి.బి.ఎం.డి. కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. భారతీయ చేతి వృత్తి ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తొలిసారి 2002లో ఇలాంటి ప్రదర్శనశాల నిర్వహించామన్నారు. విశాఖపట్నంలో పదేళ్లక్రితం నిర్వహించారన్నారు. సుమారు 170 వరకు స్టాల్స్ ఉంటాయన్నారు. ఖాదీబండార్ ఉత్పత్తుల నుంచి బొంగు చికెన్ వరకు ప్రదర్శిస్తారన్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రారంభమవుతుందని తెలిపారు.

ఘనంగా కొణతాల జన్మదిన వేడుకలు

చీడికాడ, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు గురువారం చీడికాడ మండలంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి సత్యవతి, పీవీజీ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అప్పలరాజుపురం లలితాదేవి అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేకు కట్ చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులకు భోజనం, పండ్లు, రొట్టెలు, మిఠాయిలు, బిస్కెట్లు వీరు అందజేశారు.

ఏయూలో జీఎస్టీపై సర్టిఫికెట్ కోర్సు

ఏయూ ప్రాంగణం: ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం గూడ్స్ అండ్ సర్వీసు ట్యాక్స్ (జీఎస్టీ)పై నెలరోజుల సర్టిఫికెట్ కోర్సు నిర్వహించనుందని విభాగాధిపతి ఆచార్య జి.సత్యనారాయణ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. కోర్సు చేయాలన్న ఆసక్తి ఉన్న వారు ఈనెల 10వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తు చేయాలని ఆచార్య సత్యనారాయణ తెలిపారు.

తెరపై ఈనాడు

హలో: సంగం, మెలోడి, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్): జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
సప్తగిరి ఎల్ఎల్‌బీ: వెంకటేశ్వర, పరమేశ్వరి పిక్చర్ పేలస్
ఒక్క క్షణం: కిన్నెర, విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2
2 కంట్రీస్ : శ్రీరామా, జోతి
జ్యూమంజి: వెల్కమ్ ది జంగిల్: శ్రీవెంకటేశ్వర, రమాదేవి (11.30, 7.00)
Insidious: The Last Key: శారద
టైగర్ జిందా హై: రమాదేవి (2.30)
అమేజాన్ అడ్వెంచర్: రమాదేవి (10.00)
జవాన్ : విమాక్స్-2
ఇంద్రసేన: విమాక్స్-3
ప్రాజెక్ట్-జెడ్ : లీలామహల్
నీ ప్రేమే నా ప్రాణం : గోకుల్
రాజాది గ్రేట్ : శ్రీకాంతి

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 95; డ్రెస్డ్: 160; స్కిన్‌లెస్: 170. **వెన్‌కాబ్:** ఫారం గేటు ధర: 87; లైవ్: 109; డ్రెస్డ్: 158; స్కిన్‌లెస్: 180. (కిలోకి – రూపాయలలో)

చట్ట వ్యతిరేక వలసలపై ప్రత్యేక దృష్టి

✦ విదేశాల్లో ఉపాధి కోసం వెళ్తున్నవారికి ప్రత్యేక శిక్షణ ✦ కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ

ఈనాడు, విశాఖపట్నం: అరకొర విద్యార్హతలున్నవారు ఎక్కువ జీతాలు వస్తాయని ఆశపడి.. గల్ఫ్‌లాంటి దేశాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ మంత్రి పితాని సత్యనారాయణ



మాట్లాడుతున్న మంత్రి పితాని సత్యనారాయణ

అన్నారు. గురువారం విశాఖలోని ఓ హోటల్‌లో భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (ఓఎంసీఏపీ) సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐవోఎం), ఇండియా సెంటర్ మైగ్రేషన్ (ఐసీఎం) సహకారంతో కార్యశాలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ చట్ట వ్యతిరేక వలసలపై ప్రత్యేక దృష్టి సారించామని.. సురక్షిత పద్ధతిలో ఈ ప్రక్రియ సాగేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు చెప్పారు. ఐసీఎం చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి టి.ఎల్.ఎస్. భాస్కర్ మాట్లాడుతూ వలస వెళ్లేవారికోసం భారత ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఓవర్సీస్ మేన్ పవర్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డాక్టర్ కె.వి. స్వామి మాట్లాడుతూ విదేశాలకు వెళ్లే ముందు ఏపత్రాలు.. ఎలా ఉండాలి.. ఎలాంటి నైపుణ్యం అవసరం, సమస్య వస్తే ఎవర్ని సంప్రదించాలి.. నియామక ఏజెన్సీలు, నైపుణ్య శిక్షణ ఇస్తున్న సంస్థల్లోనూ అవగాహన పెంచాల్సి ఉందన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లాలనుకునే మహిళలకు అక్కడి చట్ట వ్యవహారాలు, భద్రత, ప్రవర్తన, అరబిక్ భాష, బ్యాంకింగ్ సేవలు, ఆరోగ్య జాగ్రత్తలు, శుభ్రత, వంట, ఇతర సేవల్లో ఐదు రోజుల శిక్షణ ఇప్పించి.. ఆ తర్వాత ఉద్యోగావకాశాలూ చూపిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 76740 47499 నంబరుకు కాల్ చేయాలని సూచించారు.

తిరుమలదర్శిని

వసతి: **రూ.500:** మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి. రూ.100: మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి, **శ్రీనివాసం (రూ.200):** మార్చి 1 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి, **దర్శనం: రూ.300 (శీఘ్రదర్శనం):** ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31 వరకు (మార్చి 1, 13, 18న తప్ప) ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : జనవరి 8 నుంచి మార్చి 31 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం జనవరి 15 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265

వెబ్‌సైట్: ttdsevaonline.com

నగరంలో ఈనాడు

✦ ఉదయం 10 గంటలకు హోటల్ గేట్‌వేలో ఇంపాక్ట్ 2018 జాతీయస్థాయి సదస్సు ప్రారంభం

✦ హోటల్ మేఘాలయలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంకు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల బ్యాంకులకు సంబంధించి ఆధార్ నమోదు శిక్షణ కార్యక్రమం

✦ మద్దిలపాలెం కూడలి వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో డీసీఐ ప్రయివేటీకరణపై ప్రజాబ్యాలెట్

✦ జగదాంబకూడలి వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రయివేటీకరణపై ప్రజాబ్యాలెట్

✦ 10.30 గంటలకు డాబాగార్డెన్ ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద డీసీఐ ప్రయివేటీకరణకు ప్రజాబ్యాలెట్

✦ మధ్యాహ్నం 4 గంటలకు హోటల్ దసపల్లాలో విదేశీ వాణిజ్యబిల్లు అంశంపై ముఖాముఖి కార్యక్రమం

✦ సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ప్రజాస్పందన ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ

✦ 7.40 గంటలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాస్‌చే క్రాఫ్టుబజార్ ప్రారంభం

మార్గదర్శి చిట్టి గ్రూపుల వివరాలివీ

విశాఖపట్నం: మార్గదర్శి చిట్‌ఫండ్ సీతంపేట బ్రాంచిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టి గ్రూపుల వివరాలు ఇవీ. అదనపు సమాచారం కోసం బ్రాంచి మేనేజరు కె. రామకృష్ణను సంప్రదించవచ్చు. ఫోన్ నెంబర్లు: 0891-2575562, 2552345, 2573669, 2578833, మొబైల్ నెంబరు: 8008771312, 9848171312.

చిట్టిగ్రూపు	నెలలు	నెలసరి చిట్టి	విలువ	నెల
LT V	50	1,00,000	50,00,000	జనవరి 2018
LT CC	50	60,000	30,00,000	జనవరి 2018
LT D	50	50,000	25,00,000	జనవరి 2018
LT C	50	30,000	15,00,000	జనవరి 2018
LT X	50	20,000	10,00,000	జనవరి 2018
LT UU	50	15,000	7,50,000	జనవరి 2018
LT T	50	10,000	5,00,000	జనవరి 2018
LT S	50	6,000	3,00,000	జనవరి 2018
LT B	50	5,000	2,50,000	జనవరి 2018
LT P	50	4,000	2,00,000	జనవరి 2018
LT A	50	3,000	1,50,000	జనవరి 2018
LT M	50	2,000	1,00,000	జనవరి 2018
LT G	50	1,000	50,000	జనవరి 2018
LT H	50	500	25,000	జనవరి 2018
FT Z	40	25,000	10,00,000	జనవరి 2018
FT N	40	12,500	5,00,000	జనవరి 2018
FT T	40	10,000	4,00,000	జనవరి 2018
FT B	40	5,000	2,00,000	జనవరి 2018
FT W	40	2,500	1,00,000	జనవరి 2018
TT V	30	1,00,000	30,00,000	జనవరి 2018
TT T	30	10,000	3,00,000	జనవరి 2018
TT B	30	5,000	1,50,000	జనవరి 2018
ST VV	25	2,00,000	50,00,000	జనవరి 2018
ST V	25	1,00,000	25,00,000	జనవరి 2018
ST I	25	40,000	10,00,000	జనవరి 2018
ST X	25	20,000	5,00,000	జనవరి 2018
ST T	25	10,000	2,50,000	జనవరి 2018
ST P	25	4,000	1,00,000	జనవరి 2018
ST M	25	2,000	50,000	జనవరి 2018
ST G	25	1,000	25,000	జనవరి 2018



ఈమె పేరు బర్‌బరా ఛబ్రియా. అమెరికాలో హోస్టన్‌కు చెందిన ఈమె ఏడాదికో సారి విశాఖపట్నంలోని తన అత్తమ్మ దగ్గరకు వచ్చి వెళ్తుంటారు. ఇక్కడకు వచ్చినప్పుడల్లా రెండు, మూడు నెలలు ఉండి తిరిగి వెళ్తుంటారు. ఈమె ప్రత్యేకతేమిటంటే... నగరంలో ఉన్నన్ని రోజులూ ఖాళీ సమయంలో వీధి కుక్కలకు బిస్కెట్లు వేస్తుంటారు. రోజుకు దాదాపు పది బిస్కెట్ ప్యాకెట్లను తీసుకొచ్చి వీధి కుక్కలకు పెడుతుంటారు. దాదాపు పదేళ్ల నుంచి ఇలాగే చేస్తున్నాని ఆమె చెబుతున్నారు.



కుక్కలకు ఆహారం పెడుతున్న నరసింహారావు

కడుపు నింపేదొకరు...
కట్టి పడేసేది మరొకరు..!

నగరంలో పెరిగిన వీధి కుక్కలతో ఓపైపు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.... మూగజీవాలపై ప్రేమతో వాటి కడుపు నింపేందుకు ఇంకొందరు కృషి చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం రాత్రి పోర్టు అతిథి గృహంలో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చారు. ఆయన వచ్చే ముందు ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వీధి కుక్కలు జీవీఎంసీ సిబ్బంది పట్టికుని ప్రత్యేక వాహనంలో తరలించారు. అయితే నిత్యం ఆ ప్రాంతంలోని దాదాపు 20 కుక్కలకు స్థానికుడైన నరసింహారావు ఆహారం తెచ్చి పెడుతుంటారు. జీవీఎంసీ సిబ్బంది చర్యలకు కుక్కలన్నీ పారిపోవడంతో... కేవలం నాలుగు మాత్రమే అక్కడికి వచ్చి ఆహారం తిని వెళ్లిపోయాయి. – చిత్రాలు : నాయుడు, ఈనాడు





పోర్టు అతిథి గృహం ప్రాంతంలో వీధి కుక్కలను పట్టి తరలిస్తున్న నగరపాలక సిబ్బంది

విశాఖపట్నంలో సిరి మదుపరుల అవగాహన సదస్సు ఈ నెల 7న

ఈనాడు సిరి ఇన్వెస్టర్స్ క్లబ్ - హెచ్.డి.ఎఫ్.సి. మ్యూచువల్ ఫండ్ మరియు జియోజిత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సు ఈ నెల 7న విశాఖపట్నంలో జరగనుంది. ఈ సదస్సులో ప్రముఖ స్టాక్ మార్కెట్ నిపుణులు పాల్గొని "ఈక్విటీ మార్కెట్‌లు - పెట్టుబడి అవకాశాలు మరియు మ్యూచువల్ ఫండ్స్" పై అవగాహన కల్పిస్తారు. ఈ సదస్సు ఫార్చ్యూన్ ఇన్ శ్రీకన్య, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, విశాఖపట్నం నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. హాజరు కాదలచిన వారు ఉచిత సభ్యత్వ నమోదు కోసం 9618775577 నంబరులో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు. SMS ద్వారా రిజిస్ట్రేషన్‌కు SIRIVSP<space>NAME To 9246190909. ప్రవేశం ఉచితం.



పాదయాత్రగా అప్పన్న చెంతకు...

సింహాచలం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రాంతానికి చెందిన 200 మంది భక్తులు గురువారం పాదయాత్ర చేసి సింహగిరికి చేరుకున్నారు. మండలంలోని బంగారమ్మపాలెం గ్రామస్థులు ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో సబ్బవరం నుంచి కాలి నడకన సింహగిరికి చేరుకుని అప్పన్న స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే భక్తులు పాదయాత్ర చేసి స్వామి సన్నిధిలో పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భీమిలి

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సమీపంలోని ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమపాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతిని గురువారం నిర్వహించారు. చిప్పాడ ప్రాంతంలోని దివీస్ లేబొరేటరీ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దివీస్ డైరెక్టర్ మధుసూదనరావు దివి మాట్లాడుతూ బ్రెయిలీ కృషిని కొనియాడారు. అనంతరం అంధబాలికలచే కేకు కోయించి, అందరికీ పంచారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నూర్జహాన్, దివీస్ సామాజిక విభాగాధికారి ఇ.ఎస్.నాగరాజు, డి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు



గిడిజాలలో జరిగిన జన్మభూమి కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

గిడిజాల(ఆనందపురం), న్యూస్‌టుడే : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ బంటుబిల్లి మణిశంకర్‌నాయుడు అన్నారు. గురువారం గిడిజాల, లొడగలవానిపాలెం, పాలవలస గ్రామాల్లో జన్మభూమి -మావూరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. లొడగలవానిపాలెం సభలో ఎంపీడీవో బి.అరుణశ్రీకి గ్రామస్థులు వినతి పత్రాలను అందించారు.

★ **పాలవలస :** మెట్టమీదపాలెంలో గ్రామంలో ఏర్పాటు చేసిన రొయ్యల కంపెనీ నుంచి వస్తున్న వ్యర్థాలతో రోగాల బారిన పడుతున్నామని యువకులు ఫిర్యాదు చేశారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోతుందని వాపోయారు. నాగహనుమాన్ రొయ్యల కంపెనీతో భూగర్భ జలాలు, గాలి కాలుష్య మవుతున్నాయని గ్రామస్థులు వాపోయారు. ఈ కార్యక్రమాల్లో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, బి.ఉమ, ఎల్.రమణ, ఎల్.వెంకటరావు, కె.రాము, పి.అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

అడివివరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజలకు సూచించారు. అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం సింహాచలంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకులం ప్రిన్సిపల్ కేబీబీ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు. బహిరంగ విసర్జనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్‌వీ రెడ్డి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మూలకుద్దులో ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ కృష్ణవేణి, తహసీల్ధారు గంగాధరరావు

తగరపువలస, న్యూస్‌టుడే: పేదల ఇంట పథకాల పండగ జన్మభూమి అని భీమిలి జోనల్ కమిషనరు బంటు సన్యాసినాయుడు అన్నారు. పట్టణంలోని మూడోవార్డు విల్సన్‌పేట జన్మభూమి సభను చిట్టివలస బంతాటమైదానంలో గురువారం ఉదయం, నాల్గోవార్డు కొత్తపేట సభను జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం నిర్వహించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు కొప్పల రమేశ్, జన్మభూమి కమిటీ సభ్యులు టొంపల సూరిబాబు, పిట్టా కృష్ణ, అర్జి శంకరరావు, పిట్టా సురేశ్‌తో కలిసి కొత్త పింఛన్లు, రేషనుకార్డులు, వడ్డీరహిత రుణాలు, చంద్రన్న కానుకలను అందించారు. చిట్టివలస శ్మశానవాటిక నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని, నాణ్యతలేదని సీపీఐ, వైకాపా నాయకులు ఆరోపించారు. ఈకార్యక్రమంలో తెదేపా మాజీ కౌన్సిలర్లు చిలకా నర్సింగరావు, కోసూరి రాంబాబు, జీరు ఆదిబాబు, రవ్వ వెంకటరావు, కొప్పల కృష్ణ పాల్గొన్నారు.

స్వచ్ఛతలో జీవీఎంసీని మేటిగా నిలపాలి

తోటవీధి(భీమునిపట్నం), న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా జీవీఎంసీని స్వచ్ఛభారత్‌లో ప్రథమంగా నిలిపేందుకు ప్రజలు తోడ్పాటు ఇవ్వాలని భీమిలి నోడల్ అధికారి యు.వి.వెంకటరావు కోరారు. భీమిలి 15వ వార్డు రెల్లివీధి, 16వ వార్డు తోటవీధిలో గురువారం జన్మభూమి మావూరు వార్డు సభల్లో మాట్లాడారు. పట్టణ ప్రణాళిక అధికారి యు.ఉమామహేశ్వర రావు, భీమిలి డివిజన్ తెదేపా అధ్యక్షులు జి.నూకరాజు, వీఆర్వో వీర్రాజు, యూసీడీ అధికారి బి.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

పేద వధువులకు చంద్రన్న పెళ్లి కానుక

జేవీ అగ్రహారం, తాళ్లవలస, మూలకుద్దు (గ్రామీణ భీమిలి),న్యూస్‌టుడే: తహసీల్దారు పీవీఎల్ఎన్ గంగాధర రావు ఆధ్వర్యంలో మూలకుద్దులో, ఎంపీడీవో కె.హరిప్రసాద రావు ఆధ్వర్యంలో తాళ్లవలస, జేవీఅగ్రహారం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. ఎంపీపీ యరబాల కృష్ణవేణి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పేద వధువులకు రూ.50 వేలు, బీసీలకు రూ.30వేలను ప్రభుత్వం చంద్రన్న పెళ్లికానుకగా వివాహానికి వారంరోజుల ముందు అందిస్తుందన్నారు. తాళ్లవలసలో సర్పంచి బోని వెంకటరమణ మాట్లాడుతూ తన చెక్‌పవర్‌ను కుట్రపూరితంగా రద్దుచేయించారన్నారు. ఈ వ్యాఖ్యలను ఉపసర్పంచి డీఏఎన్‌రాజు ఖండించారు. జడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ పాసి నర్సింగరావు, డీటీ త్రినాథరావు, సర్పంచులు కొయ్య బంగారుతల్లి, బోని వెంకటరమణ, పాసి తాత, మండల తెదేపా అధ్యక్షులు డీఏఎన్‌రాజు పాల్గొన్నారు.

ప్రజల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

పద్మనాభం, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబం వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని జన్మభూమి - మావూరు కార్యక్రమం జిల్లా ప్రత్యేకాధికారిణి వై.వి.అనురాధ అన్నారు. కొవ్వాడ గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం 64 శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూరించి ప్రజలు అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళలు చైతన్యవంతులై పథకాలను సమర్థంగా వినియోగించుకున్నప్పుడే అసలైన అభివృద్ధిని సాధించగలమని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, మండల తెదేపా అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, జిల్లా తెలుగు మహిళా రూరల్ అధ్యక్షురాలు కె.లీలావతి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి పెద్ద ఎర్నాయుడు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వాడలో అంగన్‌వాడీ పిల్లలతో పాటలు పాడిస్తున్న ప్రత్యేకాధికారిణి అనురాధ

కళాశాలలో ఎల్ఎల్ఆర్ మేళా



విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ పత్రాలను అందిస్తున్న మంత్రి గంటా

ఆనందపురం, న్యూస్‌టుడే : ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని వేగవంతమైన సులభతరమైన సుపరిపాలనను అందించడానికి తెదేపా కృషి చేస్తోందని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం పైడా ఇంజినీరింగ్ కళాశాలలో రవాణా శాఖ నిర్వహించిన ఎల్ఎల్ఆర్ మంజూరు శిబిరాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ ధ్రువీకరణ పత్రాలను అందించారు. 220 మంది విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ పరీక్షలను నిర్వహించి, పత్రాలను రవాణా శాఖ అధికారులు అందించారు. ఉప రవాణా కమిషనర్ ఎస్.వెంటేశ్వరరావు మాట్లాడుతూ.. కాలయాపన లేకుండా ఎక్కువ సంఖ్యలో అర్హత కలిగిన వారికి లైసెన్స్ అందించడానికి ఎల్ఆర్ఆర్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత పైడా కృష్ణప్రసాద్, కళాశాల డైరెక్టర్ సరాబందీ, ఆర్‌టీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ఆనందపురం, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆనందపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబు గురువారం వెల్లడించారు. గత నెల 28న తేదీన విశాఖ నగరంలో జరిగిన అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా క్రీడా జట్టు తరపున అథ్లెటిక్స్ విభాగంలోని క్రీడలకు 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 9వ తేదీన ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో జరగనున్న క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరికి ఆనందపురం గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకులు కోట్యాడ సత్యమూర్తి, చందక శివ, యర్రా అప్పారావులు బూట్లను, క్రీడా దుస్తులను అందించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు మాలతీని గ్రామ పెద్దలు అభినందించారు.



క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బూట్లను అందిస్తున్న స్వచ్ఛంద సేవకులు

ఆలోచనల్లో మార్పు ద్వారానే ఉన్నత స్థితి

కొమ్మాది, న్యూస్‌టుడే: మదిలో మెదిలే ఆలోచనల్లో మార్పు ద్వారానే మనిషి ఉన్నత స్థితికి చేరుకోగలడని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని రీజినల్ పీఎఫ్ కమిషనర్ ఇందిరాతిరుమలరాజు సూచించారు. చంద్రంపాలెం (మధురవాడ) ఉన్నత పాఠశాలలో విశ్రాంత అదనపు ఎస్పీలు టి.ఎస్.ఆర్.ప్రసాద్, దివాకర్ ఆధ్వర్యంలో గురువారం పదో తరగతి విద్యార్థులకు 'వ్యక్తిత్వ వికాసం'పై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇందిర మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే ఆలోచన, నడవడిక, లక్ష్యం, కార్యసాధన, ఆత్మవిశ్వాసం వంటి సోపానాలను గుర్తుంచుకుని ఆచరిస్తే ఉన్నతమైన స్థాయికి ఎదుగుతారని సూచించారు. అనంతరం నేషనల్ యూత్ సెర్చ్ టాలెంట్‌లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బి.భూమిక, లక్ష్మణ్, వికాస్, దివాకర్, చిన్నారావు, సయ్యద్‌లకు క్రీడా బూట్లు అందించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజబాబు, ఎ.జయప్రద, రాజేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ పెంటకోట రాము తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న పీఎఫ్ రీజినల్ కమిషనర్ ఇందిరాతిరుమలరాజు

బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా జాగృతి ర్యాలీలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జన విడనాడాలని కోరుతూ పలు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం భీమిలిలో ర్యాలీలను నిర్వహించారు. ఈమేరకు భీమిలి సీబీఎం ఎయిడెడ్ హైస్కూలు కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయిని పి.ఎ.విజయకుమారి ఆధ్వర్యంలో గంటస్తంభం వరకు ఊరేగింపు నిర్వహించి బీచ్‌లో పేరుకుపోయిన ప్యాస్టిక్ వ్యర్థాలను తొలగించి మున్సిపల్ వాహనాలకు అందచేశారు. భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. సేవావిభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ భీమిలి సాధన కోసం ప్రజలు సహకరించాలని కోరుతూ కళాశాల నుంచి పోలీస్‌స్టేషను మీదుగా పాత బస్‌స్టాండ్ కూడలి వరకు ఊరేగింపు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పి.ఉమారాణి పర్యవేక్షణలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు పి.వేణుగోపాల్, కె.ప్రసాదరావు ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు.



భీమిలి బీచ్‌ను పరిశుభ్రం చేస్తున్న సీబీఎం హైస్కూలు విద్యార్థులు

బంగ్లామెట్టలో అంధుల దినోత్సవం

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస ఒకటో వార్డు బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ అంధుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. హెచ్ఎం రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. అంధుల లిపిని కనుగొన్న బ్రెయిలీ చిత్రపటానికి మాజీ కౌన్సిలర్లు ఎల్లపు సత్యారావు, గరే చంద్రమౌళి నివాళులర్పించారు.

బాసర విద్యార్థుల స్వచ్ఛభారత్

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస బాసర ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్ ర్యాలీని చేశారు. ఛైర్మన్ పూడి రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. జాతీయ రహదారి నుంచి ప్రధాన కూడలి, పట్టణ వీధుల్లో ర్యాలీ చేశారు.

భీమిలి

బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలి

కొమ్మాది : వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఉద్యోగి అంకితభావంతో కృషి చేయాలని గాయత్రి విద్యాపరిషత్ కార్యదర్శి ఆచార్య పి.సోమరాజు పేర్కొన్నారు. కొమ్మాది బృహత్తర ప్రణాళిక రహదారిలో ఉన్న కోస్టల్ బ్యాంక్ వద్ద ఖాతాదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఏటీఎం కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు జీఎం నీలం సాంబశివరావు, మేనేజరు కోటేశ్వరరావు, అధికారులు రామారావు, వాసు, నర్సింగరావు, ప్రధాన బ్రాంచి మేనేజరు గణేష్ రాం, గోపాలపట్నం మేనేజరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

తాతా : ఒక్కక్షణం
సప్తగిరి : ఎంసీఏ
గణేశ్ : హలో
దుర్గా : ఎంసీఏ
(మధురవాడ)



ప్రభుత్వ భూముల రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌రెడ్డి తదితరులు

ప్రభుత్వ భూముల పరిశీలన

మధురవాడ : విశాఖ గ్రామీణ మండల పరిధిలోని పరదేశిపాలెంలో ఉన్న పలు ప్రభుత్వ భూములను డిప్యూటీ కలెక్టర్ గ్రామీణ మండలం ఇన్‌ఛార్జి తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. పరదేశిపాలెం సర్వే సంఖ్య 183, 184, 185, 186లో సుమారు 25 ఎకరాల వరకు ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఈ భూమిని గతంలో పేద రైతులకు డీఫారం పట్టా ద్వారా వ్యవసాయం చేసుకోవాడానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయితే ప్రస్తుతం ఈ భూముల్లో కొంత వ్యవసాయం జరుగుతున్నప్పటికి కొంత భూమిని అమ్మకాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ భూమిని సర్వే జరిపి వ్యవసాయ భూమిని మినహాయించి అమ్మకాలు జరిగిన భూమిని పీఏటి చట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటామని భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సర్వేలో సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వో అప్పారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఈ-గ్రంథాలయాల శిక్షణ

కొమ్మాది, న్యూస్‌టుడే : మధురవాడ రిక్షాకాలనీలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల, కళాశాల వేదికగా గ్రంథాలయ ఉపాధ్యాయులకు 'ఈ-గ్రంథాలయాల నిర్వహణ'పై జరుగుతున్న శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంథాలయ విభాగాధిపతి ఆచార్య కె.సోమశేఖర్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జవహర్ నవోదయ రిసోర్సుపర్సన్ ఎం.కృష్ణారెడ్డి మాట్లాడుతూ అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.రూపావతి, శిబిరం సమన్వయకర్త ఎన్.వి.ఎస్.భ్రమరాంబ, సీనియర్ ఉపాధ్యాయులు పి.నిర్మలరాజు, టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సోమశేఖర్

ఫొటో ప్రదర్శనతో విద్యార్థులకు విజ్ఞానం

మధురవాడ, న్యూస్‌టుడే : ఫొటో ప్రదర్శన ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పొందవచ్చని చైతన్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రాంజీ పేర్కొన్నారు. గురువారం మధురవాడలోని వెంకటేశ్వర్ విద్యపీఠ్, వెంకటేశ్వర డి.ఇడ్, బి.ఎడ్ కళాశాలల్లో శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం రాయడం కన్న చూసే దృశ్యాలు ఎక్కువ జ్ఞాపకం ఉంటాయని, అటువంటి 150 దేశాలకు చెందిన సుమారు 350 మంది శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేయడం అభినంచదగ్గ విషయమన్నారు. అనంతరం పాఠశాల ఛైర్మన్ వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఆసక్తితో సేకరించిన పలు వస్తువులు, పరిశోధనలకు చెందిన శాస్త్రవేత్తలను అందరికి చూపించి వారిని మరింత ప్రోత్సహించాలన్న దృక్పథంతో ఈ ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనను పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వినమ్‌వికాష్, డైరెక్టర్ సంధ్య, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ జి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనను తిలకిస్తున్న రాంజీ తదితరులు



సింహాచలం : సబ్బవరంలో గల న్యాయ విశ్వవిద్యాలయం వీసీ వి.కేశవరావు గురువారం శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని బేడ మండపం ప్రదక్షిణ చేశారు.



★ గుజరాత్ రాష్ట్రంలోని అక్షర్‌ధామ్, స్వామి నారాయణ ఆలయాల పురోహితులు గురువారం అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. పురోహితులకు ఆలయ మర్యాదల ప్రకారం అధికారులు స్వాగతం పలికారు. వారంతా కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడ మండపం ప్రదక్షిణ చేశారు.

ఇంటింటా మరుగుదొడ్డి - ప్రతి వ్యక్తికి ఆరోగ్యం

పద్మనాభం : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరుతూ పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని రత్నమాల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రజలను చైతన్యపరిచే నినాదాలు చేస్తూ కొండ మెట్ల మార్గం నుంచి గ్రామ వీధులు గుండా ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం పాల్గొన్నారు.

జల, వన సంరక్షణ చేపట్టండి

కొమ్మాది, న్యూస్‌టుడే : భావితరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జల, వన సంరక్షణ చేపట్టాలంటూ మధురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో చరిత్ర అధ్యాపకురాలు సుష్మితాదేవితో పాటు విద్యార్థులంతా మధురవాడ పైవంతెన నుంచి కొమ్మాది కూడలి వరకు 'జలం-వనం-మనం' ర్యాలీ నిర్వహించారు.



ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

మధురవాడ : ఆటో డ్రైవర్లు ఐకమత్యంతో ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ఆటోడ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటియుసీ) నగర గౌరవ అధ్యక్షుడు జి.వామనమూర్తి సూచించారు. 5వ వార్డు పరిధిలోని మానం ఆంజనేయకాలనీలో వాంబేకాలనీకి చెందిన ఆటో రిక్షా కార్మికులు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆటోడ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వృత్తిపరంగా అందరు కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం దుర్గాగణపతి ఆటోడ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, కార్యదర్శిగా జి.శ్రీను, సహాయకార్యదర్శిగా చిన్నబాబు తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలి

కొమ్మాది : విద్యార్థులు చదువుతో పాటు ఇతర అంశాల్లోనూ రాణించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మధురవాడ గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో సీమెన్స్ సంస్థ విశాఖ, విజయనగరం జిల్లాల్లోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల, కళాశాలల్లో 9వ తరగతి, ఇంటర్ ప్రథమ ఏడాది చదువుతున్న 66 మంది విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక వృత్తి విద్యా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. శిబిరాన్ని గురువారం గాయత్రి విద్యాపరిషత్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకోటేశ్వరరావు, సీమెన్స్ సంస్థ అసోషియేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.రవికుమార్, మధురవాడ గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ ఎస్.రూపావతి ప్రారంభించారు. కళాశాల ఈఈఈ విభాగాధిపతి కె.నర్సింగరావు, గురుకులం ఏటీఎల్ ఉపాధ్యాయులు టి.రాంబాబు, ఎన్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భీమిలి : తాళ్లవలస పంచాయతీలోని అయిదు అంగన్‌వాడీలకు ఆ పంచాయతీ తెదేపా అధ్యక్షులు, వార్డుసభ్యులు కోరాడ రమణ 15 కుర్చీలను వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎల్ పీవో వెంకటేశ్వరి, సూపరువైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న 'చేనేత వస్త్ర ప్రదర్శన'

కొమ్మాది : మధురవాడ శిల్పారామం (జాతర)లో ఏర్పాటు చేసిన 'అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన' శుక్రవారంతో ముగియనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబంగ తదితర రాష్ట్రాల నుంచి 50 మందికి పైగా కార్మికులు వచ్చి ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. దాదాపు రూ.45 లక్షలకు పైగా వ్యాపారం జరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.



వస్త్రాప్రదర్శనలో కొనుగోలు చేస్తున్న సందర్శకులు

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

మధురవాడ : 4వ వార్డు పరిధిలోని బాబాకళాశాల సమీపంలో ఉన్న జేఎన్ఎన్‌యుఆర్ఎం గృహాలు వద్ద మూడో అంతస్తు నుంచి వి.గౌరినాయుడు (30) పిట్టగోడపై కుర్చొని ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. స్థానికులు క్షతగాత్రుడుని కేజిహెచ్‌కు తరలించగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి భార్య రాజీ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్రవాహనం, రెండు కార్లు ఢీ

మధురవాడ, సాగర్‌నగర్ : పెదరుషికొండ కూడలి సమీప బీచ్‌రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పీఎంపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి నుంచి నగరం వైపు వేగంగా వస్తోన్న ఓ కారు అదే మార్గంలో ముందు వెళ్తున్న ఓ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. తర్వాత సమీపంలో రోడ్డుపక్కన ఆగిఉన్న మరో కారును కూడా ఢీకొంది. విజయనగరం నుంచి విశాఖ రెల్లివీధి ప్రాంతానికి దుస్తులు కొనుగోలుచేయడానికి ద్విచక్ర వాహనంపై ప్రసాద్, సాయిబాబా అనే ఇద్దరు వ్యక్తులు వస్తున్నారు. వీరిలో ద్విచక్రవాహనం నడుపుతున్న ప్రసాద్‌కు గాయాలు కాగా.. వెనుక కూర్చొన్న సాయిబాబాకు తీవ్రగాయాలయ్యాయి. కారులో ఉన్న ప్రవల్లిక అనే యువతికి కూడా స్వల్పగాయాలయ్యాయి. బాధితులందరినీ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాదానికి కారణమైన కారు దొంగతనానికి గురైనట్లు నగరంలోని నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఆ కారులో ఉన్న నలుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.

గాజువాక

సంక్రాంతిలోపే బకాయిలు చెల్లించాలి

బీహెచ్‌పీవీ (అక్కిరెడ్డిపాలెం), న్యూస్‌టుడే: భెల్ కార్మికులకు చెల్లించాల్సిన 1997 వేతన సవరణ బకాయిలను సంక్రాంతి లోపే చెల్లించాలని భెల్ సీటూ ప్రధాన కార్యదర్శి జీటీపీ ప్రకాశ్ డిమాండ్ చేశారు. మూడో విడత 40 శాతం ఆరియర్స్ బకాయిలను 21 ఏళ్ల తరువాత కార్మికులు తీసుకుంటున్నారని, తక్షణమే చెల్లిస్తే కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రకాశ్ అన్నారు.

నేడు 50, 51వ వార్డుల జన్మభూమి

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 50, 51వ వార్డుల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభ నేడు నెల్లిముక్కు రామాలయం కూడలి వద్ద నిర్వహిస్తున్నట్లు జీవీఎంసీ జోనల్ కమిషనర్ సోమన్నారాయణ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు గ్రామసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తామని పేర్కొన్నారు.

16న బౌద్ధమేళాకు ఏర్పాట్లు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: విశాఖ బౌద్ధ సంఘాల ఆధ్వర్యంలో అనకాపల్లి బొజ్జన్నకొండవద్ద ఈనెల 16న బౌద్ధమేళా నిర్వహిస్తున్నట్లు సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతం తెలిపారు. బౌద్ధ పతాకాలతో భారీ శాంతి ర్యాలీ, బౌద్ధసాహిత్య పుస్తక ప్రదర్శన, కరపత్రాల ప్రచారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బౌద్ధ భిక్షువులతో ధమ్మ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దురుసు ప్రవర్తనకు నిరసనగా ఆందోళన

ఉక్కునగరం: బీసీగేటు వద్ద విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొంటూ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. గురువారం కార్మికుల ప్రవేశానికి సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఆటంకం కల్పించడంతో వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. వ్యక్తిగత విభాగం అధికారులు కె.సంజీవరావు తదితరులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దడంతో సమస్య పరిష్కారం అయినట్లు కార్మికులు తెలిపారు.



ఆందోళన చేస్తున్న ఉక్కు ఉద్యోగులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ కూడలి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. భెల్ కూడలి నుంచి పాత గాజువాక వైపు వెళుతున్న ద్విచక్రవాహనానికి ఎడమ వైపు నుంచి వేగంగా అధిగమిస్తున్న కారు ముందు భాగం బైక్‌కు తగిలింది. దీంతో ద్విచక్రవాహనం విభాగినిని ఢీకొంది. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న యువకుడికి, వెనక కూర్చున్న వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఏడుగురినే ఎంపిక చేయడంపై నిరసన

ఉక్కునగరం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలో ఖాళీగా ఉన్న 69 మేనేజ్‌మెంటు శిక్షణ పోస్టులకు నిర్వహించిన పరీక్షకు హాజరైన 137 మందిలో కేవలం 7 మంది అభ్యర్థులను మాత్రమే ప్రకటించడం పట్ల అంతర్గత అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పలువురు కార్మిక సంఘాల నాయకులు తమ సంఘీభావం ప్రకటించారు. ఈ విషయమై శనివారం యాజమాన్యంతో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు అభ్యర్థులు తెలిపారు.

అష్టోత్తర శత కలశాభిషేకం

ఆటోనగర్, న్యూస్‌టుడే: గ్రీన్‌సిటీ వైభవ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేకం చేశారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు పూజల్లో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం సామూహిక లక్ష కుంకుమార్చన ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రాజీవ్‌నగర్‌లో స్వచ్ఛాంధ్ర ర్యాలీ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం రాజీవ్‌నగర్‌లో గ్లోరియా ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ జసంత్‌మేరీ, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు పెద్దపీట: ఎమ్మెల్సీ మూర్తి



సభలో మాట్లాడుతున్న మూర్తి, పక్కన ఎమ్మెల్యే పల్లా

గాజువాక, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలకు తెదేపా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విజ్ఞానవంతమైన సమాజ ఏర్పాటుకు అందరూ చదువుకోవాలని ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి అన్నారు. గాజువాక 60, 61 వార్డుల్లో 'జన్మభూమి-మాఊరు' గ్రామసభ గురువారం జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఆయా వార్డుల నుంచి వచ్చిన ప్రజలతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది. జెడ్సీ సోమన్నారాయణ అధ్యక్షత వహించి జన్మభూమి ప్రతిజ్ఞ, ప్రభుత్వ సందేశం చదివి వినిపించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ మాట్లాడుతూ..పారిశ్రామికంగా ఎదుగుతున్న గాజువాకలో కాలుష్యం లేకుండా చూడాలన్నారు. ఇందుకు ప్రజా భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. పట్టణంలో మౌలిక సదుపాయాలను మెరుగు పర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మాజీ వార్డు కార్పొరేటర్ పప్పు రాజారావు, కరణం కనకారావు, 60, 61 వార్డుల అధ్యక్ష కార్యదర్శులు కేవీఎస్ శంకరరావు, పప్పు శంకరరావు, తదితరులు మాట్లాడుతూ.. కొండప్రాంతాల్లోని అర్హులకు పింఛన్లు, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. జన్మభూమి కమిటీ సభ్యులు ఈశ్వరరావు, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కోటేశ్వరరావు, ప్రసాదుల శ్రీనివాస్ వివిధ డిమాండ్లను సభ ముందుంచారు. తహసీల్దార్ వేణుగోపాల్, ఏఎస్ఓ భీమశంకరరావు, భాజపా నగర సభ్యులు సిరసపల్లి నూకరాజు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ చేతుల మీదుగా అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. విభాగాల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన స్టాళ్లు జనాలతో కిటకిటలాడాయి.

ఎమ్మెల్సీకి సమస్యల నివేదన

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక వచ్చిన ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తికి తెదేపా, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజా సంఘాలు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందజేశారు.

తెదేపా సీనియర్ నాయకుడు నల్లూరి సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు కార్మిక నాయకులు ఉక్కుకు సొంత గనులు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ఉక్కు వాటాల ఉపసంహరణ నిర్ణయం పునరాలోచించాలని కోరారు. దిబ్బపాలెం పోర్టు గ్రామంలో నిర్వాసితులకు ఇళ్ల పన్నులను క్రమబద్ధీకరించాలని నిర్వాసిత సంఘం నాయకులు చీకటి అప్పారావు, నెట్టిమి నారాయణరావు, పైడిరాజు, అప్పలరాజు విన్నవించారు. ట్రాఫిక్, రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధిపై వాయిస్ ఆఫ్ గాజువాక సభ్యులు త్రినాథస్వామి, నాగేశ్వరరావు ఎమ్మెల్సీకి అందించిన వినతి పత్రంలో కోరారు.

జన్మభూమిని విజయవంతం చేయాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 58వ వార్డు మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాయలంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొత్తగా తెల్ల కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తారని, సంక్షేమ పథకాలు అందనివారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. వార్డు నాయకులు ఈశ్వరరావు, శ్రీనివాసరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రజలు



ఉక్కు డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న భవిష్య నిధి ట్రస్టీలు

త్వరలోనే ఉక్కుకు పూర్వ వైభవం

ఉక్కునగరం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు పరిస్థితి త్వరలోనే మారనున్నట్లు ఉక్కు డైరెక్టర్ (ఫైనాన్స్) వి.వి.వేణుగోపాల్ అన్నారు. కొత్త ఏడాది సందర్భంగా ఉక్కు ఉద్యోగుల భవిష్య నిధి ట్రస్టు సభ్యులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులందరి సమష్టి కృషితో త్వరలోనే కర్మాగారం పూర్వ వైభవాన్ని సంతరించుకోనుందన్నారు. గోపినారాయణ, మహేశ్వరెడ్డి, పి.వి.రమణ మూర్తి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకల అందజేత

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: పేద ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్రాంతి కానుకలు అందిస్తోందని 57వ వార్డు సీనియర్ నాయకులు ముత్యాలు నాయుడు అన్నారు. గురువారం 57వ వార్డు దువ్వాడ సెక్టార్-1లో తెల్లకార్డుదారులకు ఆయన సరకులు అందించారు. పైడిరాజు, రాము, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కానుక అందజేస్తున్న ముత్యాలు నాయుడు

6న శ్రీనివాస కల్యాణోత్సవం

బీసీరోడ్డు (గాజువాక), న్యూస్‌టుడే: బీసీ రోడ్డు కాకతీయ కూడలి వద్ద లోక కల్యాణార్థం తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఈనెల 6న శ్రీనివాస కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెదేపా నగర కార్యదర్శి దొడ్డి రమణ తెలిపారు. గురువారం గాజువాకలో గోడపత్రికను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. 6న సాయంత్రం 6 గంటలకు రంగనాథచార్యుల పర్యవేక్షణలో శ్రీవారి కల్యాణం జరుగుతుందని రమణ చెప్పారు. జగదాంబ సూర్యనారాయణచే అన్నమాచార్య సంకీర్తన నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అరుణకుమారి, సరోజిని, ఉమా, లక్ష్మీ, అప్పలరాజు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

7న దిబ్బపాలెంలో రక్తదాన శిబిరం

బ్బపాలెం (గాజువాక), న్యూస్‌టుడే: గణేశ్ పైడిమాంబ యూత్, రాక్ గైస్‌యూత్ ఆధ్వర్యంలో శ్రీనగర్ దరి దిబ్బపాలెంలో ఈనెల 7న స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెదేపా నగర నాయకుడు కరణం కనకారావు తెలిపారు. గురువారం గాజువాక తెదేపా కార్యాలయం వద్ద కరపత్రాలను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ రక్త నిధి నేతృత్వంలో యువకులు రక్తదానం చేస్తారని కనకారావు పేర్కొన్నారు. యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పల్లా తదితరులు

ఉక్కు నిర్వాసిత అభ్యర్థుల సమావేశం



నెహ్రూ పార్కులో సమావేశమైన అభ్యర్థులు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలో జూనియర్ ట్రైనీ పోస్టుల పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించనుండడంతో ఉక్కు నిర్వాసిత అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం నెహ్రూ పార్కులో జరిగిన సమావేశంలో పలువురు అభ్యర్థులు మాట్లాడారు. పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించేందుకు ప్రయత్నించడం నిర్వాసితులను దగా చేయడమేనన్నారు. దీనిని ఎంతమాత్రం సహించబోమని ఎంతటి పోరాటానికైనా వెనకాడబోమని వారు హెచ్చరించారు. త్వరలోనే కార్యాచరణ రూపొందించి ఆందోళన చేపట్టనున్నట్టు తెలిపారు. బొంతు అప్పారావు, అప్పలరాజు, భాస్కర్, గోవింద, రాముకెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక

100 గ్రాముల వెండి జ్ఞాపికల అందజేతకు అంగీకారం


సింధియా: హిందుస్థాన్ షిప్‌యార్డులో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వంద గ్రాముల చొప్పున వెండి జ్ఞాపికలు అందజేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని షిప్‌యార్డు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గల్లా అప్పారావు గురువారం తెలిపారు. జులై 2015 నుంచి మే 2017 వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులంతా తమ సర్వీసు ధ్రువపత్రాలతో శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు సంస్థ మానవ వనరుల విభాగంలో సంప్రదించాలన్నారు.

సమస్యలతో సహ'ని'వాసం

అసౌకర్యాలపై 'ఈనాడు' వాట్సాప్‌కు వినతులు

గాజువాక, న్యూస్‌టుడే: ప్రశ్న: నడుపూరు మీసేవ కేంద్రం దరి మార్గంలో 4/1/2/1 వీధి దీపం నెల రోజులుగా వెలగడం లేదు. పలుమార్లు జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. చీకట్లో నిత్యం రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నాం.

– వై.అప్పలరాజు, నడుపూరు



అధికారి: సంబంధిత సిబ్బందిని పంపి తక్షణం వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం. నివాసితులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– బాబూరావు, ఏఈ

ప్ర: 63వ వార్డు మైనార్టీ కాలనీల్లో పందులు స్వైర విహారం చేస్తూ దారిన పోయేవారిపై దాడి చేస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు జంకుతున్నారు. పందులు వీధుల్లోకి రాకుండా నియంత్రించాలి.

– నివాసితులు, కణితి రోడ్డు


అధికారి: పందుల నిర్మూలనకు చర్యలు కొనసాగిస్తున్నాం. ఇద్దరు షూటర్లతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాం. పందుల యజమానులకు ఇన్నాళ్లు నచ్చజెప్పాం. ఇక నుంచి కేసులు నమోదు చేస్తాం.

– డాక్టర్ జయరాం, ఏఎంఓహెచ్



ప్ర: సుందరయ్య కాలనీ, శ్రీనగర్‌లో వీధి కాలువలు పూడుకుపోయి మురుగు ముందుకు సాగడం లేదు. పక్కా డ్రైనేజీలు, అవుట్‌లెట్లు నిర్మించి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

–శివ, 61వ వార్డు



అధికారి: సహాయ ఇంజినీర్లను పంపి మురుగు సమస్య లేకుండా చేస్తాం. ప్రస్తుతం 61వ వార్డులో రూ.22 లక్షలతో సీసీ కాలువల పనులు జరుగుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీల పనులను త్వరలోనే పూర్తి చేస్తాం.

– నాగేశ్వరరావు, ఈఈ

స్పందనకు వందనం

చెత్త కుప్పలతో నిండిపోయిన కుండీలను ఎట్టకేలకు జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం సిబ్బంది ఖాళీ చేయించారు. ఈనెల 2న 'ఈనాడు' మినీలో 'కుండీ నిండింది.. దుర్గంధం కమ్మింది' శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు 62, 63వ వార్డుల్లో కుండీలను అదనపు సిబ్బందితో ఖాళీ చేయించారు. జోన్-5 ఏఎంఓహెచ్‌ఓ డాక్టర్ జయరాం పర్యవేక్షణలో శుభ్రత పనులు చేయించారు. దీంతో నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మీరూ స్పందించండి

ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. మీరు చేయాల్సిందల్లా మీ ప్రాంత సమస్యల చిత్రాలను తీసి, వివరాలను క్లుప్తంగా రాసి ఈ కింది వాట్సాప్ నెంబర్లకు మీ పేరుతో సహా పంపడమే.

గాజువాక : 98494 65088
అక్కిరెడ్డిపాలెం : 98480 35084
కూర్మన్నపాలెం : 93932 23356
ఆటోనగర్ : 98859 69898
అగనంపూడి : 90101 44551

బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా ర్యాలీ

ఆటోనగర్, న్యూస్‌టుడే: గ్రామంలో బహిరంగ మలవిసర్జనను వ్యతిరేకిస్తూ జన్మభూమి వార్డు ఇన్‌ఛార్జి ఏఈ సుమిత్ర ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగ బహిరంగ మలవిసర్జన వద్దంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు తుంగ్లాంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక మహిళలకు తాడాట పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున గ్రామస్థులు పోటీల్లో పాల్గొన్నారు. తెదేపా నాయకులు గోవిందరెడ్డి పోటీల ఏర్పాట్లను సమీక్షించారు.



బహిరంగ మలవిసర్జన వద్దంటూ విద్యార్థుల ర్యాలీ

చెంబు శవ యాత్రలు

గాజువాక, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛత, ఓడీఎఫ్ కార్యక్రమం పేరుతో పలు వార్డుల్లో చిన్నారులు, డ్వాక్రా గ్రూపు సభ్యులు చెంబు శవయాత్ర, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. 60, 62, 63 వార్డుల్లో చిన్నారులు చెంబులు పట్టుకుని వీధుల్లో ప్రదర్శన జరిపారు. చెంబులు పట్టుకుని బహిర్భూమికి వెళ్లే రోజులు పోయాయంటూ ప్రచారం చేశారు. వార్డు జన్మభూమి సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



కణితిరోడ్డులో చెంబు యాత్రలో చిన్నారులు

'స్వచ్ఛత'కు సమష్టిగా..

గాజువాక, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పాత గాజువాకలో గురువారం సాయంత్రం చైతన్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పెద్ద ఎత్తున స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. పాత గాజువాక కూడలిలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జెడ్పీ సోమన్నారాయణ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. బాలికలు ప్లకార్డులు చేతబూని ప్రదర్శన చేశారు. జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, డీన్ ఎంఎల్ నర్సింహం, పీఓలు లక్ష్మి, రాధ, జన్మభూమి ప్రత్యేకాధికారి సకలారెడ్డి, నివేదిత తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాకారం కోసం...

అగనంపూడి, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రిన్సిపల్ దాసరి మురళీకృష్ణ ప్రారంభించారు. కొండయ్యవలస కాలనీ నుంచి మొదలైన ర్యాలీ పెదమడక, అట్టవానిపాలెం కాలనీల మీదుగా కళాశాల వరకు కొనసాగింది. సంతృప్తి, సంక్షేమంపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్లను వినియోగించడం ద్వారా స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాకారానికి కృషి చేయాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారిణి లతారాణి, అధ్యాపకులు శ్వేత, రత్నం పాల్గొన్నారు.



అగనంపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రుణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సనత్‌నగర్ (గాజువాక), న్యూస్‌టుడే: బీసీ ఫెడరేషన్ ద్వారా రుణ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విశాఖ జిల్లా భట్రాజుల సంఘం అధ్యక్షుడు రవి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గాజువాక సనత్‌నగర్‌లో నన్నయభట్టు కో-ఆపరేటివ్ సంస్థ ఆధ్వర్యంలో 14 కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన పేదలు పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. జిల్లా ప్రతినిధులు వెంకటరాజు, సుబ్బరాజు, శివరాజు, పలువురు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న దృశ్యం

టీఎన్‌టీయూసీ కార్యకర్తల సమావేశం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణను టీఎన్‌టీయూసీ వ్యతిరేకిస్తుందని ఆ యూనియన్ అధ్యక్షుడు కరణం సత్యారావు అన్నారు. పెదగంట్యాడ టీఎన్‌టీయూసీ కార్యాలయంలో గురువారం శ్రామిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బొడ్డు పైడిరాజు అధ్యక్షతన నిర్వహించారు. సత్యారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 10శాతం పెట్టుబడి ఉపసంహరణ నిర్ణయం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు రామ్మోహన్ కుమార్, పంచదార్ల ఉగ్రం, కత్తిముత్యాలు, అప్పలరాజు, దేవుడు తదితరులు మాట్లాడారు.

విశాఖ తూర్పు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

పెదవాల్తేరు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ఎంవీపీ కాలనీ సెక్టర్ 9లో నివాసముంటున్న జి.శ్రీరాములు (72) ఈ నెల 2న బీచ్‌రోడ్డు విశ్వప్రియా ఫంక్షన్ హాల్ సమీపంలో ఆటో ఢీకొని తీవ్రగాయాలపాలయ్యాడు. అప్పటి నుంచి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి కేజీహెచ్‌లో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

ఇసుకతోట (మద్దిలపాలెం), న్యూస్‌టుడే : వైకాపా ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలో చేపడుతున్న సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని గురువారం తొమ్మిదోవార్డు పరిధి ఉక్కు కళావేదిలో ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ నడింపలి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సుమారు వందమంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు వైకాపా నాయకుడు వంశీకృష్ణ శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందజేశారు.

ముక్కలు దొరక్కుంటే.. పిక్కలు పడుతున్నాయ్..

రెండోవార్డు పరిధిలోని జీవీఎంసీ, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆసుపత్రికి ఎదురుగా నెలరోజుల వ్యవధిలో నలుగురిని కరిచిన వీధి కుక్కలు.. అందులో ఓ ఆరేళ్ల చిన్నారి ఉంది.

ఆరిలోవ జీవీఎంసీ కల్యాణ మండపం వద్ద వారం క్రితం ద్విచక్రవాహనంపై వస్తున్న వారిని వెంబడించటంతో వాహనం బోల్తాపడి ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వాహనం నడుపుతున్న రామారావు అనే వ్యక్తికి చెయ్యివిరిగి పోయింది.



న్యూస్‌టుడే, విశాలాక్షినగర్


నగరంలో అన్ని చోట్లా కుక్కల బెడద ఉన్నా.. విశాలాక్షినగర్, ఆరిలోవలో మరీ ఎక్కువగా ఉంది. ఇక్కడే ఎక్కువ ఎందుకనే దానికి కారణాలు ఉన్నాయి. కుక్కలు మాంసాహారాన్ని ఇష్టంగా తింటాయి. వీటి అభిరుచికి విశాలాక్షినగర్.. ఆరిలోవ ప్రాంతాలు అనుకూలంగా ఉన్నాయి. ఇక్కడ పెద్ద మాంస కబేళా ఉండటంతో వీటికి కావల్సినంత మాంసాహారం (ముక్కలు) దొరుకుతున్నాయి. వీటికి అలవాటు పడిన కుక్కలు ఏరోజైనా వీటికి ముక్కలు దొరక్కపోతే వచ్చిపోయే వారి పిక్కలు పడుతున్నాయి. మాంసాహారానికి బాగా అలవాటుపడిన కుక్కలు అవిలేకపోతే మనుషులపై దాడిచేస్తాయని వైద్యులంటున్నారు.

వీధి కుక్కల నియంత్రణ తూతూమంత్రం....

ఆరిలోవ, రవీంద్రనగర్, ఆదర్శనగర్, పాతడెయిరీఫారం, పెదగదిలి నుంచి ఇటు ముడసర్లోవ అటు హనుమంతువాక, జోడుగుళ్లపాలెం తీరం వరకు వీధి కుక్కల బెడద అధికంగా ఉన్నా వీటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు కనిపించటం లేదు. కేవలం నెలకు ఒకసారి వీధికుక్కల నియంత్రం వాహనం పంపించి తూతూమంత్రంగా వాటికి ఆపరేషన్ చేసి తిరిగి అదే ప్రాంతంలో వదిలేస్తున్నారు. దీంతో చాలా కుక్కలకు ఆపరేషన్ వికటించి పిల్లల్ని కనేస్తుండడంతో కుక్కల నియంత్రణ ఉండడంలేదు. ఒక నిర్ణీత సమయంలో వచ్చి వీధి కుక్కలను నియంత్రిస్తే గానీ ఈ సమస్యకు పరిష్కారం దొరకదు.







ఓ వ్యక్తి కాలుని కొరికేసిన వైనం

ఆరిలోవలో వీధికుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు (పాత చిత్రం)

సమస్యాత్మక ప్రాంతాలు...

★ ఆరిలోవ మసీదునుంచి అటు జీవీఎంసీ కల్యాణ మండపానికి, ఇటు డ్రైవర్స్ కాలనీ కొండ చివరకు వెళ్లే ప్రధాన రహదారిలో మాంసవిక్రయా దుకాణాలు అధికంగా ఉండడంతో ఇక్కడ పదులసంఖ్యలో వీధికుక్కల హల్‌చల్ అధికంగా ఉంది.

★ తోటగరువు పశువుల ఆసుపత్రి నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు. ఇక్కడ న్యూడిల్స్ షాపులు, కోళ్లఫారాలు ఉండడంతో వ్యర్థాల కోసం ఇక్కడ కుక్కల బెడద అధికంగా ఉంది.

★ గాంధీనగర్ సామాజిక భవనం నుంచి రవీంద్రనగర్ చివరి బస్టాపు వరకు చెత్తకుండీల వద్ద మాంసదుకాణాల వ్యర్థాల కోసం కుక్కల బెడద అధికం.

★ పాత డెయిరీఫారం కూడలి నుంచి ఇటు ఇందిరానగర్, ఆదర్శనగర్, అటు విశాలాక్షినగర్ వరకు ఉన్న నాటుకోళ్ల సంత, చేపల మార్కెట్ వద్ద కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి.

వీధిలోకి రావాలంటే హడలిపోతున్నాం

ఆరిలోవ ఆసుపత్రి, కల్యాణ మండపం వరకు సాయంత్రం రావాలంటే హడలిపోతున్నాం. రోడ్డుమీద వెళ్తున్న వారిని వెనుకనుంచి వచ్చి చడీచప్పుడు కాకుండా పట్టుకుని పీకేస్తున్నాయి. ఒకేరోజు చాలామందిని కరిచేస్తున్నాయి. ఆసుపత్రికి వెళ్తే వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. రేబిస్ వ్యాక్సిన్ లేదంటున్నారు.

– లక్ష్మి, గృహిణి ఆరిలోవ



వీధికుక్కల బెడద అధికంగా ఉంది.

రవీంద్రనగర్ నుంచి పాతడెయిరీఫారం వరకు వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. ఉదయం వాకింగ్‌కు వెళ్లేటపుడు గుంపులు గుంపులుగా తిరుగుతూ పాదచారుల వెంటపడుతున్నాయి. ద్విచక్రవాహనాలను నడిపే వారి వెనుకపడి తరుముతున్నాయి. పాతడెయిరీఫారం కూడలిలో అయితే మరీఎక్కువగా ఈ బెడద ఉంది. గత నెలరోజులలో నలుగుర్ని కరిచాయి. ఇళ్లల్లోకి కూడా వచ్చేస్తున్నాయి.

– కేతా సత్యనారాయణ, రవీంద్రనగర్

చర్యలు తీసుకుంటున్నాం

1, 2, 3, 6 వార్డుల్లో ప్రతీ వార్డుకు వారానికి రెండు సార్లు వీధికుక్కల నియంత్రణ వాహనాలు పంపిస్తున్నాం. ఏప ప్రాంతాల్లో వీధికుక్కల బెడద అధికంగా ఉందో క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందిని పంపించి అదనంగా మరోసారి లేదా రెండుసార్లు పంపించి సమస్య రాకుండా చూస్తాం.

– డాక్టర్ కేఎల్ సుధాకర్, జీవీఎంసీ పశు నియంత్రణ విభాగ వైద్యులు

రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులోనే ఉంది

ఆరిలోవ ఆసుపత్రిలో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులోనే ఉంది. నెలరోజులుగా 8 మందికి ఈ వ్యాక్సిన్ వేశాం. అవసరమైతే ఉన్నతాధికారుల సహకారం తీసుకుని ఎన్నికేసులు వచ్చినా చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. **– డాక్టర్ అనిత, ఆరిలోవ వైద్యశాల**

సత్తా చాటిన చిన్నారి స్కేటర్లు

ఉషోదయకూడలి(ఎం.వి.పి.కాలనీ), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో (4 నుంచి 8 సంవత్సరాలలోపు) విశాఖకు చెందిన స్కేటర్లు సత్తాచాటారు. విజయవాడలో జరిగిన జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు ఇండియన్ అమెచ్యూర్ రోలర్ స్కేటింగ్ అకాడమి, శివాజీపార్కు స్కేటింగ్ అసోసియేష్‌కు చెందిన 4-6, 6-8 సంవత్సరాల స్కేటర్లు సుమారు 30 మంది వరకు హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో వీరంతా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, 12 మంది బంగారు పతకాలు, 10 రజతం, 12 కాంస్య పతకాలతో మొత్తం 34 పతకాలను కైవసం చేసుకున్నారు. కోచ్‌లు సత్యనారాయణ, సింహాద్రిలు పర్యవేక్షించారు.



పతకాలను గెలుచుకున్న స్కేటర్లు

7న దేశభక్తి గేయాల పాటల పోటీలు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : కాపునాడు వ్యవస్థాపకులు మిరియాల వెంకట్రావు జయంతిని పురస్కరించుకుని ఈనెల 7న దేశభక్తి గేయాల పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు మిరియాల వెంకట్రావు ఫౌండేషన్ సమన్వయకర్త నండూరి రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలు సిరిపురం వుడా చిల్డ్రన్ థియేటర్‌లో సాయంత్రం 3 గంటల నుంచి జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొనాలని, ఇతర వివరాలకు 94928 26673 ఫోన్‌నెంబరులో సంప్రదించాలని కోరారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ ఆధార్ కాపీని జత చేసి, వేదిక వద్ద ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

ఎఫ్.ఎం.కాలనీ(ఎం.వి.పి.కాలనీ), న్యూస్‌టుడే : ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి.. స్వచ్ఛభారత్‌కు సహకరించాలంటూ ఎ.ఎస్.రాజా మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. గురువారం సాయంత్రం కళాశాల నుంచి అప్పుఘర్, మత్స్యకారగ్రామాల్లో ర్యాలీ జరిపారు. ర్యాలీలో భాగంగా పరిశుభ్రత, బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బహిరంగ మలమూత్ర విసర్జనను మానుకోవాలని హితవు చెప్పారు. స్వచ్ఛభారత్‌కు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాల గురించి వివరించారు. ప్రిన్సిపల్ జి.వి.నారాయరావు, ఇతర అధ్యాపకులు పర్యవేక్షించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

విద్యార్థుల స్వచ్ఛత ర్యాలీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : బహిరంగ మలమూత్ర విసర్జన విడనాడి విశాఖ నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలని ఇంటర్మీడియట్ బోర్డు ఆర్.ఐ.ఒ. టి.నగేష్‌కుమార్, జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.వి.ఎన్.పాత్రుడులు అన్నారు. స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా నగరంలో పలు ప్రభుత్వ, కార్పొరేట్, ఎయిడెడ్ కళాశాలల్లో విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. గురువారం బుల్లయ్యకళాశాల విద్యార్థులు చేపట్టిన ర్యాలీలో ఇంటర్‌బోర్డు అధికారులు పాల్గొన్నారు. ★ డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత కోరుతూ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.చంద్రశేఖర్ పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణలో పరిశరాలను పరిశుభ్రం చేశారు.



బాసర విద్యాసంస్థల విద్యార్థుల ర్యాలీ

నవనీతుడైన శ్రీనివాసుడు



వెన్న అలంకరణలో శ్రీవేంకటేశ్వరస్వామి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఎంవీపీకాలనీ సెక్టారు-6లోని వేంకటేశ్వర స్వామి, ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయాల్లో శ్రీనివాసుడు వెన్నతో చేసిన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. గురువారం ఉదయం నుంచి ఆలయంలో కొలువైన వేంకటేశ్వరస్వామిని విశేష పూజలు జరిపారు. ఈ అలంకరణకు సుమారు 25 కిలోల వెన్నను ఉపయోగించినట్లు ఆలయ కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఆలయం ఆవరణలో గల ప్రసన్న ఆంజనేయుడికి విశేషంగా పూలతో అలంకరించారు.



అలంకరణలో ప్రసన్న ఆంజనేయస్వామి

విశాఖ తూర్పు

కోడి, గుర్రపుపందేలు నిర్వహిస్తే అడ్డుకుంటాం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నగరంలో కోడి, గుర్రపు పందేలువంటివి నిర్వహిస్తే వైకాపా తరుపున అడ్డుకుంటామని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తి యాదవ్ అన్నారు. గురువారం మద్దిలపాలెంలో పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని నగరశివారు ప్రాంతంలో గత ఏడాది వలే ఈ ఏడాది కూడా రామకృష్ణపురం-ముడసర్లోవ వెనుకభాగంలో కోడిపందేల ఆటలు నిర్వహించడానికి అధికార పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారని ఒక వేళ నిర్వహిస్తే వైకాపా తరుపున అడ్డుకుంటామన్నారు.

నేత్రపర్వంగా కల్కిభగవాన్ రథయాత్ర

ఇందిరానగర్, (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: కల్కిభగవాన్ భగవాన్ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం మూడో వార్డు ఇందిరానగర్ దరి వెటర్నరీ కాలనీ లక్ష్మీనారాయణ దేవాలయం నుంచి రథయాత్ర ప్రారంభించారు. ఇందిరానగర్, పాత డెయిరీఫారం, ఆదర్శనగర్, రవీంద్రనగర్, తోటగరువు, ఆరిలోవ, చినగదిలి సాయిబాబా దేవాలయం, పెదగదిలి, హనుమంతువాకల మీదుగా నగరంలోకి రథయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు లోకేష్ దాసాజీ, పొట్లూరి అన్నపూర్ణ, అలుగోలు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.


ఆదర్శనగర్ పురవీధుల్లో కల్కి భగవాన్ రథయాత్ర

రోడ్డంతా లీకుల నీళ్లే..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు చేపల బజారు వద్ద భూగర్భ డ్రైనేజీ లీకేజీ కారణంగా పరిసరాలు దుర్గంధంగా మారాయి. వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు. చేపల బజారు కావడంతో అధిక సంఖ్యలో స్థానికులు బజారుకు వస్తుంటారు. మురికినీరు రహదారిపై విస్తరించడంతో రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి ఉంది. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరారు.


రహదారిపై విస్తరించిన మురికి నీరు

స్పందించారు.. కందిపప్పు మార్చారు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: 'అంగన్వాడీ పిల్లలకు నాసిరకం కందిపప్పు' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఉషారాణి ఆదేశాల మేరకు పర్యవేక్షకురాలు, సిబ్బంది మూడోవార్డు పరిధిలోని ఎస్.ఐ.జి.నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు ఇస్తున్న కందిపప్పును పరిశీలించారు. పుచ్చిపోయి పురుగులు పట్టిన పప్పును చూసి ఎందుకిలా జరిగిందని కార్యకర్త లోకేశ్వరిని ఆరాతీశారు. వెంటనే మంచిపప్పును తెప్పించి పాడైన పప్పును స్వాధీనం చేసుకున్నారు. ఇకపై ఇలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా చూస్తామని తల్లులకు హామీ ఇచ్చారు.


గురువారం చిన్నారులకు అందించిన తాజా కందిపప్పు

సర్వర్ పనిచేయకుంటే మేమేం చేసేది?

ఎఫ్.ఎం.కాలనీ(ఎం.వి.పి.కాలనీ), న్యూస్‌టుడే: చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీకి సర్వర్ అడ్డంకిగా మారింది. పౌరసరఫరాలశాఖకు చెందిన ఈపాస్ సర్వర్ తరచూ మొరాయించటంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పటం లేదు. గురువారం ఉదయం నుంచి సర్వర్ అనేక మార్లు పనిచేయకపోవటంతో ఎంవీపీకాలనీకి చెందిన లబ్ధిదారులు పడిన అవస్థలు అన్నీ ఇన్నీ కావు. గంటల తరబడి బారులుతీరాల్సి వచ్చింది. సాధారణంగా ఒక్కో డిపో నుంచి సుమారు 200 మంది లబ్ధిదారులకు నిత్యావసర వస్తువులు సరఫరా చేయగలుగుతారు. అయితే సర్వర్ సమస్య కారణంగా గురువారం 80 నుంచి 100 మందికి మాత్రమే సరుకులు సరఫరా చేశారు. మిగిలిన వారంతా నిరాశగా వెనుదిరిగారు. ఎంవీపీకాలనీ, అప్పుఘర్, పెదవాల్తేరు, లాసన్స్‌బేకాలనీ, మత్స్యకారగ్రామం తదితర ప్రాంతాల్లోని డిపోల వద్ద గంటల పాటు నిలబడినా ఫలితం లేకపోవటంతో డీలర్లపై లబ్ధదారులు విరుచుకుపడ్డారు. సర్వర్ పనిచేయకపోతే తామేమి చేయలేమంటూ డీలర్లు చేతులు ఎత్తేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.


డిపోల వద్ద బారులు తీరిన లబ్ధిదారులు

మూడేళ్లలో 85 సంస్థలతో ఒప్పందాలు

ఈనాడు, విశాఖపట్నం: గత మూడేళ్ల కాలంలో విశాఖలో 85 సంస్థల్ని ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. వీటి పెట్టుబడుల విలువ రూ. 86,846 కోట్లుగా తెలిపారు. 1,16,564 మందికి ఉపాధి కల్పించేందుకు మార్గం సుగమమైందని వివరించారు. ఈ వివరాలతో గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫార్మాస్యూటికల్, రసాయన, వస్త్ర తయారీ, రక్షణ, విడిభాగాలు, విద్య, శీతలపానీయాలు, సోలార్ పలకల తయారీ తదితర విభాగాలకు సంబంధించిన సంస్థలున్నాయని వివరించారు. ప్రస్తుతం 27 సంస్థలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయని, మరో 58 సంస్థలు నిర్మాణ ప్రక్రియను మొదలు పెట్టాయని తెలిపారు. హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ రూ. 17 వేల కోట్లతో రిఫైనరీ, షలియా పెట్రోల్ సంస్థ రూ. 15 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఏరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

వృక్షశాస్త్ర అధ్యాపకురాలికి ఏయూ పీహెచ్‌డీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: డాక్టర్ వి.ఎస్.కృష్ణ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు టి.పి.ఎం నివేదిత ఏయూలో డాక్టరేట్ అందుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో గిరిజనులు ఉపయోగించే కలపేతర అటవీ ఉత్పత్తులపై చేసిన పరిశోధనలకు నివేదిత పీహెచ్‌డీ పొందారు. డాక్టర్ పి.బలరామస్వామి యాదవ్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ చేశారు. ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు చేతుల మీదుగా పీహెచ్‌డీ అందుకున్నారు.


నివేదిత

పరిశోధనలకు పీహెచ్‌డీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: సూర్యకిరణాలు సకల రోగ నిరోధకాలని ఏయూ సంస్కృత విభాగం పరిశోధక విద్యార్థిని టి.ఉషారాణి తాను చేసిన పరిశోధనల్లో నిరూపించారు. ఈ అంశంపై చేసిన పరిశోధనలకు పీహెచ్‌డీ పొందారు. విజయనగరానికి చెందిన గోపాలకృష్ణశాస్త్రి రచనలపై పరిశోధకురాలు ఉషారాణి సంస్కృత విభాగం ఆచార్య గాయత్రిదేవి పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. వీసీ ఆచార్య నాగేశ్వరరావు చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.


ఉషారాణి

ఆలయ కమిటీలతో సమావేశం

టి.ఐ.సి.పాయింట్, ఆరిలోవ: ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ఆలయ కమిటీ ప్రతినిధులతో పోలీసులు గురువారం సమావేశం నిర్వహించారు. స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సి.ఐ. షణ్ముఖరావు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆలయాల్లోని హుండీలు, ఇతర ఆభరణాల రక్షణ విషయంలో ఆలయ కమిటీలు స్వీయ రక్షణ ఏర్పాట్లు చేసుకోవడంతో పాటు తప్పని సరిగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రానున్న పండగలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం వల్ల జన సంచారం తక్కువగా ఉంటుంది కాబట్టి మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


ఆలయ కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న సి.ఐ. షణ్ముఖరావు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మద్దిలపాలెం: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. గురువారం పదో వార్డులో వార్డు కార్యాలయం వద్ద జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఫిబ్రవరి నుంచి అర్హులగల వివిధ వర్గాల వారికి చంద్రన్న పెళ్లికానుకగా అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి సి.వి.పట్టాభిరామ్, గుడ్ల సత్యారెడ్డి, మళ్ల అప్పలరాజు, బుగత సత్యనారాయణ, వార్డు ప్రెసిడెంట్ మొల్లి శంకర్, కార్యదర్శి నారు గోపి, ముగడ వాసు, తెదేపా నగర ప్రచార కార్యదర్శి బొట్టా వెంకటరమణ, జెడ్పీ నల్లనయ్య, ఇఇ వెంకటి, డీఈ పద్మావతి, ఎ.ఈ. ఆర్.వీరరాఘవులు, ఎ.ఐఓ. హెచ్.ఓ. లక్ష్మీతులసి, పౌరసరఫరాల శాఖాధికారులు ఎం.వి.ప్రసాద్, ఆర్.ఐ. జగదీష్, జీవీఎంసీ ఏపీడీ మస్తాన్‌బీబీ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వివిధ విభాగాల అధికారులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: సమస్యలను పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలంటూ ఎస్.వి.వి.పి. వి.ఎం.సి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం ఉదయం ఎంవీపీకాలనీ నుంచి మద్దిలపాలెం కృష్ణా కళాశాల వరకు ర్యాలీ జరిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యు.లారెన్స్, ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త డాక్టర్ అప్పారావులు పర్యవేక్షించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు

రేపు జన్మభూమిలో మెగా వైద్య శిబిరం

ఎం.వి.పి.కాలనీ: పరిధి 7, 8 వార్డులకు సంబంధించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 6న మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెలగపూడి, తెదేపా ప్రధాన కార్యదర్శి సి.వి.పట్టాభిరామ్‌లు కోరారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి ఎంవీపీ కాలనీ ఏ.ఎస్.రాజా కళాశాల మైదానం (ఆశ్వారీదాస్ మైదానం)లో రెండు వార్డులకు కలిపి జన్మభూమి జరుగుతుందని పేర్కొన్నారు. కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగే వైద్యశిబిరంలో వైద్యులు పాల్గొని అన్ని రకాల వైద్యపరీక్షలు ఉచితంగా జరుపుతారని తెలిపారు.

ఏయూలో ఎస్సీ ఉద్యోగుల సమస్యలపై ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీకి వినతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎస్సీ ఉద్యోగుల సమస్యలపై ఏయూ ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గురువారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీకి వినతిపత్రం అందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంఘం అధ్యక్షులు ఎం.ఎస్.రవిరాజు, కార్యదర్శి ప్రదీప్, గౌరవాధ్యక్షులు వై.కృష్ణ, గౌరవ సలహాదారు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

పింఛనర్లకు కరువు భత్యం పెంపు

మాధవధార, న్యూస్‌టుడే: హార్బర్ అండ్ పోర్టు పింఛనర్లకు కరువు భత్యం పెరిగినట్లుగా అసోసియేషన్ అధ్యక్షుడు చౌదిరి అప్పారావు తెలియజేశారు. జనవరి నుంచి మార్చి వరకు క్లాస్ 3,4 పింఛనర్లకు 4 శాతం, క్లాస్ 1,2 పింఛనర్లకు 3.5 శాతం కరువు భత్యం పెరిగిందని, ఈ విషయాన్ని పింఛనర్లలంతా గమనించాలని కోరారు. 6న పోర్టు పింఛనర్ల కార్యాలయం వద్ద పింఛన్ అదాలత్ నిర్వహిస్తున్నారని, పింఛనర్లలంతా హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గురుద్వారా, న్యూస్‌టుడే: నక్కవానిపాలెం 60 అడుగుల రహదారిలో 11కేవీ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పలు ప్రాంతాల్లో విద్యుత సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్-1 డీఈఈ జనార్ధనరావు ఓ ప్రకటనలో తెలిపారు. 60 అడుగుల రహదారి, ప్రియదర్శనీ కాలనీ, కేఆర్ఎం కాలనీల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

భారీ వాహనాల నిలిపివేత

"ఈనాడు" వాట్సప్‌కి సమస్యలు

న్యూస్‌టుడే, తాటిచెట్లపాలెం



సమస్య : ముప్పై మూడో వార్డులోని తాటిచెట్లపాలెం రోడ్డులో పెద్ద పెద్ద గోతులు ఉన్నాయి. ఈ కారణంగా వాహన చోదకులు జారి పడుతున్నారు. దీంతో ఇటువైపు రావాలంటే చాలా అవస్థలు పడాల్సి వస్తోంది. **–కె.ఎస్.కుమార్, తాటిచెట్లపాలెం.**

జవాబు : తాటిచెట్లపాలెం నుంచి న్యూకాలనీకి వెళ్లే రోడ్డులో యూజీడీ పైపులైన్ ఉండడంతో ఈ సమస్య తలెత్తుతోంది. గతంలో ఇక్కడ రోడ్డు నిర్మాణం చేపట్టినప్పుడు వాటి మ్యాన్ హోల్ మూతల కోసం కొద్దిగా ఖాళీ ఉంచడంతో ఇవి గోతులుగా తయారయ్యాయి. వీటికి మరమ్మతులు చేయడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాము. త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తాం.
–శ్రీరాంమూర్తి, ఎ.ఇ., జీవీఎంసీ.



సమస్య : ముప్పై అయిదో వార్డులోని బి.ఎన్.వన్.టి.ఎన్.కాలనీలో మెయిన్‌రోడ్డుపై భారీ వాహనాలను ఇష్టానుసారంగా రోడ్డుమీద పార్కింగ్ చేసి వదిలేస్తుండడంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.
–జి.నివాస్, రైల్వేక్వార్టర్స్, తాటిచెట్లపాలెం.

జవాబు : ఈ ప్రాంతంలో ప్రయివేట్ ట్రాన్స్‌పోర్టుకు చెందిన కొంతమంది తమ సంస్థకు చెందిన బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలు ఇక్కడ పార్కింగ్ చేస్తుండడంతో ఈ సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ప్రయివేట్ ట్రాన్స్‌పోర్టు యజమానులపై తగిన చర్యలు తీసుకుంటాం. గతంలో కూడా కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించడంతో ఈ సమస్యను పరిష్కరించగలిగాం.
– జి.శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ.



సమస్య : ముప్పై ఒకటో వార్డులోని రైల్వేన్యూకాలనీలో డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తుండడంతో మురుగునీరు రోడ్డు మీద పారుతోంది. దీంతో ఇక్కడ తీవ్రస్థాయిలో దుర్గంధం వెలువడుతోంది. ఇటువైపు వచ్చే పాదాచారులు ముక్కు మూసుకొని రావాల్సి వస్తోంది.
–డి.లక్ష్మిరాజ్యం, న్యూకాలనీ.

జవాబు : రైల్వేన్యూకాలనీ మెయిన్‌రోడ్డుపై డ్రైనేజీలు మరమ్మతులు చేస్తుండడంతో కొన్ని చోట్ల మురుగునీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతోంది. అయినప్పటికీ ఎప్పటికప్పుడు ఈ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపడతూ సమస్య లేకుండా చేస్తున్నాము. డ్రైనేజీలను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం.
– పట్నాయక్, 31వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

సమస్య : ముప్పై ఒకటో వార్డు రైల్వేన్యూకాలనీలో డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో డ్రైనేజీలు పూడికలతో నిండిపోయి అధ్వానంగా ఉంటున్నాయి. ఒక్కోసారి అందులోంచి మురుగునీరు బైటకు వస్తుంది,
–ఎన్.రాజు, న్యూకాలనీ.



జవాబు: ఈ ప్రాంతంలో డ్రైనేజీలు నిర్మించి పదిహేను, ఇరవై ఏళ్లు గడిపోయింది. దీంతో డ్రైనేజీలు అధ్వానంగా తయారయ్యాయి. డ్రైనేజీల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.
–శ్రీరాంమూర్తి, ఎ.ఇ.,జీవీఎంసీ.

ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. మీరు చేయాల్సిందల్లా మీ ప్రాంత సమస్యల చిత్రాలను తీసి, వివరాలను క్లుప్తంగా రాసి ఈ కింది వాట్సాప్ నెంబర్లకు మీ పేరుతో సహా పంపడమే.

కంచరపాలెం	98 48 52 32 76
మాధవధార	80 08 57 47 96
మురళీనగర్	80 08 57 47 93
గురుద్వారా	80 08 56 67 66
సీతంపేట	80 08 31 99 33
అక్కయ్యపాలెం	80 08 57 47 90

వాకర్స్ క్లబ్‌కు ల్యాప్‌టాప్ విరాళం



ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న దృశ్యం

మురళీనగర్, న్యూస్‌టుడే : సమాజ సేవలో భాగంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న వాకర్స్‌క్లబ్ తమ సేవలు మరింత విస్తృత పరిచే దిశగా కంప్యూటర్ అవసరాల్ని తీర్చడానికి ల్యాప్‌టాప్ సమకూరింది. 2018 సంవత్సరానికి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కె.జి.కృష్ణారావు గురువారం సాయంత్రం దీన్ని మాజీ అధ్యక్షుడు బుచ్చయ్య చేతుల మీదుగా క్లబ్‌కు విరాళంగా అందజేసారు. సుమారు 700 మంది సభ్యులున్న ఈ క్లబ్‌కు ల్యాప్‌టాప్ ఎంతో అవసరమని అన్నారు. సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడానికి ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తామని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సి. హెచ్.కృష్ణమూర్తి, కె.త్రిపురసుందరరావు అన్నారు.

మూడేళ్లలో 85 సంస్థలతో ఒప్పందాలు

వాటి పెట్టుబడుల విలువ సుమారు రూ. 87 వేల కోట్లు

ఈనాడు, విశాఖపట్నం: గత మూడేళ్ల కాలంలో విశాఖలో 85 సంస్థల్ని ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. వీటి పెట్టుబడుల విలువ రూ. 86,846 కోట్లుగా తెలిపారు. 1,16,564 మందికి ఉపాధి కల్పించేందుకు మార్గం సుగమమైందని వివరించారు. ఈ వివరాలతో గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫార్మాష్యూటికల్, రసాయన, వస్త్ర తయారీ, రక్షణ, విడిభాగాలు, విద్య, శీతలపానీయాలు, సోలార్ పలకల తయారీ తదితర విభాగాలకు సంబంధించిన సంస్థలున్నాయని వివరించారు. ప్రస్తుతం 27 సంస్థలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయని, మరో 58 సంస్థలు నిర్మాణ ప్రక్రియను మొదలుపెట్టాయని తెలిపారు. హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ రూ. 17 వేల కోట్లతో రీఫైనరీ, ఘలియా పెట్రోల్ సంస్థ రూ. 15 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఏరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.



మత్తు వదిలించారు

దర్పణం

మాధవధార, న్యూస్‌టుడే: పై చిత్రం చూశారా... ఇదేదో కార్యాలయం వద్ద నిలిపివేసిన వాహనాలని భావిస్తే, మీరు తప్పులో కాలేసినట్లే. డిసెంబర్ 31 రాత్రి నగరంలో యువత అధిక సంఖ్యలో మద్యం తాగి వాహనాలు నడిపారు. ఆ రోజు కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు పలు ప్రాంతాల్లో వాహన చోదకులకు శ్వాస పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలను నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. ఆయా వాహనాలను స్వాధీనం చేసుకొని స్టేషన్‌లో ఉంచారు. నగరంలో మొత్తం ఆ ఒక్క రోజు 650 మంది పట్టుబడితే ఒక్క కంచరపాలెం స్టేషన్ పరిధిలోనే 100 మందికి పైగా పట్టుబడటం గమనార్హం. వీరంతా బుధ, గురు వారాల్లో కౌన్సెలింగ్‌కి హాజరయ్యారు. అనంతరం కోర్టులో హాజరై జరిమానా చెల్లించాలి. ఇందులో లైసెన్సు లేని వారికి జరిమానా విధిస్తారు. లైసెన్స్ ఉన్న వారికి మూడు నెలల పాటు లైసెన్స్ నిలిపివేస్తారు.

ఈనెల 7న ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ పోటీలు

గురుద్వారా: ఆంధ్రాబాడీ లిఫ్టింగ్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7న విశాఖలో 4వ ఓపెన్ ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ పోటీల్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎన్. శివశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. గతించిన బాడీబిల్డర్ కిలాని అప్పలనారాయణ పేరు మీద పోటీల్ని వేమన మందిరంలో వీటిని జరపనున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 9 నుంచి క్రీడాకారులకు బరువు కొలిచి 10 గంటలకు పోటీలు ప్రారంభిస్తామని తెలిపారు. పోటీలు 50, కేజీల నుంచి 55, 60, 65, 70, 75, 80, 85 కేజీల పైబడి సీనియర్స్ 8 గ్రూప్‌ల్లో తలపడతారని, దీంతో పాటు మాస్టర్స్ 40, 45, 50, 55 సంవత్సరాలు పైబడి నాలుగు గ్రూప్‌ల్లో పోటీపడతారని ప్రకటించారు. వివరాలకు 88852 03519, 9866603715 ఫోన్ నెంబర్లలో ప్రధాన కార్యదర్శి కిలానీ గణేశ్‌ను సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు.

ఉచిత సరుకుల కోసం తప్పని పడిగాపులు

గురుద్వారా, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ప్రజలకు చౌకదుకాణాల ద్వారా అందజేస్తున్న ఉచిత సరుకుల కోసం పడిగాపులు తప్పడం లేదు. వాటిని తీసుకోవడం తల ప్రాణం తోక కొస్తుందనే చెప్పుకోవాలి.. దుకాణాల్లో ఆధార్ వివరాలు పొందుపరిచే యంత్రాలు మొరాయిస్తుండటంతో ఉదయం వెళ్లిన వారు సాయంత్రం వరకు అక్కడే నిరీక్షించాల్సి వస్తుంది. యంత్రాలు నెమ్మదిగా పనిచేయడంతో ఒకరికి సరుకులు ఇవ్వడానికి సుమారు గంట సేపు సమయం పడుతుంది. దీంతో దుకాణాల దరి ప్రజలు బారులు తీరుతున్నారు. చిన్నా, పెద్దా అని లేకుండా గంటల కొద్ది ఎండలో నిరీక్షించి యంత్రం ఎప్పుడు పనిచేస్తుందోనని ఎదురుచూపులు చూస్తున్నారు. ఇదిలా ఉండటంతో రోజుకు పది మందికి కూడా ఇవ్వడం కష్టంగా మారుతుందని డీలర్లు చెబుతున్నారు. సక్రమంగా ఇచ్చే సమయంలో యంత్రం నెమ్మది అవ్వడం, ఒక్కోసారి ఆగిపోవడంతో సమస్య ఏర్పడుతుందని వాపోతున్నారు. సరుకులు కోసం వస్తున్న వృద్ధులు వరుసలో నిలబడ లేక నీడలోకి వెళ్లలేక ఆశతో ఎదురుచూస్తున్నారు. కొంత మంది రెండు , మూడు రోజులు నుంచి దుకాణం చుట్టూ వరుస కడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. రేషన్ సరుకులు తీసుకోవడానికి ఆ రోజంతా పని మానేయాల్సి వస్తుందంటూ కూలీ పనిచేసుకునే కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే : 39వ వార్డు సెక్టర్-11 బృందావన్ పార్కు ఎదురుగా ఉన్న రేషన్ డిపోనెం.652లో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకల్ని పంపిణీ చేశారు. తెదేపా అర్బన్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సనపల వరప్రసాద్ మాట్లాడుతూ తెల్లకార్డుదారులంతా తమకు కేటాయించిన డిపోల్లోనే ఈ సరుకులు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్.దవళకుమారి, మధు, ఉద్దండరావు, చంటి, భాజపా నాయకులు ఎస్.రామకృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు శాంతి, లలితకుమారి, శఠారి మోహన్ పాల్గొన్నారు.



చౌకదుకాణాల దరి పడిగాపులు కాస్తున్న ప్రజలు

విశాఖ దక్షిణం

‘సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారు’

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: దిల్లీలో ఆమ్‌ఆద్మీ ప్రభుత్వం చేపడుతోన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను భాజపా అడ్డుకుంటోందని ఆ పార్టీ విశాఖ జిల్లా బాధ్యులు షీతల్ ఆరోపించారు. గురువారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. దిల్లీలో ఆమ్‌ఆద్మీపై ప్రజలు చూపిస్తోన్న ఆదరణను ఓర్వలేక భాజపా కుయుక్తులు పన్నుతోందన్నారు.

విజ్ఞాన యాత్రకు వెళ్దాం!



విజ్ఞాన యాత్రలో విద్యార్థులు

ఆర్ఎంఎస్ఏ ఆధ్వర్యంలో అమలు

న్యూస్‌టుడే, మహారాణిపేట

విజ్ఞాన యాత్రలు జ్ఞానాన్ని పెంపొందింపచేస్తాయి. క్షేత్రస్థాయి పర్యటనలు విషయ అవగాహనను పెంచుతాయి. విద్యార్థులు వినేదాని కంటే ప్రత్యక్షంగా చేసే దానిలోనే తాదాత్మ్యం చెందుతారు. అందుకే రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు క్షేత్రస్థాయి పర్యటనలకు, విజ్ఞాన యాత్రలకు అవకాశం కల్పిస్తోంది. ఇందులో భాగంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు విజ్ఞానాన్ని పాదుకొల్పుకుంటున్నారు.


విద్యార్థులకు చక్కటి అవకాశం..

ప్రతీ ఉన్నత పాఠశాలలో తొమ్మిది తరగతి చదువుతుండే 40 మంది విద్యార్థులకు ఆర్ఎంఎస్ఏ విజ్ఞాన యాత్రకు అవకాశం కల్పించింది. తరగతిలో 60 శాతం కానీ అంతకంటే ఎక్కువ కానీ హాజరు ఉన్న విద్యార్థులు దీనికి అర్హులు. యాత్రలో భాగంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, ప్రయాణ ఖర్చుల కోసం ఒక్కో విద్యార్థికి రూ.200 మంజూరు చేసింది. నగరంలోని పారిశ్రామిక సంస్థలైన వీపీటీ, స్టీల్‌ప్లాంట్, హిందూస్థాన్ షిప్‌యార్డు, ఎన్ఎస్‌టీఎల్, ఎన్‌టీపీసీతో పాటు విజ్ఞానదాయకమైన జంతు ప్రదర్శన శాల, తొట్లకొండ, బొర్రా గుహలు తదితర ప్రాంతాల్లో పర్యటించేందుకు అవకాశమేర్పడింది. ఇలా దక్షిణ నియోజకవర్గంలోని 9 ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న 360 మంది విద్యార్థులు ఈ పర్యటనలకు వెళ్లి వస్తున్నారు.

తరగతి పాఠాలతో అన్వయం...

పుస్తకాల్లో ఉన్న పాఠాలతో బయటి ప్రపంచాన్ని అన్వయించుకునేందుకు ఈ పర్యటనలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థ, భౌగోళిక విషయాలు, అడవులు, జంతువులు, వాటి జీవనవిధానం తదితర విషయాలను లోతుగా అవగాహన చేసుకునేందుకు ఈ పర్యటనలు ఉపకరిస్తున్నాయి. వీటితో విద్యార్థుల్లో బృంద స్ఫూర్తి, అందరిలోనూ కలుపుగోలుగా వ్యవహరించడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కూడా విజ్ఞానయాత్రలు దోహదపడుతున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

విజ్ఞానాన్ని పొందాం...



ఈ పర్యటనలో ఎన్నో అంశాలు తెలుసుకున్నాం. పాఠ్యపుస్తకాల్లో అర్థం కాని అంశాలు ప్రత్యక్షంగా చూడడం వల్ల సులువుగా అవగాహనకు వచ్చాం. నిత్యం పుస్తకాలతో కుస్తీలు పట్టే కంటే ఇలా పర్యటనలు చేస్తూ నేర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. విజ్ఞానం తరగతి గదుల్లో కంటే ప్రకృతిలోనే ఉంటుందనేది బోధపడింది.

– పి.లక్ష్మి, విద్యార్థిని

చదువుపై ఆసక్తి..



సర్కారీ బడుల్లో అందరూ మా లాంటి వాళ్లే చదువుతారు. వీరికి ఇళ్లు, పాఠశాల తప్ప మరేవీ తెలియదు. దీంతో పర్యటనల ద్వారా నేర్చుకునే అంశాలు గతంలో కోల్పోయే వాళ్లం. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ పర్యటన తర్వాత కొత్త ఉత్సాహంతో చదువులపై దృష్టి పెడతాం.

– కె.నరేశ్, విద్యార్థి

ప్రత్యక్షంగా చూస్తే..



విన్నదానికంటే.. చదివినదానికంటే.. ప్రత్యక్షంగా చూడడం వల్ల విద్యార్థులు అధికంగా నేర్చుకుంటారు. విద్యార్థులే ఆయా అంశాలను పరిశీలిస్తే విషయావగాహన పెరగడంతోపాటు దీర్ఘకాలం పాటు గుర్తుండిపోతుంది. ఈ పర్యటన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం. విద్యార్థుల్లో తరగతి గదుల్లో కంటే ఇక్కడ కొత్త ఉత్సాహాన్ని చూశాం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇలాంటి సర్కారీ బడుల్లో చదివే విద్యార్థులకు ఎంతో మంచిందని భావిస్తున్నాం.

– ఓ.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు

సామర్థ్యాలు పెరుగుతాయి



విద్యార్థి దశలో నేర్చుకునే శక్తి, విషయాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల చిన్నతనంలో చేసే పర్యటనలు జీవితాంతం గుర్తుండిపోతాయి. ఈ పర్యటనలో నేర్చుకునే అంశాలను ప్రాజెక్టు రూపంలో తయారు చేయమమని నిర్దేశిస్తాం. దీని ద్వారా రాత సామర్థ్యం, చిత్రలేఖన సామర్థ్యాలు పెరుగుతాయి. విద్యార్థులు కూడా తరగతి గదిలో ఇచ్చే నిర్దేశాల కంటే పర్యటనల్లో ఇచ్చే నిర్దేశాలను సులువుగా చేస్తారు.

– కె.బలరామ కృష్ణ, ఉపాధ్యాయుడు

‘బోయలను ఎస్టీల జాబితాలో చేర్చొద్దు’

వన్‌టౌన్, న్యూస్‌టుడే: బోయ, వాల్మీకి వర్గాలను ఎస్టీల జాబితాలో చేర్చొద్దని రాష్ట్ర ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బి.ఎల్.మధుకుమార్, వైఎస్ఆర్ విద్యార్థి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి టి.సురేష్‌కుమార్‌లు కారెం శివాజీకి వేర్వేరుగా వినతులు అందించారు. బోయలను ఎస్టీల జాబితాలో చేర్చేందుకు వస్తోన్న ప్రతిపాదనలను అడ్డుకోవాలన్నారు. ఇప్పటికే ఎస్టీ జాబితాలో 35 తెగలు/కులాలు ఉన్నారని, వారికి కేవలం 7.5 శాతం రిజర్వేషన్లకు బదులు 6 శాతం మాత్రమే అమలుచేస్తున్నారని, జనాభాకు తగ్గట్టుగా ఇవి లేవన్నారు. ఈ తరుణంలో కొత్తగా బోయలను చేర్చితే ఎస్టీలకు అన్యాయం జరుగుతుందన్నారు.

విద్యార్థుల ఆరోగ్య రక్షణకు కృషి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వివిధ ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది వారికి మంచి భవిష్యత్ కల్పించేందుకు ఆలిండియా హెల్త్ ఇన్ ఎడ్యుకేషనల్ ఫిజికల్ డిజిటల్ క్యాంపస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు కేర్ అండ్ గ్రో సంస్థ వ్యవస్థాపకురాలు మేఘన కంభం తెలిపారు. గురువారం డాబాగార్డెన్స్‌లోని వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 6న ఉక్కునగరం చైతన్య పబ్లిక్ స్కూల్ 23వ వార్షికోత్సవం సందర్భంగా సృష్టి వరల్డ్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, తల్లిదండ్రులకు అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పిల్లల విభాగాధిపతిగా డాక్టర్ వేణుగోపాల్



వన్‌టౌన్, న్యూస్‌టుడే: కింగ్‌జార్జి ఆసుపత్రిలోని పిల్లల విభాగాధిపతి (హెచ్‌వోడీ) డాక్టర్ పి.వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ కొనసాగిన డాక్టర్ పద్మలత హెచ్‌వోడీ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీంతో రెండో యూనిట్ ప్రొఫెసరు అయిన డాక్టర్ వేణుగోపాల్ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. పిల్లల విభాగానికి సంబంధించిన వ్యవహారాలను ఇక నుంచి ఆయన పర్యవేక్షించనున్నారు.

బంగారు పతక విజేత డాక్టర్ మణికుమారి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్యకళాశాల విశ్రాంత ఆచార్యులు, ప్రముఖ ఉదరకోశవ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ఇ.పెదవీర్రాజు బంగారు పతకాన్ని ఈసారి పెథాలజీ విభాగ జూనియర్ వైద్యురాలు డాక్టర్ కుసుమంచి ఎన్ఎం.మణికుమారి గెలుపొందారు. ప్రతీ ఏటా పీజీ స్థాయిలో ఉత్తమ పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి డాక్టర్ పెదవీర్రాజు బంగారుపతకాన్ని బహూకరిస్తున్నారు. ఈ క్రమంలో గురవారం ఏఎంసీ ఎస్పీఎం విభాగంలో పోటీలు నిర్వహించారు. పెథాలజీ, మైక్రోబయాలజీ, రేడియాలజీ విభాగాల నుంచి ఆరుగురు పీజీలు తమ పరిశోధన పత్రాలను పోటీలకు పంపారు. ఆయా పత్రాలను విశ్రాంత ప్రిన్సిపల్ పి.ఎ.జయకర్, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ రామలక్ష్మి, రేడియాలజిస్ట్ డాక్టర్ కె.సుమన్‌లతో కూడిన న్యాయనిర్ణేతల బృందం పరిశీలించి, డాక్టర్ మణికుమారిని బంగారు పతకానికి ఎంపిక చేశారు.


డాక్టర్ మణికుమారికి బంగారు పతకం బహూకరిస్తున్న డాక్టర్ పెదవీర్రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.సుధాకర్ తదితరులు

అలరించిన సంగీత విభావరి

డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే: వైజాగ్ సింగర్స్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. ఎస్.జగదాంబ, కె.నారాయణరావు, వెంకటేష్ మాస్టారు, మహ్మద్ ఖాన్, జగదీష్‌కుమార్‌లతో పాటు పలువురు గాయనీగాయకులు ఆలపించిన గీతాలు ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి. కార్యక్రమంలో పలవురు వాయిద్యకారులు సోమేష్, చలం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సంగీత విభావరిలో గీతాలు ఆలపిస్తున్న పలువురు గాయనీ గాయకులు

బిడ్డను అపహరించిన కన్న తండ్రి

తల్లికి అప్పగించిన పోలీసులు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: భార్యాభర్తల మధ్య చోటుచేసుకున్న చిన్నపాటి తగాదా వల్ల విజయనగరం నుంచి నాలుగు నెలల కన్నబిడ్డని అపహరించి తండ్రి విశాఖకు తీసుకురావడంతో వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమక్షంలో బిడ్డను తల్లికి అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరానికి చెందిన షేక్ బాషా, షేక్ అజ్మీర్ దంపతుల మధ్య గత కొన్నిరోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు నెలలు వయసున్న కుమారుడిని భార్యకు తెలియకుండా బాషా గతనెల 26న విశాఖపట్నానికి తీసుకొచ్చాడు. గతంలో పరిచయమున్న నగరంలోని రెల్లివీధికి చెందిన వడ్డాది దుర్గా, సంధ్యలకు చిన్నారిని రాత్రి 8 గంటలకు అప్పగించాడు. పది నిమిషాల్లో వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో వారు స్థానిక వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మరుసటి రోజు తెల్లవారుజామున బాషా వచ్చి, చిన్నారి గురించి అడిగ్గా, అతనిపై అనుమానం వచ్చి తల్లిని తీసుకురమ్మన్నారు. మరోవైపు విజయనగరంలో చిన్నారి కోసం గాలించిన తల్లి అక్కడి వన్‌టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసు సిబ్బంది భర్తను విచారించగా విశాఖలో ఉంచానని వారికి చెప్పాడు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమక్షంలో భార్యాభర్తలిద్దరికీ కౌన్సెలింగ్ చేసి చిన్నారిని తల్లికి అప్పగించారు. కార్యక్రమంలో ఎస్సై రామారావు, ఏఎస్సై రమణమూర్తి, కమిటీ సభ్యులు బి.హేమలత తదితరులు పాల్గొన్నారు.


పోలీసుల సమక్షంలో కన్న తల్లికి బాబుని అప్పగిస్తున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు

ఆర్డీవో, తహసిల్దార్‌పై శాఖాపరమైన విచారణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ రెవెన్యూ డివిజన్ ఆర్డీవో ఎస్.వెంకటేశ్వర్లు, ఆనందపురం మండల మాజీ తహసిల్దార్ ఎస్.వి.అంబేడ్కర్‌లపై శాఖాపరమైన విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఇద్దరు అధికారులకు తమపై వచ్చిన ఆరోపణలకు పదిరోజుల వ్యవధిలో వివరణ ఇవ్వాలని శ్రీముఖాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్‌మోహన్‌సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. ఆనందపురం మండల పరిధిలో తుర్లవాడ సర్వే సంఖ్యలు 209, 210లకు సంబంధించిన ఆరు ఎకరాల భూముల నోటిఫికేషన్ దస్త్రాన్ని ఎలాంటి విచారణ చేయకుండా తదుపరి చర్యలకు మండల తహసిల్దార్ అంబేడ్కర్ ఆర్డీవోకు పంపారు. తహసిల్దార్ పంపిన నివేదికను ఆర్డీవో యథాతథంగా కలెక్టర్‌కు పంపారు. 2016లో జరిగిన దీనికి సంబంధించిన నాటి కలెక్టర్, జేసీ తమ స్థాయిలో ఆరా తీసిన సమయంలో పూర్తిస్థాయిలో విచారణ జరపలేదన్న అంశం వెల్లడైంది. దీని ఆధారంగా 2016 డిసెంబరులో కలెక్టర్ పంపిన నివేదిక ఆధారంగా శాఖాపరమైన విచారణకు తాజాగా ఆదేశించారు. ఆర్డీవో, తహసిల్దార్‌లు ఇచ్చిన వివరణల ఆధారంగా తదుపరి విచారణ జరగనుంది.

విశాఖ దక్షిణం

నేడు డీసీఐ ప్రజా బ్యాలెట్

మహారాణిపేట: డీసీఐ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ శుక్రవారం ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు వెంకటరావు తెలిపారు. కార్యక్రమం సీహార్స్ కూడలిలోని రిలే దీక్ష స్థలి వద్ద ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు. కార్మిక సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పుట్టిన రోజు చుట్టూ అక్రమాల పుట్ట

- పింఛన్లు, ఇళ్లు, రేషన్ కార్డులు పొందేందుకు ఆధార్‌లో దిద్దుబాట్లు
- అడ్డాగా మారుతున్న మీ సేవా కేంద్రాలు
- ఆయా మార్పులను నిలిపేసిన అధికార యంత్రాంగం

న్యూస్‌టుడే, వన్‌టౌన్

విశాఖ నగరంతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉన్న మీసేవా కేంద్రాల్లో జరుగుతోన్న ఆధార్ కార్డుల్లో తప్పిదాల దిద్దుబాట్లను నిలిపివేశారు. రేషనుకార్డులు, పింఛన్ల పొందేందుకు కొన్ని కేంద్రాల్లో వయసు నిర్ధరణ కోసం పుట్టిన తేదీల్లో మార్పులు చేర్పులు చేస్తున్నారు. వయసు లేకున్నా అధికంగా వేసుకొనే ప్రక్రియలో భాగంగా పుట్టిన తేదీలను ఇష్టం వచ్చినట్లు మార్చేస్తున్నారు. ఇటీవల నర్సీపట్నం మీ సేవా కేంద్రంలో ఈ తరహా మోసాలు వెలుగుచూశాయి. ఇదే కోవలో అరకు, పాడేరు, ఇతర గిరిజన మండలాలతో పాటు మైదాన ప్రాంతంలో ఉన్న అనకాపల్లి, చోడవరం, నగర పరిధిలోనూ అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



రూ. వెయ్యి నుంచి రూ. 2 వేలు...

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పేదలకు పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించింది. వీటికి రేషను కార్డును ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్లు, ఇళ్ల కోసం ఎక్కువమంది దరఖాస్తులు చేస్తున్నారు. 60 ఏళ్లు పైబడ్డవారే పింఛన్లకు అర్హులు. కానీ ఆధార్ కార్డుల్లో ఉన్న పుట్టిన తేదీలు పింఛన్లకు సరిపోవడం లేదు. దీంతో ఆయా దరఖాస్తులను అధికారులు తిరస్కరిస్తున్నారు. ఇలాంటి వారు మీసేవా కేంద్రాల నిర్వాహకులపై ఒత్తిడి తెచ్చి మరీ పుట్టిన తేదీని మార్చుకుంటున్నారు. దీనికి మీసేవా కేంద్రాల నిర్వాహకులు అవకాశాన్ని బట్టి రూ. వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు వసూలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 200లకు పైగా మీసేవా కేంద్రాలున్నాయి. ఇటీవల కొత్తగా మరో వంద కేంద్రాలను మంజూరు చేశారు. దాదాపు ప్రతీ కేంద్రంలో పుట్టిన తేదీలను ఆధార్ కార్డుల్లో ఇష్టం వచ్చినట్లుమార్చేస్తున్నారు. గిరిజన, మైదాన గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది ఎమ్మెల్యేల అనుచరులు పుట్టిన తేదీ మార్చాలని మీసేవా కేంద్రాల నిర్వాహకులపై ఒత్తిడి తెస్తుండటం విశేషం.

ఇళ్లకోసం మరో ఎత్తుగడ

నగర పరిధిలో పేదలకు పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. నగరానికి ఆనుకొని ఉన్న ఏ ప్రాంతంలోనైనా పక్కా గృహం విలువ రూ. 7 నుంచి రూ. 10 లక్షల వరకూ ఉంటోంది. ఇంతటి ఖరీదైన ఇళ్లను ఎలాగైనా సొంతంచేసుకొనేందుకు కొత్త ఎత్తుగడతో లబ్ధిదారులు వస్తున్నారు. వీరికి రాజకీయుల అండ కూడా ఉంటోంది. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పేదలు వలస వచ్చి విశాఖలో నివాసం ఏర్పాటు చేసుకోవాలని ప్రయత్నిస్తునామ్నరు. వీరికి సొంత గ్రామాల్లో ఇళ్లు, రేషనుకార్డులున్నాయి. ఉపాధి కోసం విశాఖకు వచ్చిన వీరంతా పోర్టబులిటీ కింద విశాఖలో రేషను సరకులు తీసుకుంటున్నారు. పనిలో పనిగా ఇల్లు పొందేందుకు తమ కుటుంబంలో ఉండే పెద్దల పేరుతో కొత్తరేషను కార్డు కోసం దరఖాస్తు చేశారు. ఇలా చేసిన దాదాపు 19 వేల దరఖాస్తులను ప్రజా సాధికార సర్వేతో సరిచూస్తే కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆయా దరఖాస్తులను అధికారులు సునిశితంగా పరిశీలించే ప్రక్రియను చేపట్టారు. కుటుంబ పెద్ద పేరుతో రేషను కార్డు తీసుకొని ఇంటిని సాధించుకోవాలనే ఆలోచనతో ఇలా చేస్తున్నారు. ఇలాంటి వాటికి మీసేవా కేంద్రాలు అడ్డాగా మారుతున్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్రాల్లో విభజన రేషన్ కార్డులు, ఆధార్ కార్డుల్లో మార్పులకు సంబంధించిన పనులను నిలిపివేశారు.

తప్పిదాలు నిరూపితమైతే క్రిమినల్ కేసులు: కలెక్టర్

ఆధార్‌కార్డుల్లో పుట్టిన తేదీల విషయంలో తప్పిదాలు రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. పింఛన్లు, ఇతరత్రా పథకాల కోసం కొంతమంది ఆధార్‌లోని పుట్టిన తేదీల్లో మార్పులు చేయిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలోకూడా ఉందన్నారు. మీసేవా కేంద్రాల్లో జరుగుతున్న తప్పిదాలపై విచారణచేస్తున్నామన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ 8వ రోజు రిలేదీక్షలు కొనసాగాయి. ఉదయం 8 గంటలకు దీక్షా శిబిరానికి చేరుకుని, సాయంత్రం 5 గంటల వరకూ మత్స్యకారులు, నాయకులు శిబిరంలోనే ఉంటున్నారు. గురువారం శిబిరాన్ని ఉద్దేశించి ఏపీ మెకనైజ్డ్ బోటు ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు పీసీ అప్పారావు, విశాఖ కోస్టల్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్రి కొండబాబు మాట్లాడారు.

సంక్షేమ ఫలాలు అందరికీ

మంత్రి గంటా శ్రీనివాసరావు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందజేస్తున్నామని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఇందిరాప్రియదర్శిని మైదానంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతిని వెలిగించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. జగదాంబ కూడలి నుంచి పాతపోస్టాఫీస్ వరకూ రహదారి విస్తరణను త్వరలో చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. రూ. 40 కోట్లతో నిధులతో ఫిషింగ్ హార్బర్‌ను ఆధునికీకరించడానికి డీపీఆర్ రూపొందిస్తున్నట్టు వివరించారు. రూ 7.39 కోట్లతో రైతుబజార్‌ను అత్యాధునిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఇసుక కొండ సత్యనారాయణ స్వామి ఆలయ ఘాట్‌రోడ్డు పనులకు ఇప్పటికే టెండర్‌లను పిలిచామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా మత్స్యకారులకు 75 శాతం సబ్సిడీతో వలలు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, జన్మభూమి ప్రత్యేకాధికారి ఎం.ఎం.నాయక్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, యూసీడీ పీడీ శ్రీనివాసన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జ్యోతిని వెలిగిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు తదితరులు

గిరిజన బాలికకు న్యాయం చేయాలి



ఆందోళన చేస్తున్న ఐద్వా, దివ్యాంగ బాలలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: గిరిజన బాలికపై అత్యాచారం చేసిన ఘటనను నిరసిస్తూ ఐద్వా, దివ్యాంగ బాలల ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఐద్వా నాయకులు బొట్టా ఈశ్వరమ్మ మాట్లాడుతూ నగరంలో మహిళలకు భద్రత కరవైందని, పట్టపగలే బహిరంగంగా మహిళలపై దాడులు చేస్తున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. సంఘటనకు బాధ్యులైనవారిపై ఎస్సీ, ఎస్టీ, నిర్భయ చట్టాల కింద కేసులు నమోదు చేసి, జైలు శిక్ష విధించాలన్నారు.

పరామర్శించిన న్యాయమూర్తి

విశాఖలీగల్, న్యూస్‌టుడే: దువ్వాడ సెజ్‌లో అత్యాచారానికి గురై, కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన బదిర బాలికను లోక్‌అదాలత్ కార్యదర్శి, న్యాయమూర్తి ఎస్.దామోదరరావు గురువారం పరామర్శించారు. బాధితురాలి నుంచి సంఘటన వివరాలను తెలుసుకొన్నారు. పోలీసుల నుంచి కేసు పురోగతి వివరాలను తెలుసుకున్నారు. లోక్‌అదాలత్ ఛైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వి.జ్యోతిర్మయి ఆదేశాలమేరకు న్యాయసేవలను బాధితురాలికి అందించటానికి లోక్‌అదాలత్ రంగంలోకి దిగిందన్నారు. లోక్‌అదాలత్ సభ్యుడు పోలినాయుడు బాధితురాలికి న్యాయసేవలు అందిస్తారన్నారు.

'నిందితుల్ని కఠినంగా శిక్షించాలి'

డాబాగార్డెన్స్ : దువ్వాడలో బదిర బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని నిర్భయ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు గరికిన గౌరి డిమాండ్ చేశారు. డాబాగార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం వైకాపా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. బాలికను పనిలో పెట్టుకున్న కంపెనీ యాజమాన్యం తప్పును కప్పిపుచ్చుకోవడానికి యత్నిస్తోందని ఆరోపించారు. దీన్ని బాలల హక్కుల కమిషన్ తీవ్రంగా పరిగణించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైకాపా నేతలు విజయకుమార్, విజయ్‌ప్రసాద్, కల్యాణి పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: బహిరంగ విసర్జనను విడనాడటం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ ఎన్ఆర్ఐ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ద్వారకానగర్‌లోని ఎన్ఆర్ఐ బ్రాంచి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, సిటీ సెంట్రల్ పార్కు, జీవీఎంసీ కార్యాలయం, మీదుగా ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బహిరంగ విసర్జనను విడనాడాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: బహిరంగ విసర్జనను విడనాడి స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధిద్దామని డాబాగార్డెన్స్ మాస్టర్‌మైండ్స్ కళాశాల ప్రిన్సిపల్ అంజిరెడ్డి పిలుపునిచ్చారు. జన్మభూమి-మావూరు కార్యక్రమంలో గురువారం డాబాగార్డెన్స్ మాస్టర్‌మైండ్స్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డాబాగార్డెన్స్, జగదాంబకూడలి, ఆర్టీసీ కాంప్లెక్సు, జైలు రోడ్డు ర్యాలీ చేపట్టారు. బహిరంగ ప్రదేశాల్లో విసర్జన చేయరాదని నినాదాలు చేశారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మాస్టరమైండ్స్ కళాశాల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు

చంద్రన్నబీమా బాండ్ల పంపిణీ

అల్లిపురం, న్యూస్‌టుడే: చంద్రన్న బీమా పథకానికి సంబంధించిన 2500 బాండ్లను లబ్ధిదారు కుటుంబాలకు 29వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి దాసన సత్యనారాయణ గురువారం అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ సీవో నాగమణి, వార్డు తెదేపా కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలమానిని ఆవిష్కరణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంబేడ్కర్ ఆలోచన ఫౌండేషన్ (ఆఆ)ం"హపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు పినిపె వెంకటరామకృష్ణ, రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్‌లు ఆవిష్కరించారు. గురువారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు, బహుజన నాయకులు, సంఘసేవకులు హాజరయ్యారు.

గిరిజన ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు.

మహారాణిపేట, న్యూస్‌టుడే: శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జయంతి ఉత్సవాల సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 3, 4 తేదీల్లో అరకులోని నవజీవన్ పిల్లల ఆశ్రమంలో చిన్నారులకు దుస్తులు, రాత పుస్తకాలు అందజేశారు. పాడేరులోని కల్యాణి వనవాసి ఆశ్రమంలో పిల్లలకు దుస్తులు, రాత పుస్తకాలు అందజేశారు. గిరిజన గ్రామాల్లో దుప్పట్లు, దుస్తులు అందించారు. కార్యక్రమంలో ప్రేమ సమాజం కార్యదర్శి మట్టపల్లి హనుమంతరావు, సంఘ సేవకులు డీఎస్ అగర్వాల్, అవినాశ్, సూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

11న సంక్రాంతి సంబరాలు

జగదాంబకూడలి,న్యూస్‌టుడే: మా సంస్కృతి కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 11న ద్వారకనగర్ బీవీకే కళాశాల ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణవిద్యామందిర్ ఆవరణలో 'మా సంస్కృతి మా సంక్రాంతి పేరిట' సంకాంత్రి సంబరాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకురాలు దువ్వాడ లక్ష్మీ భార్గవి తెలిపారు. గురువారం డాబాగార్డెన్స్‌లోని వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉదయం నుంచి ముగ్గుల, పతంగుల, సంప్రదాయ వంటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం జానపద, నృత్య కళారూపాల ప్రదర్శన ఉంటాయన్నారు. పోటీల్లో గెలిచిన వారికి మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు.

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: **ఇంటీరియస్ (తెలుగు)**, శ్రీనరసింహ: **అమెజాన్**, శంకర: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)**, సుకన్య: **హాలో**, సౌజన్య: **ది లాస్ట్ హర్రర్**, సత్యం: **ఒక్క క్షణం**, మౌర్య: **సారథి**, **శ్రీహరిపురంలో సినిమాలు :** ఎస్వీసీ లిఖిత: **ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)**

విశాఖ పశ్చిమం

నేడు ప్రజా బ్యాలెట్

మల్కాపురం, న్యూస్‌టుడే : డీసీఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం పారిశ్రామిక ప్రాంతంలోని పలుచోట్ల నిర్వహించే ప్రజాబ్యాలెట్ కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని మల్కాపురం జోన్ సిటూ కార్యదర్శి పి. పైడిరాజు కోరారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు సిటూ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు.

పూర్తి చేసినా...

2017లో కొన్ని దీర్ఘ కాలిక సమస్యలకు పరిష్కారం

నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని మిగిలే ఉన్నాయి

ఈ ఏడాదిలో పూర్తి చేయాలని ప్రజల ఆకాంక్ష

– న్యూస్‌టుడే, సింధియా

ఇంకా ఉన్నాయ్..!

పశ్చిమ నియోజకవర్గం 2017లో సామాజిక అభివృద్ధి పథంలో వడివడిగా అడుగులు వేసింది. ఎన్నాళ్ల నుంచో పెండింగ్‌లో ఉన్న కొన్ని సమస్యలకు పరిష్కారం లభించింది. మరికొన్ని నిర్మాణాలకు భూమిపూజలు జరిగాయి. నూతన ఏడాదిలో మరిన్ని ప్రజాభివృద్ధి పనులు జరగాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

జీవీఎంసీ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గంలో పలు కీలక ప్రదేశాలు, కీలక పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయి. భారీ పరిశ్రమలతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, తూర్పు నౌకాదళం స్థావరం, షిప్‌యార్డు, చమురుశుద్ధి కర్మాగారం (హెచ్‌పీసీఎల్-రిఫైనరీ), ఎరువుల కర్మాగారం (కోరమండల్), ఆయుధ డిపో (ఎన్ఏడీ)లు ఉన్నాయి. వీటితో పాటు నివాస ప్రాంతాలైన గోపాలపట్నం, ఎన్ఏడీకూడలి, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడి ప్రజల సౌకర్యార్థం ఏ ఏడాదిలో ప్రజాప్రతినిధులు కొన్ని ప్రజాభివృద్ధి పనులను చేశారు. వాటి వివరాలు ఇలా...



ఎన్ఏడీ పైవంతెన

నగరంలో అతి ముఖ్యమైన కూడళ్లలో ఒకటి ఎన్ఏడీ కూడలి. నిత్యం ఈ కూడలిలో స్తంభించే ట్రాఫిక్‌ను దాటి వెళ్లాలంటే... వాహనచోదకులకు హడలే. ఈ సమస్యను అధిగమించేందుకు ఇక్కడ ఓ పైవంతెన నిర్మించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా... ప్రతిపాదనల్లో కదలిక ఏర్పడలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే గణబాబు ఈ సమస్యను పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ముఖ్యమంతి 2017లో రూ.103 కోట్లతో పైవంతెన నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు.

మల్కాపురం ప్రధాన గెడ్డ

పారిశ్రామిక ప్రాంతంలోని మల్కాపురం మరిడిమాంబ గెడ్డకు గుర్తింపు ఉంది. వర్షాకాలం వస్తే... ఈ గెడ్డ పొంగిపొర్లాల్సిందే. అలాంటి పెద్దగెడ్డ పూడికలతో, ఆక్రమణలతో కుచించుకుపోవడంతో... తరచూ నీరంతా పైకి పొంగి ప్రమాదాలు జరుగుతుండేవి. ఈ సమస్యను పరిష్కరించడానికి రిఫైనరీ యాజమాన్యం అప్పుడప్పుడు సీఎస్సార్ నిధులతో మరమ్మతు పనులు చేసేవారు. అయితే ఎమ్మెల్యే గణబాబు చొరవతో సుమారు రూ.31 కోట్లను గెడ్డ ఆధునికీకరణకు కేటాయించారు. ఈ పనులకు కూడా గతేడాదిలోనే భూమిపూజ చేసి చురుగ్గా పనులు సాగిస్తున్నారు.



ఆర్పీపేట అండర్‌పాత్‌వే

నియోజకవర్గంలోని కంచరపాలెం సమీపంలో ఉన్న ఆర్పీపేట రైల్వేగేటుతో దశాబ్దాల నుంచి పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే విశాఖపట్నం ప్రధాన రైల్వేస్టేషన్ ఉండటంతో... రోజువారీ రైళ్ల రాకపోకల సమయంలో ఈ గేటు మూత పడి ఉంటుంది. దీంతో అత్యవసర సమయాల్లో ప్రజలు అనేక ఇక్కట్లకు గురయ్యేవారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే గణబాబు చొరవ చూపారు. తూర్పు కోస్తా రైల్వే అధికారులు, ఇతర ఇంజినీరింగ్ నిపుణులతో మాట్లాడి... పక్కా ప్రణాళిక, వ్యూహాత్మకంగా అండర్ పాత్ వేను నిర్మించారు. రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా... కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే అత్యాధునిక పద్ధతుల్లో నిర్మాణం పూర్తి చేశారు.





ఇళ్ల పట్టాల జారీ

పశ్చిమ నియోజకవర్గంలో అనేక కుటుంబాలు కొండవాలు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను ఆక్రమించి నివాసం ఉంటున్నాయి. అలా నిర్మించిన ఇళ్లకు రెవెన్యూ హక్కులు సంక్రమించేలా... పట్టాలు జారీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు తెలుగుదేశం ప్రభుత్వం... గతేడాదిలోనే అర్హులైన వారికి రెండు విడతల్లో ఇళ్ల పట్టాలను జారీ చేసింది. నగరంలో అన్ని ప్రాంతాల కంటే పశ్చిమ నియోజకవర్గంలోనే అధికంగా 16వేలకు పైగా ఇళ్ల పట్టాలను అందజేశారు.

మండల కార్యాలయాల ఏర్పాటు



నియోజకవర్గ ప్రజలు వివిధ రెవెన్యూ ధ్రువీకరణ పత్రాలు పొందడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. సీతంపేటలో ఉన్న తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రావాలంటే... అవస్థలు పడేవారు. దీనికితోడు ఉన్న ఒక మండల కార్యాలయంపై పని ఒత్తిడి పెరగడంతో సేవలు అందేవి కావు. మెజిస్టీరియల్ అధికారాలతో కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవలే జీవోను విడుదల చేసింది. నూతనంగా ఏర్పాటు చేసే రెండు కార్యాలయాల్లో రెండింటిని నియోజకవర్గంలోనే ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ఆమోదం తెలిపింది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అన్నింటినీ పూర్తి చేస్తాం: పశ్చిమ నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించాం. మిగిలిన వాటిని కూడా ఈ ఏడాదిలో పరిష్కరించడానికి కృషి చేస్తాం. ముఖ్యంగా క్రీడా ప్రాంగణాలను మెరుగుపర్చేందుకు జోరుగా పనులను సాగిస్తున్నాం. గోపాలపట్నంలో ఇండోర్ స్టేడియం పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి. పారిశ్రామిక ప్రాంతంలోనూ క్రీడా మైదానాలను తీర్చిదిద్దుతున్నాం. విద్య, వైద్య రంగాల్లో పురోగతికి పారిశ్రామికవర్గాల భాగస్వామ్యాన్ని ఎప్పటికప్పుడు ఆహ్వానిస్తూనే ముందుకెళ్తున్నాం.

–పి.గణబాబు, పశ్చిమ ఎమ్మెల్యే

ఈ ఏడాదిలో పూర్తి చేయాల్సిన ప్రధాన లక్ష్యాలు

★ ఇటీవల ప్రభ్వుతం విడుదల చేసిన జీవో మేరకు రెండు రెవెన్యూ కార్యాలయాలు ఏర్పాటు చేసి, సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

★ ఎన్ఎస్టీఎల్ నుంచి గోపాలపట్నం వరకు బైపాస్ నిర్మాణం కూడా పూర్తి కావాల్సి ఉంది.

★ ఇళ్లు లేని నిరుపేదలకు ఉచితంగా ఇళ్ల కేటాయింపులు జరగాలి. ఈ మేరకు ఇప్పటికే నిర్మించిన గృహ సముదాయాల్లో అర్హులకు ఇళ్లు దక్కాలి.

★ ఎన్ఏడీ పైవంతెన నిర్మాణ పనులు కూడా ప్రారంభం అవ్వాలి.

సమష్టి కృషితోనే ఆర్టీసీ పరిరక్షణ సాధ్యం

సింధియా, న్యూస్‌టుడే: బేషజాలకు పోకుండా అన్ని సంఘాల కార్మికులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేస్తేనే రోడ్డు రవాణా సంస్థ పరిరక్షణ సాధ్యపడుతుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.జయరావు అన్నారు. గురువారం ఆయన గాజువాక డిపోని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. డిపోలో కార్మిక సేవలు మెరుగ్గా ఉన్నాయని కితాబు ఇచ్చారు. సంస్థను లాభాల్లోకి నడిపించే బాధ్యత ప్రతి కార్మికుడిపైన ఉందని గుర్తు చేశారు. అనంతరం డిపో ఆవరణలోని అన్ని విభాగాలను పరిశీలించి, ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఆయన వెంట రీజినల్ మేనేజర్ సుదీష్‌కుమార్, డిపో మేనేజర్ రంగప్రసాద్, ఇతర అధికారులు, కార్మిక సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



గాజువాక డిపోలో పర్యటిస్తున్న ఆర్టీసీ ఈడీ జయరావు తదితరులు

ముగిసిన ధ్యాన శిక్షణ తరగతులు

మర్రిపాలెం, న్యూస్‌టుడే : కొత్త ఏడాది సందర్భంగా మర్రిపాలెం శ్రీరాంనగర్‌లోని రామచంద్ర మిషన్ అధ్వర్యంలో ఏర్పాటు ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. రామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ పర్యవేక్షణలో మర్రిపాలెంతో సహా నగరంలోని పలు ప్రదేశాల్లో శిక్షణ తరగతులు నిర్వహించామని సంస్థ కో-ఆర్డినేటరు బి.మల్లేశ్వరరావు తెలిపారు. ఆయా కేంద్రాల్లో మొత్తం 4 వేల మంది శిక్షణ పొందారన్నారు.



ఉచిత శిక్షణ శిబిరంలో పాల్గొన్న యువతీ,యువకులు

ఆటోని ఢీకొన్న కారు

సింధియా, న్యూస్‌టుడే : నేవల్ బేస్ పరిసరాల్లో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో దెబ్బతింది. స్థానికుల వివరాల మేరకు సాయంత్రం నాలుగు గంటల సమయంలో నగరం నుంచి సింధియా వైపు వస్తున్న ఆటోను వెనక నుంచి వచ్చి కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటో వెళ్లి పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో ముందు భాగం నుజ్జునుజ్జైంది. ప్రమాదానికి కారణమైన కారు అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయింది. ఆ సమయంలోనే అటు వెళ్తున్న మల్కాపురం ఎస్సై నెమరంబాబు గాయపడిన ఆటోడ్రైవరు ఎడమచేతికి ప్రథమ చికిత్స చేసి ఆసుపత్రికి పంపారు. కారు ఆచూకీ కోసం పోలీసు సిబ్బంది అన్వేషిస్తున్నారు. ఈ కేసుని సీఐ ఇ. కేశవరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదానికి గురైన ఆటో



ముఖ్యమంత్రి ట్రాన్సిస్ట్ హాల్ట్

ఎన్ఏడీకూడలి: ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం నగరానికి చేరుకున్నారు. మధ్యాహ్నం 12-30 గంటలకు విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, నగర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రన్‌వే నుంచి నేరుగా 12-40 గంటలకు ప్రత్యేక హెలీకాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్లారు.

నేడు విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే : విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, ఇతర మరమ్మతుల్లో భాగంగా ఎన్ఎస్టీఎల్ 33 కేవీ, గోపాలపట్నం పెట్రోల్‌బంకు, గోపాలపట్నం 11 కేవీ ఫీడర్ల పరిధిలో శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జోన్-3 డివిజనల్ ఇంజినీర్ పి.ఎస్.ఎస్.వి.రమణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గోపాలపట్నం బీఆర్టీఎస్ రోడ్డు, ఏపీఎస్‌బీ కాలనీ, సుకన్య థియేటర్, మోర్ సూపర్‌మార్కెట్, పెట్రోల్ బంకు, లక్ష్మీనగర్, ఇందిరానగర్, చందన, రాజమండ్రి టెక్స్‌టైల్స్, రైల్వేస్టేషన్ రోడ్డు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, సుసర్లకాలనీ, బుచ్చిరాజుపాలెం, సాయిధరణి అపార్టుమెంట్స్, ఎన్ఏడీకూడలి, బాజీకూడలి, రైల్వేస్టేషన్ రోడ్డు, రైతుబజార్, ఎస్.ఆర్.ఆసుపత్రి ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

విశాఖ పశ్చిమం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 42వ వార్డు మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని నూతన కాలువల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జీవీఎంసీ ఏఈ మణికుమార్ మాట్లాడుతూ... రూ. 15 లక్షలతో నిర్మించే కాలువలను వీలైనంత త్వరగా నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు తెదేపా నాయకులు కామాకుల నాగేశ్వరరావు, వాసుదేవరావు, శరత్‌చంద్రన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

'జన్మభూమి- మా ఊరు'లో ఎమ్మెల్యే గణబాబు




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు; జన్మభూమి సభకు హాజరైన ప్రజలు

మల్కాపురం, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబ సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. మల్కాపురం పరిధి త్రినాథపురం ప్రధాన కూడలిలో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబుదే అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ హయాంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై వుడా వీసీ బసంత్‌కుమార్ వివరించారు. జీవీఎంసీ అడిషనల్ ఫైనాన్స్ కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ జన్మభూమి ఇంఛార్జి వర్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సర్కిల్-3 పౌర సరఫరాల శాఖ అధికారి భీమశంకరరావు, సీఐ కేశవరావు, జెడ్సీ రమణమూర్తి, ఏఎంహెచ్‌వో డాక్టర్ మురళీమోహన్ తదితరులు మాట్లాడారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. స్థానిక మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శీరం పైడిరాజు, తోట రత్నం, మజ్జి సోమేష్, శ్రీలక్ష్మి, మాలినాయుడు, జోగిబాబు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు

సింధియా : జీవీఎంసీ 47వ వార్డు గుల్లలపాలెం వుడాకాలనీలో పాత కల్యాణ మండపం స్థానంలో కొత్తగా ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జన్మభూమిలో పాల్గొనేందుకు పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, కమిషనర్, ఇతర అధికారులు మైదానాన్ని సందర్శించారు. ఇక్కడి స్థలంలో శిథిల నిర్మాణాన్ని తొలగించి తక్షణమే ప్రహరీ నిర్మించాలని ఎమ్మెల్యే గణబాబు కోరారు. స్పందించిన కమిషనర్ ప్రజాపనుల విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట ఎస్‌ఈ శివప్రసాద్‌రాజు, డీఈ ఏడుకొండలు, తెదేపా నాయకులు కొత్తపల్లి ప్రభావతి, రేవళ్ల సత్యనారాయణ ఉన్నారు.



మైదానాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు, కమిషనర్ హరినారాయణన్

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

గోపాలపట్నం : జీవీఎంసీ 68వ వార్డు లక్ష్మీనగర్‌కు చెందిన ఎం. శ్రీనివాసరావు, ఇందిరానగర్‌కు చెందిన రెడ్డి సింహాచలం అనారోగ్య కారణంగా ఇటీవలే మృతి చెందారు. బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెరో రూ. 80 వేలను గురువారం గోపాలపట్నంలోని తెదేపా కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు అందజేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని, ప్రతి ఒక్కరూ పథకాలను వినియోగించుకోవాలని గణబాబు కోరారు. కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు 41వ వార్డులో జన్మభూమి

కరాస : 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని శుక్రవారం 41వ వార్డులో నిర్వహించనున్నారని వార్డు తెదేపా నాయకులు తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు తుమ్మడపాలెంలో నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

వినతిపత్రం అందజేత

సింధియా, న్యూస్‌టుడే : ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదులో తీవ్ర జాప్యం జరుగుతోందని, వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీఎస్టీ సంఘ సభ్యుడు పూండి మల్లేశ్వరరావు గురువారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీని కోరారు. నగర పర్యటనకు వచ్చిన శివాజీని కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందించామని మల్లేశ్వరరావు తెలిపారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారన్నారు.



శివాజీని కలిసిన జిల్లా ఎస్సీ సంఘ సభ్యుడు మల్లేశ్వరరావు

చంద్రన్న బీమా అందజేత

గోపాలపట్నం : జీవీఎంసీ 66వ వార్డు వెంకటాపురానికి చెందిన కె. అప్పారావు, ఎన్. ప్రసాద్ ఇటీవల మృతి చెందారు. దీంతో ప్రభుత్వం నుంచి మంజూరైన చంద్రన్న బీమా చెక్కులను గురువారం బీమా మిత్ర రాధ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు బి. విజయ్‌కుమార్, ఎన్. సోములు, గోపాలకృష్ణ, డి. సురేష్, రాజ్యలక్ష్మి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కును బాధితులకు అందజేస్తున్న దృశ్యం

100 గ్రాముల వెండి జ్ఞాపికల అందజేతకు అంగీకారం

సింధియా : హిందుస్థాన్ షిప్‌యార్డులో రెండేళ్ల కిందట పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వంద గ్రాముల చొప్పున వెండి జ్ఞాపికలు అందజేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని షిప్‌యార్డు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గల్లా అప్పారావు తెలిపారు. గురువారం యార్డులోని ఇంటక్ కార్యాలయంలో నిర్వహించిన సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జులై 2015 నుంచి మే 2017 వరకు పదవీ విరమణ చేసిన ఉద్యోగులంతా తమ సర్వీసు ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డులతో శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు సంస్థ మానవ వనరుల విభాగంలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు షిప్‌యార్డు సీఎండీ, రియర్ అడ్మిరల్ ఎల్వీ శరత్‌బాబు చేతులమీదుగా 'హంసధ్వని' ఆడిటోరియంలో వెండి జ్ఞాపికల అందజేత కార్యక్రమం ఉంటుందన్నారు.

విద్యుత్తు బిల్లుల్లో పొరపాట్లు ఉండకూడదు

సింధియా : ఎలాంటి పొరపాట్లు లేకుండా, ఒకటికి రెండుసార్లు సరి చూసి విద్యుత్తు బిల్లులను పంపిణీ చేయాలని మల్కాపురం ఏడీఈ ఎన్. అప్పలనాయుడు అన్నారు. గురువారం ఏడీఈ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్తు బిల్లుల రీడర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తలుపులు మూసి ఉన్న ఇళ్లకు మరోసారి వెళ్లి విద్యుత్తు మీటర్లను పరిశీలించి, బిల్లులు అందజేయాలన్నారు. బిల్లుల పంపిణీలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని సూచించారు. బిల్లుల్లో తలెత్తే ఎలాంటి సమస్య అయినా నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని వినియోగదారులకు, సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఏడీఈ కార్యాలయం పరిధిలోని ఏఈలు ఎం. సత్యారావు, బి. కృష్ణ, సన్నిరాంబాబు, శివదుర్గాప్రసాద్, నాలుగు విద్యుత్తు ఉపకేంద్రాల్లో రీడింగ్ తీసే సిబ్బంది పాల్గొన్నారు.



బిల్లు రీడర్లకు సూచనలు ఇస్తున్న అప్పలనాయుడు

స్వచ్ఛతకు కట్టుబడి ఉండాలి

సింధియా : స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని జీవీఎంసీ 48వ వార్డు ప్రజా పనుల విభాగం సహాయక ఇంజినీర్, జన్మభూమి కన్వీనర్ రత్నాకర్ అన్నారు. గురువారం వార్డు పరిధి ఇందిరాకాలనీ-2లో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో యూసీడీ సీవో శ్రీనివాస్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, వీఆర్వో కె. సంజీవకుమార్, వార్డు తెదేపా అధ్యక్షులు కొరిబిల్లి రాము తదితరులు పాల్గొన్నారు. ★ 47వ వార్డు గణపతినగర్ కొండపై నిర్వహించిన కార్యక్రమానికి వార్డు సీవో మహాదేవి అధ్యదక్షత వహించి మాట్లాడారు. మూడో రోజు జన్మభూమిలో స్వచ్ఛతపై ప్రసంగించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు అందరూ సహకరించాలన్నారు. వార్డు తెదేపా నాయకులు వంశీకిశోర్, రేవళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

గోపాలపట్నం : ప్రజలంతా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని జీవీఎంసీ ఆరోజోన్ సీడీవో పద్మావతి అన్నారు. గురువారం జీవీఎంసీ 68వ వార్డు లక్ష్మీనగర్ నాలుగు కుళాయిల కూడలి వద్ద నిర్వహించిన జన్మభుమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛభారత్- మరుగుదొడ్ల వినియోగం'పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. వార్డు తెదేపా అధ్యక్షుడు ఎన్. సత్తిరాజు, నగర తెదేపా కార్యదర్శి కేవీ బాలసుబ్రహ్మణ్యం, తదితరులు మాట్లాడారు. ★ 66వ వార్డు నాగేంద్రకాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్‌ఈడీ తెరపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందేశాన్ని వినిపించారు. సీడీవో సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



ఇందిరానగర్ సమావేశంలో మాట్లాడుతున్న ఏఈ రత్నాకర్



లక్ష్మీనగర్ సమావేశంలో మాట్లాడుతున్న సీడీవో పద్మావతి

ఎన్‌ఏడీకూడలి : పరిశుభ్రతతోనే రోగాలను తరిమికొట్టవచ్చని ఏఈ మణికుమార్ అన్నారు. జీవీఎంసీ 42వ వార్డు శాంతినగర్ కల్యాణ మండపంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి, స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో 42వ వార్డు తెదేపా అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు, బలభద్రరాజు పాల్గొన్నారు.

జైఆంధ్రకాలనీలో... : స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని జోన్-4 జీవీఎంసీ వర్క్స్ విభాగం ఏఈ ఉషారాణి అన్నారు. జీవీఎంసీ 45వ వార్డు పరిధి జైఆంధ్రకాలనీలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమెతోపాటు యూసీడీ సీవో ప్రసాద్, పారిశుద్ధ్య అధికారి శివప్రసాద్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.